Mr. Speaker :—The question is that:

"The Clauses 2, 3, 1, short title and preamble do stand part of the Billt"

Motion was adopted and clauses 2, 3, 1, short titlte and preamt ble were added to the Bill.

Dr. M. Channa Reddy :—Sir, I move that :

"The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 1979 be passed."

Mr. Speaker :—Motion moved the question is that:

"The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bills 1979 be passed."

The Motion was adopted and the Bill was passed.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—Now we shall take up discussion on Law and Order situation.

10-40 p.m. శ్రీ గౌతు లచ్చన్న :—చైల్డ్ వెల్ ఫేర్ బిల్లు వున్నది.

Mr. Speaker :—The concerned Minister is held up in the other House. Now we discuss Law and Order situation.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—ఇది సరైన సాంప్రదాయం కాదు. ముఖ్యమైన బిల్లు. చిల్డ్రిన్స్ యియర్ అని ఆమె ప్రతిపాదించారు. ముఖ్య మంత్రిగారి బిల్లుకూడ ముందు తీసుకువచ్చాము. ఇప్పటికి రాలేదు. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ మీద డిస్కషన్ అంటున్నారు. మాకు అభ్యంతరంలేదు. చర్చిస్తాము అనుకోండి. చిల్డ్రిన్స్ బిల్ ఈరోజు రాదు. రేపురాదు సోమ వారానికో మంగళవారానికో పోతుంది. చిల్డ్రిన్స్ బిల్లు జరుగుతుందని బిజినెస్ అడ్వయిజరి కమిటి మీటింగ్ పెట్టుకున్నాము. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ మీద మాట్లాడుతూఉంటే త్వరగా యిది పూర్తికాదు. బిజినెస్ అడ్వయిజరి కమిటి మీటింగ్ ఆటోమాటిక్ గా వాయిదా వేయాలి. ఇటువంటి బిల్స్ తెచ్చినప్పుడు శాసనసభను గౌరవంగా చూడాలి. ఇది మొదటిసారికాదు. ప్రతి పర్యాయము ఎవరి అవసరాలబట్టి వారు చూసుకుంటూ పోతూఉన్నారు ముఖ్యమంత్రిగారు తిరుపతి దేవస్థానం బిల్లు యింకొక మంత్రిగారి తరఫున తీసుకువచ్చారు. ఇది ఏరకంగా ముఖ్యమంత్రిగారికి భావ్యమో తెలియదు.

డాక్టర్. ఎమ్. చెన్నారెడ్డి :—ఆయన కౌన్సిల్ లో పని ఉన్నదని చెప్పి పోయినారు. నేను మూవ్ చేశాను.

శ్రీ పి. సుందరయ్య :—చెప్పకపోయినా వారికి అధికారం వున్నది అను కోండి. టైంమిగ్స్ యిట్లా పెట్టి ఎప్పుడూ యిదే గొడవ వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—ఇవ్వాళ ఆమెకు ఆ హౌస్ లో టర్న్ వున్నది.

శ్రీ పి. సుందరయ్య :—అక్కడ ఉన్నప్పుడు యిక్కడ ఎందుకు పెట్టారు ఈ బిల్లు ?

Mr. Speaker:—That is wrong.

శ్రీ పి. సుందరయ్య :— ఈ రెండు సెషన్స్ ఒకే టైమ్ లో జరుగ కూడదు. ఎంత ప్రయత్నం చేసినా కాన్ ఫ్లిక్ట్ వస్తున్నది. వచ్చినప్పుడు ఆ సభలో గోల, ఈ సభలో గోల. ఇది యిద్దరికి ప్రతిష్టకరమైనది కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :—లా అండ్ ఆర్డర్ సమస్య తీసుకొని చర్చించండి. కాని మధ్యలో వచ్చి బిల్లు పెడతాము అంటే అవకాశం యివ్వకండి.

మిస్టర్ స్పీకర్ :— లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :— నాకు వ్యవధి లేదు టైమ్ యివ్వమని స్పీకర్ గారికి ముందు యిన్ ఫర్మేషన్ వున్నదా ?

మిస్టర్ స్పీకర్ :— ఆహౌస్‌లో వున్నదని చెపుతున్నారు. ఆమె ఇక్కడకు రాగలను అనుకొని ఉండి ఉంటుంది Probably she is held up there.

శ్రీ గౌతు లచ్చన్న :— ఏమైనా యిటువంటి సాంప్రదాయం ఎన్ని మారులు అనుకున్నా సాగుతూనే వున్నది.

Mr Speaker :— We shall see such things never happen here again.

శ్రీ గౌతు లచ్చన్న :— చిల్డ్రెన్స్ బిల్లు అంటే చిన్న పిల్లల బిల్లు కాబట్టి చిన్న పిల్లల చేష్టల క్రింద విడిచి పెట్టేస్తే మంచిదేమో ననుకుంటే నేను చెప్పను.

మిస్టర్ స్పీకర్ :— కాదు. ఆమె యిక్కడకు వస్తుంది అనుకున్నారు. అక్కడ బిజినెస్ లెఫ్ట్ ఓవర్ ఉన్నదేమో రాలేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—రెండు గంటల చర్చ గదా ? బిజినెస్ అడ్వయిజరి కమిటి రేపటికి వాయిదా వేశారా ?

మిస్టర్ స్పీకర్ .— లేదు. 11-30 కు వున్నది

శ్రీ పి. సుందరయ్య :— లా అండ్ ఆర్డర్ మీద చర్చ చేస్తుంటే సభ్యులు చెప్పేది వినాలి ముఖ్యమంత్రిగారు వినాలి. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన యింకొకరు వినాలి. మనమంతా బిజినెస్ అడ్వయిజరి కమిటిలో కూర్చుంటే ఈ చర్చకు అర్థం లేదు.

మిస్టర్ స్పీకర్ :— బి. ఏ. సి. రేపు గం. 11-30 లకు కూర్చుందాము

## Short Discussion on Law and Order situation in the State.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ మీద ప్రసంగించే ముందర, మనయొక్క పోలీసు దళానికి సంబంధించిన సమస్యల మీద పరిస్థితులు విషమించకముందే వారు స్టేట్‌మెంట్ చేసినందుకు నేను ముఖ్యమంత్రి గారిని అభినందించవలసి వున్నది. ఇదేవిధంగా ప్రతి సమస్య కూడ మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, మన ఫాక్టరీస్‌లో గాని, లేకపోతే మన గ్రామాలలో గాని పరిస్థితులు విషమిస్తున్నాయనే సంగతి తెలిసి కూడ విషమించేవరకు మాట్లాడ కుండా ఉండే ఆచారాన్ని యికముందు అయినా మానుకుంటారని నేను ఆశిస్తున్నాను. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు లాండ్ అండ్ ఆర్డర్ క్రమ శిక్షణతో కట్టుబాటుతో లేదనే సంగతి ముఖ్యమంత్రిగారికి అంగీకరించడానికి కష్టంగా ఉంటుందేమో వాస్తవాన్ని గ్రహించే ఉంటారని నా నమ్మకం. ప్రతి ప్రాంతంలో ప్రతి జిల్లాలో తాలూకాలో కూడ కొట్టుకొనే సందర్భాలు వస్తున్నా యనే రిపోర్ట్సు వచ్చినప్పటికి ఆ రిపోర్ట్సు చూద్దాము అని అక్కడ స్థానికంగా ఉండే పోలీసు అధికారులు, డివిజనల్ అధికారులు, రాష్ట్రానికి సంబంధించిన వారికి గాని లేకుండా వచ్చినప్పుడు చూసుకుందాము అనే ధోరణి ఉద్యోగస్థులలో ఎక్కువగా ఉన్నదనే సంగతి ముఖ్యమంత్రిగారు గమనించవలసిన అవసరం వున్నది. సమస్య ఉత్పన్నం కాగానే, అది విషమించకముందే వెంటనే చర్య తీసుకొని

సమస్య పరిష్కారానికి మార్గం అన్వేషించినందువల్ల లా అండ్ ఆర్డర్ సక్రమంగా అదుపులో ఉంచడానికి వీలు అవుతుందే తప్ప సమస్య విషమించే వరకు కాల యాపన చేసి గ్రామాలలో రైడింగ్‌ల క్రింద తగాదాల క్రింద, కొట్లాటల క్రింద వచ్చిన తరువాత అప్పుడు లా అండ్ ఆర్డర్ వచ్చినదని రికగ్నైజ్ చేసే పద్ధతి మారనిది దేశంలో లా అండ్ ఆర్డర్ నిలబెట్టే అవకాశం ఉండదని మనవిచేస్తున్నాను. మనకు ఉన్న పరిస్థితులు ఈ సందర్భంలో మనవి చేయాలి. కావలిలో కాల్పులు ఎందుకు వచ్చినాయి ? ఆ సందర్భాలు ఎందుకు వచ్చినాయని చర్చించినాము. కావలిలో తుఫాను బాధిత సహాయ కార్యక్రమాల నిర్వహణలో ఉన్న లోపాల గురించి రైతులు అసంతృప్తి తెలియజేసుకోడానికి బంద్ చేయడం ఆ బంద్ సవ్యంగా సక్రమంగా శాంతియుతంగా పరిస్థితులు ఉంటేఅధికారులతొందర పాటువల్ల కాల్పులకు దారి తీయడం, ఆ కాల్పులలో ప్రజలు తొందరపడకుండా, ప్రజలలో ఉద్రేకం లేకుండా ఏ నాయకులు అయితే స్థానికంగా అక్కడ చర్యలు తీసుకున్నారో ఆ నాయకుల మీదే నాకు రాత్రే ఒక టెలిగ్రామ్ వచ్చినది కేసులు బనాయించారు. పోలీసు వారు తమ యొక్క కక్షసాధింపు అనేది దృష్టిలో పెట్టుకున్నారు. గాని లా అండు ఆర్డరు ఎట్లా మెయిన్‌టెయిన్ చేయడం అనే దృష్టి నాకు మాత్రం కనబడడం లేదు. కొండప నాయుడు అనే ఆయన, అయ్యపురెడ్డి అనే ఆయన స్థానిక నాయకులు వారు. మొదట ముద్దాయిలుగా కొండప నాయుడుగారిమీద, ముఖ్యమంత్రిగారికి వచ్చిన రిపోర్టులో వారికి స్పష్టంగా తెలిసే ఉంటుంది. అనుకుంటాను. కొండపనాయుడుగారికి లాఠీ చార్జిలో వీపుమీద దెబ్బలు తగిలినవి. వారం రోజులవరకు ఆ మచ్చలు అట్లాగే వున్నది. అట్లా వీపులు మీద దెబ్బలు తగిలిన కొండనాయుడుగారు, అయ్యపురెడ్డిగారు ఉద్రేకం కాకుండా ప్రజలను అదుపులో పెట్టినందుకు పోలీసుల మీద దౌర్జన్యం చేశారు. పోలీసు అధికారులను ఖూనీ చేయడానికి ప్రయత్నించారు అనే కేసు నిన్న వారి మీద ఫైల్ అయిందని నాకు వచ్చిన రిపోర్ట్. ఇది లా అండ్ ఆర్డర్‌ను రక్షించడానికి పనికి వస్తుందా ? లా అండ్ ఆర్డర్‌ను రెచ్చగొట్టడానికి, ప్రజలను రెచ్చగొట్టడానికి పనికి వస్తుందా అనేది ఆలోచన చేయాలి. అక్కడ జరుగుతున్న విషయాలన్నీ పరిశీలనలో ఉండగా ఈ విధమైన తొందరపాటు చర్య ముఖ్యమంత్రిగారి అనుమతితో తీసుకున్నారని చెపుతారా ? ముఖ్యమంత్రిగారు కూడా ఈ చర్యలన్నిటినీ సమర్థించగలరా అని అడుగుతున్నాను. ఇది ఒక రకంగా ప్రజలను రెచ్చగొట్టడానికి పనికి వస్తుంది. ప్రజల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నించడం ద్వారా లా అండ్ ఆర్డర్ నిలబెట్టే అవకాశం ఉంటుంది. మామూలు లేబర్ ఫీల్డ్‌లో కూడా జరుగుతున్న సమస్యలు సాధ్యమైనంతవరకు ప్రభుత్వం గాని, రాష్ట్రస్థాయిలో ఉన్న అధికారులు గాని ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నటువంటి మంత్రులు గాని దిగువ నుంచిన వచ్చిన రిపోర్ట్‌లను యథాతథంగా బలపరచి ఆమోదించే దృక్పథంలో మార్పు రావాలి. నిజమా అబద్ధమా అనేది నిష్పాక్షికంగా రిశీలిస్తే తప్ప వాస్తవాన్ని ప్రభుత్వ స్థాయిలో గుర్తించి ప్రజలకు

న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది, అందువల్ల ఈ దృక్పథం చాలా అవసరం. ఇది ఉంటే తప్ప మరి వ్యవహారాలను పరిష్కారం చేసుకోడానికి అవకాశం ఉండదు. ఏ విషయం అయినా సరే ప్రభుత్వం తొందరపడకుండా పోలీసు అధికారులు తాశీల్దార్లు పంపిన రిపోర్ట్సునే, డివిజనల్ అధికారులు పంపిన రిపోర్ట్సునే ఆధారం చేసుకోవడం జిల్లా అధికారులు దానిని బలపరచడం. రాష్ట్ర స్థాయి అధికారులు బలపరుస్తున్నారు కాబట్టి మంత్రులు దానిని ఆమోదించడం అనే పద్ధతి, ఆ దృక్పథం మారితే తప్ప వాస్తవాన్ని తెలుసుకొనే అవకాశం ఉండదు.

అందువల్ల ఈ విషయాలు నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రానికి సంబం 10-50 a.m
ధించినంత వరకు పరిస్థితులు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రజలకు సంబంధించినంత వరకు గ్రామాలలో గ్రామ కక్షలవల్ల, ఇతర కారణాల వల్ల అయితేనేమి స్త్రీలపైన జరుగుతున్న అత్యాచారాలు కాని, అమాయకుల మీద జరుగుతున్న అత్యాచారాలు కాని, హరిజనులమీద జరుగుతున్న అత్యాచారాలమీద కాని ఒక నిష్పాక్షికమైన దృక్పథం వహించి కట్టుదిట్టమైన కార్యక్రమం ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దానికి తగినట్లు ప్రభుత్వానికి రూల్సు అండ్ రెగ్యులేషను కోడ్ ఉంది. వీటిలో ఒక రకమైన మార్పు రావాలి. ఈ మార్పు గురించి ఆలోచించకపోతే వీలులేదు. పోలీసులకు సంబంధించినంతవరకు ఒక విషయం చెబుతాను. శ్రీకాకుళం జిల్లాలో స్పెషల్ గార్డు పోలీసు క్యాంపులో కిందటి సంవత్సరం ఒక సంఘటన జరిగింది. అక్కడున్నటువంటి ఇన్స్పెక్టరు డిసిప్లిన్ కట్టుదిట్టం చేయాలనే ఆతృతతో అక్కడ జబ్బుతో ఉన్న పోలీసు జవానును ఎంత బతిమాలినా- రెండు రోజులు డ్రిల్లుకు రమ్మని ఆదేశించడం, 3 వ రోజున డ్రిల్ చేస్తూ ఉంటే రక్తం కక్కుకొని పడిపోవడం, ఆయనను హాస్పిటలుకు తీసుకొని వెళుతూఉంటే చనిపోవడం జరిగింది. అందువల్ల అక్కడ 12 మందిని సస్పెండు చేసారు. వారందరూ ఎస్. పి. గారికి కలెక్టరుగారికి చెప్పకొనడానికి శవాన్ని పట్టుకొని వెళితే, వారు తమ బంగ్లాలలో లేకపోతే స్థానిక ఎమ్.ఎల్.ఎ. గారి బంగ్లాకు వెళ్లారు. మీరు స్థానిక ఎమ్.ఎల్.ఎ. గారి దగ్గరకు ఎందుకు వెళ్లారని వారికి సస్పెన్షను ఆర్డరుజారీ చేసారు. దానివల్ల సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఆ సంఘటన ఎందుకు జరిగింది, వారు పడిన ఆవేదనకు ఆధారం ఉందా, లేదా అని ఆలోచించకుండా క్రమశిక్షణ అనే పేరుతో నిర్బంధమైన విధానాలు అవలంబించడంవల్ల ఆ పరిస్థితులకు దారితీసింది. ఆ రిజర్వు సర్కిల్ ఇనస్పెక్టరు కక్షతో ఉన్నారు, వారు అక్కడ ఉంటే న్యాయం జరగదని అంటే పోలీసు అధికారులు పెట్టదలగా వారిని అక్కడేపెట్టి వారిని కంట్రోలు చేయాలనే ప్రయత్నం చేయడం జరిగింది. కాబట్టి ఇటువంటివి సరిదిద్దుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. వాస్తవాన్ని గుర్తించి సమస్య పరిష్కారానికి చర్య తీసుకోనడంద్వారా లా అండ్ ఆర్డరును పునరుద్ధరించడానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను. పార్టీల కక్షలు కూడా ఉన్నాయి. ఆ పార్టీ అని ఈ పార్టీ అని నేను చెప్పదలచుకోలేదు. గ్రామాలలో ఉన్న కక్షలు సాధించుకొనడానికి అవసరమైతే దౌర్జన్యవాదులను కూడా చేరదీసి వారిని ప్రోత్సహించి చేయడం జరుగుతున్నది. ఓంకార్ గారి మీద జరిగిన సంఘటన గురించి మనం

ఆ రోజున అసెంబ్లీలో చర్చించుకున్నాము. దానిని గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. పార్టీ విద్వేషాలను, పార్టీ విభేధాలను కక్షలుగా రూపొందించుకొని అవిసాధించుకొనడానికి హత్యాకాండ చర్యలు సాగిస్తున్నారు. ఆ విషమిస్తున్న సందర్భాలనుముఖ్యమంత్రిగారు గమనించే ఉండాలి గ్రామాలలో తాలూకాలలో ప్రజాప్రతినిధులతో సలహా సంప్రదింపులు చేయుటకు పీస్ కమిటీలు ఏర్పాటుచేసి ఈఅరాచకాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచనచేసిందా? చేస్తే వాటి వివరాలు ముఖ్యమంత్రిగారు చెప్పాలి. మన రాష్ట్రంలో అదుపు తప్పడానికి సిద్ధంగా ఉన్న ఈ లా అండ్ ఆర్డరు పొజిషనును అదుపులోకి తీసుకొని రావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఈ శాంతిభద్రతల విషయంపై ముఖ్యమంత్రిగారు మాకు ఒక నోటు సర్క్యులేట్ చేసారు. నేను ఈ వివరాలలోకి పోయేముందు ఒక విచారకరమైన విషయం మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. మన శాసన సభలో రిసెర్చి సెక్షను ఒకటి ఉంది. నేను జూన్ 13వ తేదీన అక్కడికి వెళ్ళి ఈ లా అండ్ ఆర్డరుకు సంబంధించిన లెక్కలు కావాలని అడిగిన వెంటనే ఈ క్రయిం బ్రాంచివారికి నా ఎదుటే టెలిఫోను చేశారు, డి.ఓ. లెటరు వ్రాసారు. ఈ వేళ జూన్ 28వ తేదీ ఈ రోజువరకు మాకు సమాచారం అక్కడనుంచి పంపించలేదు. ఎప్పుడు చెప్పినా 1, 2 గంటలలో పంపిస్తామని చెబుతున్నారు. దాదాపుగా రోజుకు 4, 5 సార్లు రిసెర్చి సెక్షనువారు ఫోను చేసినప్పటికి ఆ ఇన్ఫర్మేషను రాలేదు. ఆ విధంగా రాకపోతే ఇక మేము చేయగలిగిందేమి ఉంది, ఏమీ లేదు. అయినా వీరు మాకు కొన్ని లెక్కలు ఇచ్చారు. గత సంవత్సరాన్ని పోల్చుకుంటూ ఈ సంవత్సరం మన పరిస్థితి బాగానే ఉందని సంతృప్తిని వెలిబుచ్చారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. 1977 వ సంవత్సరం కన్నా 1978వ సంవత్సరంలో చాలా ఎక్కువ స్థాయిలో నేరాల సంఖ్య పెరిగింది అన్నింటిలోను. డెకాయిట్సు నుంచి మర్డర్సు వరకు, రేప్సు వరకు అన్నింటిలోనూ పెరిగింది. పెరిగినటువంటి సంవత్సరాన్ని ఆధారంగా చేసుకొని ఈ సంవత్సరపు లెక్కలు ఇస్తూ అప్పటికన్నా ఈ సంవత్సరం తగ్గాయి, ఒక్క మర్డర్సులో తప్ప అని చెప్పారు వారు చెప్పినటువంటి ఈ లెక్కల ప్రకారం చూస్తే ఇది సంతృప్తి పడవలసిందేనా? మన రాష్ట్రంలో సగటున నెలకు 51 డెకాయిటీలు, రాబరీస్ అవుతున్నాయి, మర్డర్సు 103 అవుతున్నాయి. ఇది రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితి. రేప్స్ సంగతి ఇందులో చెప్పలేదు. స్త్రీల మానభంగాలు విస్తారంగా జరుగుతున్నాయి. ఈ లెక్కలు మాత్రం సంపూర్ణంగా ఉన్నాయనడానికి వీలులేదు. నేను చూసిన సంఘటనలే అనేకం ఉన్నాయి. చంపిన శవాలను గుర్తుపట్టడానికి లేదని, వారసులు లేరని పోలీసులు డబ్బు తీసుకొని చేసిన అక్రమాలు కొన్ని ఉన్నాయి. లోతులోకి దిగితే అసలు నేరస్థులు ఎవరో బైట పెడితే ఆ నేరస్తులమీద చర్య తీసుకొనడం అనేది ఇబ్బందిఅవుతుందని గమనించినప్పుడు అన్ఐడెంటిఫైడ్ అన్నినో ఇన్ఫర్మేషన్

అని చేసినటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. అందుచేత హత్యల సంఖ్య ఇంకా చాలా ఎక్కువగా ఉంది. అదేవిధంగా మిగిలిన నేరాల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నాయని మనకందరికి తెలుసు. మనం చూస్తున్నాము. ఏ పత్రిక చూసినా హత్యలు, దోపిడీలు, మానభంగాలు వార్తలే వస్తున్నాయి. ఇది ఎవరు చేస్తున్నారు అనే విషయాన్ని ప్రధానంగా చూడాలి. మాకు ఇచ్చిన నోటులో ముఖ్యమంత్రిగారు ఈ విధంగా చెప్పారు. "The Major challenges to law and order duing 1979 came from extremist activity in Telangana and factions violence in Rayalaseema districts'' అయితే ఈ సందర్భంలో ఇక్కడ ఇంకొక విషయం చెప్పారు. " A notable feature of extremist activity is the increasing intervention of extremist cadres in local factions on one side or the other, under cloak of ideology."

ఈ రెండింటిని జతచేసి జాగ్రత్తగా పరిశీలిస్తే మనకు ఏమి అర్థం అవుతుంది? 11-00 a.m. పాలక పక్షం వారు నక్సలైట్లు తో కలసి ఇరువు యొక్క సహాయసహకారాలతో పోలీసువారి ప్రత్యక్ష సహాయంతో, వారి అండ దండలతో ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణింపేట్లు చేస్తున్నారు, ఇది జరుగుతున్న పరిస్థితి, ఇప్పుడు ఈ ఎక్స్ట్రీమిస్టు, కాంగ్రెస్ వారియొక్క కలియక గురించి చెప్పేముందు ఒక జనరల్ సూత్రం ప్రతివారికి తెలిసినటువంటి విషయాన్ని గుర్తు చేసుకోనడం మంచిది ఎక్కడైనా ఒక నేరము జరుగుతుంది అనే విషయం ముందుగానే కనుక పోలీసుకి తెలిస్తే పోలీసులు వెనువెంటనే వెళ్ళి దానిని ఆదుపులో పెట్టడం వారికి ఏమీ కష్టంకాదు, కాని ఈ గుండాయిజం చేసేవారు, హంతకులు, అరాచకవాదులు అందరికి పాలక పక్షంలోని ఒక ముఠా, ప్రత్యక్షమైన ఒక ప్రోద్బలం, ప్రోత్సాహం ఉండడం మామూలుగానే నిజాయితీ పరులు అయిన పోలీసు ఆఫీసర్లు ఎవరైనా శాంతి భద్రతలు కాపాడాలి అనే ఆసక్తి ఉన్నవారు జోక్యము చేసుకుంటే తెల్లారేసరికి అతని ట్రాన్స్‌ఫరో లేకపోతే ఏదైనా కంప్లయింటు పిటిషనో లేకపోతే డిస్‌మిసలో వస్తుంది. అందుచేత మాకు ఏమి పట్టిందిలే ఎవరు ఎటుపోతే అనే రూపములో పోయే స్థితి వస్తుంది. అది కాకపోతె రాయలసీమలో ఇంతగా ఈ ఫాక్షన్ ముఠాలు ఎందుకు తగాదాలు జరుగుతున్నాయి? గార్లగుట్టదగ్గర పట్టపగలు ఆర్. టి. సి. బస్సు అపుతారు. బస్సులో ఉన్న మనుషులను దించుతారు, బాంబులను పేలుస్తారు. తుపాకులను పేలుస్తారు. 7 గురిని చంపుతారు. మరొక ఊరిలో పంట చేలోనుంచి పంటను తీసుకొని బండ్లు వస్తూ ఉంటాయి. పోలీసు వెంబడే ఉంటుంది. ముఠా పోతుంది. పోలీసు ముందరనే ఆ బండ్లను లూటీ చేస్తారు. చివరకు పోలీసులను కూడా తీసుకు పోయి చావ కొడతారు, ఆ పని నేను చేస్తే ఊరుకుంటాడా చెన్నారెడ్డిగారు. ? అదే కనుక మా పార్టీవారు ఎవరైనా చేసినట్లయితె బహుశః ఈ పాటికి ఎన్నివందల మంది మా నాయకులను కార్యకర్తలను చావగొట్టేవారో ఎన్నిగ్రామాలు దహనం చేసేవారో? ఎన్ని వేల మందిని అరెస్టు వేసేవారో. కాని ఇరుపక్షాలు కూడా పాలక వర్గానికి సంబంధించినవారు, అందుకోసము వారు ఒన్ని నేరాలు చేసినప్పటికి వారికి దీనిని గురించి ఏమీ ఇబ్బంది లేదు.

సామాన్యంగా రోజువారీగా జరిగే దౌర్జన్యాలు ఎవరిమీద జరిగేవి? వ్యవసాయ కార్మికులమీద పేదల మీద హరిజనులమీద గిరిజనుల మీద, అది చేసేవారు అంతా ఎవరు? సామాన్యులు కారు. భూస్వాములు, ధనికులు. తన దగ్గర ఉన్న నౌకరు ఏదో దొంగతనం చేశాడు కాబట్టి అతనిని తీసుకుపోయి కట్టి చావకొడతారు. అయినా అది చెల్లుబాటే. ఎందుకంటే దొంగతనము చేశాడు కాబట్టి, దొంగతనము చాల పెద్ద నేరము. అందుకని చంపివేస్తే పరవాలేదు. కాని అదే భూస్వామిని అదే పాలేరు కనుక చావగొడితే ప్రభుత్వం ఏమి చేస్తుంది? దానిని సీరియస్‌గా తీసుకుంటుంది అంటే భూస్వాముల ప్రాణాలకు చాల విలువ. హరిజనుల, గిరిజనుల, వ్యవసాయ కార్మికులయొక్క ప్రాణాలకు విలువ లేదు. ఇది ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితి. అదేవిధంగా నక్సలైట్ల విషయం వస్తే ఇదివరకు వెంగళరావుగారి ప్రభుత్వం ఉన్నటువంటి రోజులలోను, ఆ తరువాత ఇప్పుడు కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో మా మామూలుగా హరిజనులు, గిరిజనులు దగ్గరకి వెళ్ళి మీరు నక్సలైటుకు అన్నము పెడుతున్నారట, మీరు చందాలు ఇస్తున్నారట అని పట్టుకొని వాళ్ళని విచక్షణా రహితంగా కొట్టడం జైలులో పెట్టడం, దొంగకేసులు బనాయించడం ఈ పనులు చేస్తున్నారు, సరే ఈ నక్సలైట్ల ఏక్టివిటీస్ నేరకనుక అరికట్టాలి, ఆపాలి, నిజంగా శాంతిభద్రతలు కాపాడాలి అనే టువంటి దృష్టితో చేసే ఈ పని చేస్తూ ఉంటే అర్థము చేసుకోవచ్చు, కాని ఇక్కడ ఇంకొక ట్విస్టు ఉంది అదే నక్సలైట్లను కాంగ్రెస్ (ఐ) నాయకులు తీసుకుపోయి వారి ఇండ్లలో పెట్టుకొని అన్నాలు పెట్టి చందాలు ఇచ్చి మార్క్సిస్టు పార్టీ నాయకుల మీదా, జనతా పార్టీ నాయకులమీదా దాడులు చేయించి హత్యలు చేయిస్తూ ఉంటూ ఉంటే కేసులే ఉండవే. పోలీసు పట్టుకోరే. బాంబులు బహిరంగంగా సప్లయి అవుతూ ఉంటాయి. కంట్రీమేడు పిస్టల్సు, రివాల్వర్సు బహిరంగంగా సప్లయి అవుతూ ఉంటాయి, లైసెన్సులు లేనటువంటి గన్‌లు ఈ రోజున వరంగల్లు జిల్లాలో కాంగ్రెస్ (ఐ) వారి ఇళ్ళలో కొన్ని వందలు ఉన్నాయి, కొన్ని వేల బాంబులు ఉన్నాయి. ఇవి అన్నీ నక్సలైట్లను పెట్టుకునే చేయించారు. వాళ్ళ ఫోర్సుద్వారా సంపాదించుకున్నారు. ఇది అంతా పోలీసులకు తెలుసు అయినప్పటికీ వారు ముట్టుకోరు అన్నమాట కారణం ఏమిటి? ప్రతిపక్షాలను అణచడానికి, ముఖ్యంగా మార్క్సిస్టు కమ్యూనిస్టులు కానియ్యండి లేకపోతే తమకు వ్యతిరేకంగా ఉన్నటువంటి జనతా పార్టీవారు కానివ్వండి వారు దెబ్బతీయడానికి ఏ మేరకు వీరు ఉపయోగపడతారో ఆ మేరకు కిరాయి మూకలుగా ఉపయోగించుకోడానికి వీరు సిద్ధముగా ఉన్నారు. పోలీసువారు సహాయం చేయడానికి సిద్ధముగా ఉన్నారు. అందుచేత వీరికి ఇబ్బంది లేదు. అంటే దీనిని బట్టి ఏమి అర్థము అవుతూ ఉంది? గుండాయిజాన్ని ప్రోత్సహించేది హత్యలను ప్రోత్సహించేది ఎవరు? పోలీసు. పూర్తిగా తమ రాజకీయ స్వప్రయోజనాలకు, స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి పూనుకున్న పాలక పక్షం కాంగ్రెస్ (ఐ) అని చెప్పవలసి వస్తుంది. వరంగల్లు జిల్లా గురించి నేను ఇదివరకు అనేకసార్లు చెప్పాను. తాజా సమాచారం చెబుతాను. ఇటీవల ఒక వారము పది రోజుల సంగతి కొత్తగూడెం,

వెలుపల్లి అని రెండు గ్రామాలు ఉన్నాయి. కొందరు టెర్రరిస్టులు వచ్చి కాంగ్రెస్ వారు నక్సలైట్లతో కలిసి పని చేస్తున్నారు. మా వర్కర్ల మీద నానా రకాల దాడులు చేశారు. మా వాళ్ళు త్రిప్పి రెండు దెబ్బలు వాళ్ళను కొట్టారు. దెబ్బలు తిన్నవారు వచ్చి పోలీసు స్టేషనులో ఏమని చెప్తారు? మేము కాంగ్రెస్ కార్యకర్తలము మామీద కమ్యూనిస్టు పార్టీ వారు దాడి చేశారు అంటారు. అంతకుముందు పోలీసు వారు వీళ్ళంతా నక్సలైట్లు, వీరంతా లిస్టులో ఉన్నారు అయ్యా ఇక్కడ కాంగ్రెస్ వారు ఎవరో నక్సలైట్లు ఎవరో తెలుసుకోవడం మాకు కష్టముగా ఉంది అని పోలీసు అధికారులు కాంగ్రెస్ వారిపైన మార్క్సిస్టుల దాడి అని పేపరుకు ప్రకటించారు. ఈ స్టేషను నుంచి మునునాడు ఒక కరపత్రము వచ్చింది. దెబ్బలు తిన్నవారు అంతా మా నక్సలైటు కార్యకర్తలు. ఈ నక్సలైట్ల కార్యకర్తలపైన మార్క్సిస్టు వారు దాడి చేశారు అంటున్నారు. కరపత్రాలు ఉన్నాయి, మీకు చూపిస్తాను. ఇదివరకే మీకు ఇచ్చాను. ఆ జాబితా చూపెడతాను మీకు. ఇంకా ఇక్కడ కూడా జరుగుతూ ఉంది. సూర్యాపేట తాలూకాలో ఇది వరకు జరిగిన దాడుల సందర్భంలో చివ్వెంల సబ్ ఇన్స్పెక్టరు మీద బాంబులు వేయడం, ఆ వెంబడనే జనతా పార్టీ కార్యకర్త చెయ్యి విరిగిపోవడం బాంబు దెబ్బ తగిలి. ఆ బాంబులు తయారు చేస్తున్నది ఏ కాంగ్రెస్ నాయకుడు, ఆ ఏరియాలో ఏ కాంగ్రెస్ నాయకుడు దాడికి బాధ్యుడు అని పేర్లతో సహా మా వాళ్ళు పోయి పట్టి తీసుకువచ్చి బాంబులు కూడా పట్టించారు. ఈ రోజు వరకు వారిమీద కేసులు లేవు. వారంతా కాంగ్రెస్ (ఐ) నాయకులు కాబట్టి ఎవరిమీద కేసు లేదు. అంతేకాదు గతసారి మన బడ్జెట్ సమావేశం జరుగుతున్న సమయంలో సూర్యాపేట పట్టణంలో ఒక కాంగ్రెస్ (ఐ) కార్యకర్తకు సంబంధించిన ఒక గాజుల దుకాణంలో బాంబులు ప్రేలతాయి. నక్సలైట్లు బాంబులు వస్తే ఆయన కాలు పోయింది. ఎందుకు వచ్చిందండి కాంగ్రెస్ (ఐ) అతని దుకాణానికి ఆ బాంబు ? ఆ నక్సలైటు కార్యకర్త ఇక్కడికి ఎందుకు వచ్చాడు ? ఇవి అన్ని కనుక కాస్త జాగ్రత్తగా చూస్తే మనకు చాల అర్థము అవుతుంది అదే రకంగా అధ్యక్షా, ఇప్పుడు మనకు చాల స్పష్టంగా తెలుసు. ఇదివరకు అనేక సందర్భాలలో ఒక్కొక్క ఘటన తీసుకుని చెప్పాము నక్సలైట్లలో అనేక గ్రూపులు ఉన్నాయి. అందులో చంద్ర పుల్లారెడ్డి గ్రూపు, కొండపల్లి సీతారామయ్య ఒక గ్రూపు, అందులో ప్రోలింపియా ఒక గ్రూపు. ఇంకా రకరకాల గ్రూపులు ఉన్నాయి, ఈ భూస్వాములు ఎక్కడ వారికి ఏ గ్రూపు అవసరమైతే ఆ గ్రూపును ఉపయోగించుకుంటున్నారు. చివరకు అయ్యావారి జంజాలు అయ్యవారికె ముప్పు తెస్తున్నాయి అని ఈ విషయం కూడా గమనించండి కాంగ్రెస్ (ఐ) వారు. మిరియాల గూడెంలో అదే నక్సలైట్లను ఉపయోగించుకొని ఒకరిని ఒకరు చంపించుకున్నారు అది కూడా మరచిపోకండి. అందుకని ఈ రోజున మా మీద దాడులు, చివరికి వారికి వ్యతిరేకంగా ఉండేవారిని చంపించడంకోసం

ఇది సర్వ సాధారణం అయిపోయింది. అందుకని ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి నోటులో విషయాలు— A notable feature of extremist activity is the increasing intervention of extremist cadres in local factions on one side or the other.

(Mr Deputy Speaker in the Chair)

అనే దానికన్నా కాంగ్రెస్ (ఐ) వారు ఏగ్రూపు పీలు అయితే ఆ గ్రూపును చేతబట్టుకొని ప్రతిపక్షాలను అణచడం కోసం మాత్రమే వాళ్ళు ఈ పని చేస్తున్నారు. ఎక్స్‌ట్రీమిస్టుని ఉపయోగించుకుంటున్నారు అని చెబితే అది నిజాయితీగా ఉంటుంది సోబరుగా ఉంటుంది ఈ సమయంలో ఈ ప్రభుత్వానికి ఈ లా అండ్ ఆర్డరు మెంటెన్ చేయడం అనేది ప్రధానంకాదు. తమ గ్రూపును బలపరుచుకోవడం ప్రధానం అవుతున్నది. ఈ రోజున నల్లగొండ జిల్లాలోను, ఖమ్మం జిల్లాలోనూ అదే జరుగుతోంది. తాజా ఉదాహరణ మీకు నల్గొండ జిల్లా నుంచి ఇవ్వాలి అంటే అన్యథా, మిరియాల గూడెం తాలూకాలో అక్కడ బిక్షునాయకి అనే మా కార్యకర్తను మర్డరు చేశారు. మర్డరు చేసినవారు ఎవరు? కాంగ్రెస్ (ఐ) నాయకులు. మర్డరు చేసిన తరువాత అక్కడ ఉన్న సబ్ ఇన్స్‌పెక్టరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు కూడా వాస్తవాన్ని ఆధారముగా చేసుకొని కేసులు విచారణకు పూనుకున్నారు. మూడవ రోజున వారిద్దరిని అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేసిపారేశారు ట్రాన్స్‌ఫర్ చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి ఆ కేసును ఎవరైతే హంతకులని ఆరోపించబడుతున్నారో ఆ హంతకుల యొక్క కోరిక మీద ప్రభుత్వం ఏమి చేసింది? క్రయిము బ్రాంచివారికి పప్పచెప్పింది. ఈ క్రయిము బ్రాంచివారు చేస్తున్నది. ఏమిటి? ఈ కేసును ఊపిరిలేకుండా చేసిపారేశారు. వారి యొక్క సహాయ సహకారాలతోటి ఈ రోజున ఆ నేరస్థులు అంతా బయటికి వచ్చారు. అంతేకాదు మరొక సబ్ ఇన్స్‌పెక్టరును తీసుకువచ్చారు. మాధవరావుగారిని, మరొక క్రొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టరుని ఒక ఆరవ ఆయనను తీసుకువచ్చి ఇక్కడ పెడేశారు. వారు చేస్తున్న పని ఏమిటి అంటే ప్రతిరోజు ఈ గుండాలను ప్రోత్సహించడం, వీరి మద్దతులో ఈ గుండాలను గ్రామాల మీద దాడులు చేయడం కార్యకర్తలమీద దాడులు చేయడం కొట్టడం, కాళ్ళు విరగ కొట్టడమేకాకుండా బాంబులు ప్రయోగిస్తున్నారు. తుపాకులు ప్రయోగిస్తున్నారు. యీ రోజున మిరియాలగూడెం తాలూకాలో అనేకమందిని గాయపరుస్తున్నారు. కాని దురదృష్టము ఏమిటంటే దీనిమీద ఏ చర్య తీసుకోలేదు. ఇంకొక ముఖ్యవిషయం గమనించవలసి వుంది.

11-10 a.m. మిర్యాలగుడాలో జరుగుతున్నటువంటి ఈ దాడుల సందర్భంలో నిజాయితీగా ఉండే పోలీసు అధికార్లను మార్చి వేయడం జరిగింది నిజాయితీ అంటే మాకు అనుకూలురుకాదు. కేసును ఉన్నదున్నట్లు రిజిష్టర్ చేసేవారు. ఇప్పుడు కొత్త సబ్ ఇన్‌స్పెక్టరును, సర్కిల్ ఇన్‌స్పెక్టరును తీసుకువచ్చి, వాళ్ళ ప్రోద్బలంతో గ్రామల మీద విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయి. ఆ జిల్లాకు సంబంధించిన అనేకమంది శాసనసభ్యులు ఐ.జి. ని ఇతర ఉన్నతాధికారులను కలిసారు. చివరికి ముఖ్యమంత్రిగారికి కూడా ఒక మెమొరెండం ఇచ్చారు. కాని దురదృష్టవశాత్తూ

ఫలితం లేకుండాపోయింది. ఎందుకని? పరిస్థితి ఈ విధంగా వున్నప్పుడు శాంతిభద్రతలు కాపాడబడతాయా అని నేను అడుగుతున్నాను. అట్లాగే క్రైమ్ బ్రాంచ్ వారు నిష్పక్షపాతంగా పని చేస్తారా? ఇందులో కూడా రాజకీయాలు. ఇందులో దూరంగా పోవలసినపనిలేదు. నా మీద బాంబుతో దాడిచేసి హత్యా ప్రయత్నం చేసిన కేసు సంగతే నేను చెబుతున్నాను. నా కేసు సంగతి ముఖ్య మంత్రిగారు కూడా వింటే బాగుంటుంది. మార్చి నెల 5వ తారీఖున నా మీద దాడి జరిగితే. మొన్న జూన్ 13 వ తారీఖున నా దగ్గరకు ఒక పోలీసు ఆఫీసరు వచ్చారు. 14 నుండి మనకు అసెంబ్లీ ప్రారంభం కాబోతున్నది. అయన వచ్చి ఏమన్నాడంటే నీ కేసును గురించి, నీవు అసెంబ్లీలో మాట్లాడకు. దానివల్ల నీకు న్యాయం జరగదు. ఇప్పుడు నేను ఆ ఫైలు తీసుకున్నాను. విచారణకు పోతున్నాను. నేను న్యాయం చేస్తాను, అని నా దగ్గరకు వచ్చాడు మార్చి 5వ తేదీన నా మీద దాడి జరిగితే, జూన్ 13 తేదీ నాడు రాత్రి నా దగ్గరకు వచ్చి తాను విచారణకు పోతున్నానని చెబుతాడా! దీన్ని ఏమని అర్థం చేసుకోవాలి? పోలీసు డిపార్టుమెంట్ చేతకాకుండా ఊరుకొందా? చేతకాక కాదు. ఉద్దేశపూర్వకంగానే ఊరుకొన్నది. దీనికి బాధ్యులెవరు, దీని సంగతి ఏమిటనే విషయం వారికి తెలుసు. వారి గుట్టు బయట పడుతుంది, చివరికి ప్రభుత్వం అప్రతిష్టపాలు అవుతుంది, ప్రభుత్వం రాజీనామా ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది అలాంటి తీవ్రమైన సమస్య అందులో ఇమిడి వుంది కాబట్టి కావాలని ఆ రకంగా చేస్తున్నారు. అంతేకాదు, మొదటినుంచీకూడా నేను చెబుతూనే వచ్చాను. ఏ జిల్లాకైనా మంత్రి, ఏ నాయకులు వచ్చినా ఆ జిల్లా అభివృద్ధి కోసం, తమ పార్టీని బాగుపరచుకోవడానికి మామూలు పద్ధతిలో పనిచేస్తే మాకు అభ్యంతరం లేదు. కాని పోలీసు అధికారులను చేతిలో పెట్టుకొని హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే చాలా ప్రమాదం వుంటుందని మా జిల్లాగురించి చాలాసార్లు చెప్పాను ఇక పశ్చిమ గోదావరి జిల్లా సంగతి ఏమిటి? అక్కడ చించినాడు అనే గ్రామంలో మా కార్యకర్తలను మర్డర్ చేస్తారు. ముఖ్య నాయకులమీద దాడి చేస్తారు పోలీసు అధికారులమీద మంత్రులు ప్రభావం వేస్తారు. మంత్రిగారి ప్రోత్సాహం, పోద్బలం అనేది అక్కడ హంతకులకు వుంటూ వున్నది. వాళ్ళకు బెయిల్ దొరుకుతుంది. మావాళ్ళకు బెయిల్ దొరకదు. వాళ్ళేమో పెళ్ళి కొడుకుల్లాగా తిరుగుతుంటారు, మా వాళ్ళేమో దొంగల్లా బాధపడావలెనా? వాళ్ళు అందరు స్వేచ్ఛగావుంటారు, మా వాళ్ళేమో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బ్రతకాల్నా? ఇదంతా ఏమిటి? నేను ఒక విషయం మీకు మనవిచేయదలచుకొన్నాను. ఇదంతా తమ స్వార్థపర రాజకీయాలకోసం, గ్రూపును బలపరచుకొనే నిమిత్తం మాత్రమే. ఈ శాంతిభద్రతలను పరిశీలిస్తే మాత్రం అవి శాంతి భద్రతలు కావు. అవి చివరకు చాలా అనర్థాలకు దారి తీస్తాయి. చివరిగా నేను మనవిచేయదలచుకున్నది ఏమిటంటే ఈ లెక్కలు మాత్రం చాలా తప్పుదారి పట్టించేవిగా వున్నాయి. ఇంకొక విషయం ఏమిటంటే ఒక్క వరంగల్ టౌన్‌లోనే 15-3-79 మరియు 19-4-79 మధ్య వారానికి ఒక హత్యచొప్పున రాజకీయ హత్యలు జరిగాయి. ఇప్పుడు నాకు వచ్చిన ఒక సమాచారం. ఇక పోలీసు పాత్ర

గురించి కొత్తగా చెప్పవలసి వుంటుంది. నేను పోలీసు అధికారుల విషయంలో రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఒక టేమిటంటే అందులో కూడా నిజాయితీపరులు వున్నారు. వారిమీద ప్రభుత్వం యొక్క ప్రెషర్ వుంటుంది. ప్రభుత్వం వాళ్ళను సరిగా పని చేయనీయటం లేదు. అదే సమయంలో మరొక వరగతివుంది, అది పాలక వర్గానికి ఊడిగం చేయడానికి అలవాటు పడ్డ శాల్తు. వాళ్ళను ఉపయోగించుకొని ఈ రెండు జిల్లాలలో పరిపాలన చేయదలచుకున్నారు. దీని ఫలితం ఎక్కడికి పోతోంది? పోలీసు లాకప్ లో కూడా అనేకమంది చంపబడుతున్నారు, అసెంబ్లీలో ఆర్లి చేసినప్పటికైనా అది జరుగుతోంది. నిన్న ఈ మధ్యనే సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తిని చావగొట్టారు. పోలీసులు కూడా రేప్ చేస్తున్నారు. పోలీసులే ఈ విధంగా రేప్ చేయడాని, చావగొట్టడానికి, లాకప్ లో చిత్రహింసలు పెట్టడానికి పూనుకున్న తర్వాత ఇంక లా అండ్ ఆర్డర్ ఏముంటుంది? కాబట్టి దయచేసి [illegible] వంటివి జరగకుండా నిష్పక్షపాతంగా లా అండ్ ఆర్డర్ ను మెయింటైన్ చేయాలని కోరుతున్నాను. చివరికి ఈ రోజున నాబోటివాడు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు. రాజకీయ నాయకులకు స్వేచ్ఛ లేదు, స్త్రీలకు స్వేచ్ఛలేదు, హరిజనులకు గిరిజనులకూ స్వేచ్ఛ లేదు. ఈ రకమైన దుస్థితి తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :—అధ్యక్షా, రాష్ట్రంలో వుండే లా అండ్ ఆర్డర్ పరిస్థితిగురించి ముఖ్యమంత్రిగారు సమగ్రమైనటువంటి వివరాలను ఇచ్చారు. సమయం ఎక్కువలేదు కాబట్టి నేను ముఖ్యమంత్రిగారు యిచ్చిన వివరాల్లోకి పోకుండా ఈనాడు రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితిగురించి సమద్వారా నేను మనవి చేయదలచుకున్నాను. ఈనాడు రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, దీనిని అప్రతిష్టపాలు చేయాలని కొన్ని పార్టీలు కట్టుబట్టి కావాలని చేసే పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మీద రుద్దడం అనేది ఒక ఆనవాయితీగా, అలవాటుగా అయిపోయింది. అయితే ఈనాడు మనకు చెప్పేవాటికి, గ్రామాలలో పోయిచూస్తే పరిస్థితి భిన్నంగావుంది. గ్రామాలలో ప్రజలు చాలా భయంకరంగా, భీతిగా జీవిస్తుంటే మరి ఇక్కడ మనం ఏదో పేద ప్రజల మీద మనకు చాలా దయాదాక్షిణ్యాలు వున్నట్లుగా చెప్పినంత మాత్రాన కాదు. ఈనాడు ఒక్క వరంగల్ జిల్లాలో వున్న పరిస్థితిని ఆలోచిస్తే ఇంటీరియర్ అడవి ప్రాంతాలలో వున్నటువంటి గ్రామాలకు వెడితే అక్కడి వాళ్ళు ఏ పార్టీ అని చెబితే ఏం ముప్పు వస్తుందో అనే భయాందోళనలో వున్న పరిస్థితులు ఈనాడు వున్నాయి. ఎందుకంటే వాళ్లు భక్తి విశ్వాసాలతో ఈనాడు పార్టీలను చేపట్టడంకాలేదు. కేవలం భయాసక్తైనా కూడా వాళ్ళు అందులో చేరితే అనకపోతే వాళ్ళ జీవితాలకి మరో దారిలేక వాళ్లు ఆ విధంగా జీవించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

వరంగల్ జిల్లాలో ఇప్పుడున్నటువంటి పరిస్థితిని సమీక్షించి చూస్తే, అక్కడ కాట్రపల్లి సర్పంచ్ మీద దాడిచేయటం జరిగింది. దాదాపు 300 మంది

చేయాలనీ కొన్ని పార్టీలు కక్ష కట్టి కావాలని చేసే పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మీద రుద్దడం అనేది ఒక ఆనవాయితీగా, అలవాటుగా అయిపోయింది అయితే ఈనాడు మనకుచెప్పేవాటికి, గ్రామాలలో పోయిచూస్తే పరిస్థితి భిన్నంగావుంది. గ్రామాలలో ప్రజలు చాలా భయంకరంగా, భీతిగా జీవిస్తుంటే మరి ఇక్కడ మనం ఏదో పేద ప్రజల మీద మనకు చాలా దయాదాక్షిణ్యాలు వున్నట్లుగా చెప్పినంతమాత్రాన కాదు. ఈనాడు ఒక్క వరంగల్ జిల్లాలో వున్న పరిస్థితినిగురించి ఆలోచిస్తే ఇంటీరియర్ అడవి ప్రాంతాలలో వున్నటువంటి గ్రామాలకు వెడితే అక్కడి వాళ్లు ఏ పార్టీ అని చెబితే ఏం ముప్పు వస్తుందో అనే భయాందోళనలో వున్న పరిస్థితులు ఈనాడు వున్నాయి. ఎందుకంటే వాళ్లు భక్తి విశ్వాసాలతో ఈనాడు పార్టీలను చేపట్టడం కాలేదు కేవలం భయానికైనా కూడ వాళ్లు అందులో చేరి జై అనకపోతే వాళ్ల జీవితాలకి మరో దారి లేక వాళ్లు ఆ విధంగా జీవించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

వరంగల్ జిల్లాలో ఇప్పుడున్నటువంటి పరిస్థితిని సమీక్షించి చూస్తే, అక్కడ కాట్రపల్లి సర్పంచ్ మీద దాడిచేయడం జరిగింది. దాదాపు 300 మంది దాడిచేస్తే వాళ్లు వుపయోగించిన మారణాయుధాలను పోలీసులు పట్టుకొని వారిమీద కేసుపెట్టడంకూడా జరిగింది. అక్కడికి పోయిచూసినట్లయితే రోజూకూలీ చేసుకునే పేదవాడి కాళ్లు, చేతులు విరిగిపోతున్న పరిస్థితి చూస్తే. ఆ దీనావస్థను చూస్తుంటే మరి ఈ మార్క్సిస్టులుగానీ, నక్సలైట్లుగాని ఏ సిద్ధాంతాల మీద పనిచేయదలచుకున్నారో ఆ సిద్ధాంతాలు ఏమైపోతున్నాయా అనిపిస్తుంది. కమ్మంపల్లిలో, నర్సంపేటలో ఒక సర్పంచు హత్యచేయబడినప్పుడు అక్కడ వున్నటువంటి వరంగల్ జిల్లా మంత్రులు, మేమందరం వెళ్లినప్పుడు అక్కడ ఒక దీనమైన పరిస్థితిని చూడవలసివచ్చింది. రోజూ కూలి చేసుకునే వారి కాళ్లూ, చేతులూ విరిగివుండడం అక్కడ మేము స్వయంగా చూసాం. అతను ధనికుడా భూస్వామా అంటే రోజూ కూలీ చేసుకుని బ్రతికేవాడు. అలాంటివాణ్ణి కాళ్లూ చేతులూ విరుగుతున్నయి అంటే ఇందిరా కాంగ్రెస్‌కు ఓటు వేయడమే అతడు చేసిన పాపం. అదితప్ప అతడు చేసింది ఏమీలేదు. ఈ పార్టీమీద వున్న సానుభూతికి అతడు ఈనాడు శిక్ష అనుభవించవలసి వచ్చింది మొన్నమొన్ననే వరంగల్ జిల్లాలోని ఘనపూర్ బ్లాకులో విద్యాసాగర్ రెడ్డి అనబడే చాలా చురుగ్గా పనిచేసే కార్యకర్తను చంపి అతని బెడ్ క్రింద ఒక ఉత్తరం పెట్టిపోయారు. ఇట్లు మేము చంపాం అని మార్క్సిస్టులు, నక్సలైట్ల పేరుతో వుత్తరం వ్రాసిపెట్టిపోవడం జరిగింది అదేకాకుండా వరంగల్‌లోని దేసాయిపేటలో వీరకుమరయ్య అనే వ్యక్తిని, ప్రభుత్వంలో డిప్యూటి సర్వేయర్ ఉద్యోగం చేస్తున్నతనిని బాంబులతో దాడిచేసి చంపారు. ఈ విధమైన పరిస్థితులు వరంగల్ జిల్లాలో వున్నాయి. అంతేకాక వాళ్లకు మెజారిటీ వున్నటువంటి గ్రామాలనుంచి వాళ్లకు మెజారిటీలేని గ్రామాలకు లారీలమీద కొంతమందిని తీసుకువచ్చినట్లా గ్రామాలపై దాడిచేసి అక్కడ వుండే వాళ్లను కొట్టి. బెదరించి వారిని తమపార్టీలో చేర్పించుకోవడానికి ప్రయత్నాలుకూడా జరుగుతున్నాయి. మొన్న మొన్ననే 29 5.79న జాకారంలో శంకర్‌రావు అనే సర్పంచు మీద కూడా దాడి చేయడం జరిగింది. అతడు తప్పించుకొనిపోతే అతని ప్రాణాలు దక్కాయి. అదే విలేజిలోపల ఐదుగురు హరిజనులను కూడా కొట్టారు. అన్‌టచబుల్స్ అనే మిశ మీద

వాళ్లను కొట్టారు. ఈక్వాలిటి కావాలి, సమానత్వం రావాలి, పేద ప్రజలు
పైకి రావాలి వాళ్లను కూడాసమాజంలోని ఇతరులతో సమంగా చూడా
లనేది ఎంతవరకు మనం పాటిస్తున్నామా అనిపిస్తుంది. అంతే
కాకుండా ములుగు తాలూకాలో సర్వాపూర్, జగ్గన్నపేటలో మామూలు
రైతులకు ఉన్న పట్టాలాండ్స్‌లో దురాక్రమణ చేసి అందులో యిండ్లు కట్టించడం
11.20 .m. జరుగుతున్నది. పసరా లోపల సంవత్సరం క్రితం సహదేవరెడ్డి అనే కాంగ్రెస్
కార్యకర్త కాళ్లు చేతులు విరగగొడితే యిప్పటివరకు మంచంమీద నుంచి లేవకుండా
ఉన్నాడు. ఈ విధంగా వరంగల్ జిల్లాలో ఏదో పార్టీ అని ప్రజలను బెదరించి,
ఆ పార్టీలో చేర్చుకోవాలనే ప్రయత్నం. వారు చేసిన దురాక్రమణ కాంగ్రెస్
వారు చేస్తున్నారని నేరారోపణ సబబు ఆయినది కాదని మనవి చేస్తున్నాను.
బాంబుల తయారీ విషయంలో కాంగ్రెస్ వారు తయారు చేస్తున్నారనే కేవలం
అభూతకల్పన. కాంగ్రెస్ వారికి యిటువంటి తత్వాల మీద గాని, సిద్ధాంతాల
మీద గాని నమ్మకం లేదు. బాంబులు తయారు చేసి ప్రజలను బెదరించి ఓట్లు
సంపాదించి రాజ్యాలు సంపాదించి పరిపాలించాలనే తత్వంగాని, ఆశయం గాని
ఈ పార్టీకి లేదని మనవి చేస్తున్నాను. లింఫియా అనో మావో పార్టీ అనో,
మార్క్సిస్ట్ అనో రకరకాల పార్టీలు ఉండి వారిలో వారికి పడక వారు వారు
దాడులు చేసుకుంటూ కాంగ్రెస్ వారు మార్క్సిస్ట్‌లు రాడికల్స్ యింకెవరో
కుమ్మక్కు అయిపోలీసువారితో చెయ్యి కలిపి మా మీద దాడి చేస్తున్నారనేది
కేవలం అభూతకల్పన. ఇది నమ్మ శక్యం కానటువంటిది. ఇది సిటీలో ఉండి
ఆలోచించదగ్గ విషయం కాదు. గ్రామాలలో పోయి స్వయంగాచూస్తే అక్కడ
ప్రజలు ఏ పరిస్థితులలో ఉన్నారో తెలుస్తుంది. ఈనాడు వారు అక్కడకై
కాట్టకపోతే, ఆ జండా పెట్టకపోతే వారికి రక్షణ లేదు. ఈ పరిస్థితిలో వారు
బ్రతుకుతున్నారు. ఏదో పార్టీ పరిపాలన చేస్తున్నది దాని మీద నిందారోపణ
చేసి తమపార్టీని అభివృద్ధి చేసుకోడాని కార్యక్రమం చేపడదామనే ఆలోచన. దీనికి
ప్రజాస్వామ్యంలో స్థానం లేదు. ప్రజలు ఇది ఎంత పెరిగినా కూడా ప్రజాస్వా
మ్యంలో ప్రజలు తీర్పు యివ్వకమానరు. ప్రజలలో చైతన్యంలేదని అనుకోవడం
పొరపాటు ప్రజలు అమాయకులు కారు, వారు కూడ కొంత ఓపిక
పడుతున్నారు, ఆ ఓపిక నశించిన రోజున ఆ ప్రవాహాన్ని
ఆపలేము. ఈనాడు పోలీసు అఫిషియల్స్ ఈ ప్రభుత్వానికి
దాసోహం అయి పని చేస్తున్నదనే నేరారోపణ సరైనది కాదు. ఎవరి మీదనైతే
యాక్షన్ తీసుకోవాలని చేస్తున్నారో వారి మీదనే కరపత్రాలు వేసి, వారి
మీదనే పెటిషన్స్ పెట్టిన సందర్భాలు ఉన్నాయి, వాటిని గురించి ఏమి ఆలోచించ
కుండా ఈనాడు కేవలం పోలీసుల మీద కాంగ్రెస్ మీద నింద వేయడం
సరైనది కాదు. ఈనాడు మార్క్సిస్ట్స్ కార్యకలాపాలు వరంగల్ జిల్లాలో చాల
తీవ్రంగా ఉన్నాయి. ఎవరైనా పోలీసు ఆఫీసర్స్ చర్య తీసుకుంటే వారు మంచి
వారు కాదు తిరిగి పంపించడానికి కూడ ప్రయత్నాలు జరుగుతున్నది, ఎక్కడైతే
వారు పని చేయడం లేదో వారు మంచిపోలీసు ఆఫీసర్స్ అని మెచ్చుకోవడం
జరుగుతున్నది, రాష్ట్ర ప్రభుత్వం గాని, అటువంటి చర్యలను ఖండించి తప్పకుండా
చర్య తీసుకుంటుంది. ఓంకార్ గారు చెప్పినట్లు — కాంగ్రెస్ వారు బాంబులు

చేస్తున్నారు అనే నేరారోపణ, ఏ కాంగ్రెస్ వారు ఎక్కడ తయారు చేస్తున్నారో స్పెసిఫిక్‌గా చూసి వారు బైటచెప్పవలసింది గాని మొత్తం కాంగ్రెస్‌వారితో చేస్తున్నారు అనడం సరైనది కాదు. పేద వర్గం ప్రజలచేత ఎన్నుకోబడి ఈ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నదే గాని, ఏదో దాడులు చేసి, దురాక్రమణ చేసి ఈ ప్రభుత్వాన్ని ఈ పార్టీని నిలబెట్టుకోవాలని లేకపోతే ఈపార్టీని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యం లేదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితులన్నీ సమీక్షిస్తూ, వరంగల్ జిల్లాలో వున్న పరిస్థితులు సమీక్షించి. వరంగల్ హైదరాబాద్ తరువాత ముఖ్యపట్టణం వంటిది. అటువంటి పెద్దపట్టణంలో ఏది మొదలు అయినా రాష్ట్రం అంతా వ్యాపించే అలవాటు వున్నది. కాబట్టి అక్కడ ఈనాడు పరిస్థితులు బాగా లేవు. మార్క్సిస్ట్ కార్యకలాపాలు, నక్సలైట్ కార్యకపాలు ప్రజలను భయాందోళనలో ఉంచుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వారిపైన తగిన చర్య తీసుకొని ఈ కార్యకలాపాలను నిలిపి వేసి ప్రజలకు ధైర్యాన్ని కలిగించేటట్లుగా చర్య తీసుకోవాలని ఈసందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. పాపయ్య రామాన్నపేట :—అధ్యక్షా, ల్యాండ్ ఆర్డరు విషయంలో ప్రభుత్వం తీసుకున్న బందోబస్తు బాగా ఉన్నప్పటికి ఈ హత్యలు. వీటి పూర్వాపరాల గురించి ఆలోచిస్తున్నప్పుడు రాజకీయమైన గ్రూపుల తగాదాలు, రాజకీయ నాయకుల యొక్క బాక్‌గ్రౌండ్ ఉండి ఈ హత్యలు జరుగుతున్నట్లుగా తోస్తున్నది ఈ రాజకీయ హత్యలకు మా నల్లగొండ జిల్లా కూడ ఈ మధ్యన చాల ప్రసిద్ధి అయిపోయింది. ఎక్కువ హత్యలు కడప జిల్లాలో జరుగుతున్నాయి అంటే నల్లగాండ జిల్లాలో కూడ హత్యలు ఈ మధ్యన ఎక్కువగానే జరుగుతున్నాయి. మా జిల్లాలో మార్క్సిస్ట్ నాయకులు చేస్తున్న ప్రోత్సాహాలు, వారి కార్యకర్తలు చేస్తున్న కార్యకలాపాల గురించి చాలమంది కాంగ్రెస్ కార్యకర్తలేగాక ఏ పార్టీకి సంబంధించనటువంటి కార్యకర్తలు కూడ చెప్పడం జరిగింది. రాజకీయనాయకులు ఈ రాజకీయ హత్యలకు ప్రోత్సహిస్తున్నారు. చదువు సంస్కారం లేనటువంటి అమాయకులైన కార్యకర్తలు . . .......

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :—హత్యలు అనే చెప్పడం కాదు. హత్యలు ఎవరు చేశారు ? చేయబడ్డవారు ఎవరు ?

శ్రీ కె. పాపయ్య :—మాకుఅందిన సమాచారాన్ని బట్టి చెప్పవలసి వస్తున్నది. కాని ఊరికెనే ఆరోపణ మాత్రం చేయడం లేదు. చాలమంది వచ్చి అతిదీనంగా మేము ఎదుర్కోలేకుండా పోతున్నామని చెపుతున్నారు. ప్రతి ఒక్క మర్డర్ వెనుక ఒక ప్లాన్ ఉన్నది. ప్లాన్ ప్రకారంగా యివి జరుగుతున్నాయి. మేము దీనిని ఎట్లా ఎదుర్కోవాలి ? ముఖ్యమంత్రిగారిని కలవాలి, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ పటిష్టంగా చేయాలని వారు చెప్పినప్పుడు మేము చెప్పవలసి వచ్చినది. మీరు ముఖ్యమంత్రిగారిని, స్వయంగాకలవండి. మమ్ములను కలిస్తే ప్రయోజనం లేదు. అని చెప్పవలసి వచ్చినది. మిరియాలగూడెం తాలూకాలో వంగాల మాధవరెడ్డిని హత్య చేసిన విషయం అందరికి విదితమే. మర్రిగూడెంలో ఒక హత్య, ఆలేరులో కొన్ని హత్యలు జరిగినాయి. ఈ హత్యలన్నిటి గురించి ఆలోచించినప్పుడు ఒక ప్లాన్ ప్రకారంగానే జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను.

క్రైమ్ బ్రాంచ్, ఎస్.పి.బ్రాంచ్ వారు ఈ హత్యలు ఎక్కడ జరుగుతున్నాయి వీటి పూర్వాపరాలు తెలుసుకొని లా అండ్ ఆర్డరు బందోబస్తు చేయకుండా పోయినట్లయితే ఈ హత్యలు యింకా ఎక్కువగా జరుగుతాయి. కాబట్టి లా అండ్ ఆర్డరు యింకా ఎక్కువ పటిష్టం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చెన్నారెడ్డి గారి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి యిప్పటివరకు-గతసారి బడ్జెట్ సమావేశాలలో హోమ్ శాఖ పైన, లా అండ్ ఆర్డరు పైన చర్చిస్తున్నప్పుడు మనకు కొన్ని లెక్కలు యిచ్చారు. ఇప్పుడు యివ్వాళ లా అండ్ ఆర్డరు గురించి డిస్కస్ చేస్తాము అంటే మరల ఒక నోట్ సర్క్యులేట్ చేశారు. ఇది జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చిన నివేదికలోగా చెపుతున్నప్పటికి యిది పోలీసు వారు తయారు చేసి పంపించిన నివేదికలాగా వున్నది తప్పితే మరేమి కాదు. చిన్న లెక్కలు చూపించి 5 రేప్స్ తగ్గినాయి, 11 దొంగతనాలు తగ్గినాయి, ఫలానివి 18 తగ్గినాయి అని ఏదో ఒక రకంగా ఈ డిస్కషన్స్‌లో యింతకు ముందు కన్న యిప్పుడు తగ్గిందని చూపించడం కోరవేసిన లెక్కలు తప్పితే రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు ఈనాడు యిక్కడ పెట్టిన నోట్‌కు భిన్నంగా ఉన్నవనే విషయం ముఖ్యమంత్రిగారు గుర్తించాలి. ఈ రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండకు, అశాంతికి, రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ పరిస్థితులకు ఎవరు కారణం అనే విషయాన్ని కూడ రాష్ట్రప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వున్నది. ఈ అపవాదును తీవ్రవాదుల పైకి నెట్టివేసినంత మాత్రాన లేకపోతే మరొక రాజకీయ పార్టీ మీద పులిమివేసినంత మాత్రాన, యింకో రాజకీయ పార్టీయే దీనికి కారణంఅని చెప్పినంత మాత్రాన ప్రభుత్వ బాధ్యత మాత్రం దీనిలో లొంగిపోదు అనే విషయాన్ని అధికార పక్ష మిత్రులు గుర్తించుకోవడం చాల అవసరం అని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనప్పటికి ఈ రాష్ట్రప్రభుత్వం క్రొత్తగా అధికారంలోం వచ్చినప్పనుండి హత్యలు, మాన భంగాలు, దొంగతనాలు, దోపిడీలు, గ్రామాల పైన సామూహికంగా దొంగల ముఠాలు వెళ్లి దోపిడీలు చేయడం ఎక్కువగా జరుగుతున్నాయనే విషయాన్ని ఎవరూ కాదనడానికి వీలు లేని సత్యం. ఏ బలహీన వర్గాల పేరుతో, ఏ మహిళల పేరుతో ఏ పేద వర్గాల ఓట్లతో కాంగ్రెస్ ఐ పార్టి అధికారంలోకి వచ్చినదో ఆ పేదవర్గాల, హరిజన గిరిజన సామాన్య ప్రజానీకం పైన ఈ ప్రభుత్వం యొక్క హయాంలలో అనేకసార్లు దాడి ఉదంతాన్ని అనేకసార్లు ఈ శాసనసభలోనే కాకుండా పత్రికా ముఖంగా కూడ మనం చూస్తూనే ఉన్నాము.

11-30 a.m. అధ్యక్షా, జరిగిన సంఘటనలు పేపర్సులోకి రావటం ఎంత కష్టమో మీకు తెలుసు. ఇంక పేపర్సులో వొచ్చే సంఘటనలే యిన్ని వుంటే, రాష్ట్ర శాసనసభ దృష్టికి ఇన్ని సంఘటనలు వస్తూవుంటే, అన్ రిపోర్టెడ్‌గా, లేక ఎవరూ పట్టించుకోని విధంగా ఎన్ని సంఘటనలు జరిగిపోతున్నాయో మనం వూహించుకో వచ్చు. మంత్రులు చెబుతున్నారు. మేము పేదవర్గం యొక్క వోట్లు వేయించుకుని వచ్చామని, ఏ పేదవర్గం యొక్క ఓట్లతో మీరు అధికారంలోకి వచ్చారో ఆ పేద వర్గాల పై, ఆ హరిజనుల పై, ఆ గిరిజనుల పై గ్రామాలలో జరిగే దౌర్జన్యాలను అరికట్టడంలో యీనాడు రాష్ట్రంలో వున్న మీ యొక్క వ్యవస్థ పూర్తిగా

విఫలమైందని నేను ఆరోపిస్తున్నాను. మేము మొన్న నోటీసు ఇవ్వడం కూడా జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఒక గ్రామంలో ఒక హరిజన సోదరున్ని చంపడం అదే విధంగా ఒక హరిజనస్త్రీని—శాసనసభలో చెప్పడానికి వీలు లేని విధంగా—వాడు చిత్రహింసలు చేసి, నానా విధాలుగా ఆమెను ఇబ్బంది పెట్టిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. చేవేళ్ల పోలీసు స్టేషన్ లిమిట్స్‌లో పోలీసు కానిస్టేబుల్ ఒక స్త్రీని మానభంగం చేసిన సంఘటన గురించి మనం చర్చించాము; నేలలోరు ప్రభుత్వ వసతి గృహంలో, వసతి గృహం సూపరింటెంట్ యొక్క భర్త వారిపై అత్యాచారం చెయ్యడం, మనం యిక్కడ చూశాం; శ్రీకాకుళం హాస్టల్ వార్డెన్ హరిజన విద్యార్థికి తలగొరిగించి వీధుల్లో వూరేగించడం కూడా యీ శాసనసభలోని మనం చర్చించిన సంగతి మిత్రులంతా మర్చిపోలేదని నేననుకుంటున్నాను. ఈ విధంగా పేదవర్గాలపై, హరిజనులపై, స్త్రీలపై జరుగుతున్న సంఘటనలు ఒకటి కాదు, ఒక వూరు కాదు. ముకుందాపురంలో మంచినీటి వసతి కల్పించకుండా, మంచినీటిలో విషం కలిపి, వారిని నీటికి రానివ్వకుండా, దౌర్జన్యంగా అడ్డగించిన సంఘటన కూడా మనం యీ శాసనసభలోనే చర్చించడం జరిగింది. ఈ విధంగా హరిజనులపై. గిరిజనులపై, స్త్రీలపై. మామూలు పేద ప్రజానీకంపై దౌర్జన్యం జరుగుతూవుంటే, ఎం. ఎల్. ఏస్ క్వార్టర్సులో కూడ ఎం. ఎల్. ఏస్‌కు కూడా రక్షణ లేకుండాపోతే, బాంబులతో దాడులు జరుగుతూ వుంటే, ఎం.ఎల్.ఏస్ క్వార్టర్సులో హత్యాప్రయత్నాలు జరుగుతూ వుంటే, స్వపక్షం, విపక్షం అనే భేదం లేకుండా రాష్ట్ర కాంగ్రెస్–ఐ లో తలెత్తిన ముఠా రాజకీయాలు కూడా యీనాడు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికి కారణం కాదా ? సంజయ్‌గాంధీని ఏఎరో దూషించారనే నేరంపైన, ఎం.ఎల్.ఏస్ క్వార్టర్సులో, యూత్ కాంగ్రెస్‌లో వున్న ఒక వర్గంపైన రాజకీయంగా దాడి జరిగింది కాంగ్రెస్–ఐ కాదా ? అని నేను అడుగుతున్నాను. రాజమల్లు యీ కాంగ్రెస్–ఐ రాష్ట్ర నాయకత్వానికి అడుగులకు మడుగులొత్త లేదనే కారణం చేత, రాజమల్లు ఇంటిపై దాడి చేసిన విషయం మనం మరచిపోయామా ? ఒకసారి గుర్తు చేసుకోవలసిందిగా నేను అడుగుతున్నాను. కాంగ్రెస్–ఐ నాయకత్వాన్ని, ఆ పార్టీ శాసనసభ్యులను గుర్తు చేసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ విధంగా రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని వుపయోగించుకుంటున్నారా, లేదా ? అని నేను అడుగుతున్నాను. రాజకీయ స్వార్థప్రయోజనాలను, కక్షలను దృష్టిలో పెట్టుకుని యీ విధంగా లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ క్రియేట్ చేస్తున్నారు. రాష్ట్రంలో జరిగే యీ సంఘటనలను అదుపుచేయలేకపోయింది యీ ప్రభుత్వం. అయితే ఒక ఫాషన్ అయిపోయింది - అక్కడ ఎట్లావుందిం; ఇక్కడ ఎట్లా వుంది ? బీహారులో ఎట్లా వుంది ? ఢిల్లీలో ఎట్లా వుంది ? అక్కడ అట్లా లేదా, ఇక్కడ అట్లా లేదా, కలకత్తాలో అట్లా లేదా ? అని అడుగుతూ వుంటారు. నేను ఒక విషయం మనవిజేస్తాను. ఈరాష్ట్ర శాసన సభ్యులం మనం. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మీరు. ఈ రాష్ట్ర ప్రతిపక్ష సభ్యులం మేము యీ రాష్ట్రంలో జరిగె విషయాలను కూలంకశంగా చర్చించి, మీరు తప్పులు చేస్తే తప్పులను తప్పులుగా ఎత్తిచూపడానికి. మీరు చేసే తప్పులను ధైర్యంగా ఎత్తి చూపడానికి. విమర్శించడానికి మేము ఇక్కడ వున్నాం. మిగతా రాష్ట్రాలలో శాసనసభలు లేవా ; మిగతా రాష్ట్రాలలో ప్రతిపక్షాలు లేవా ; మిగతా

రాజకీయ పక్షాలు లేవా ; కేవలం వాటి సాదృశ్యం చూపించి తమ బాధ్యతలు తగ్గిపోయాయని అనుకుంటే మాత్రం, దానివలన రాబోయే పరిణామాలకు వారే బాధ్యులవుతారని, మరొకరు కాదని నేను మనవి చేస్తున్నాను.

ఇకపోతే, రాష్ట్రంలో యిటువంటి సంఘటనలకు, టెన్షన్ పెరగడానికి ముఖ్య కారణం రాజకీయనాయకుల జోక్యం. అధికారపక్షం సభ్యుల జోక్యం. నిమిష నిమిషానికి ప్రతి విషయంలోనూ వీరి జోక్యం వుండడంవలన అక్కడ పోలీసువారు నిర్వీర్యులై పోతున్నారు. ఏమీ చెయ్యలేని పరిస్థితులలో పడిపోతున్నారు. ఈ క్రైమ్ రేట్ పెరగడానికి ఒక కారణంగా సెక్సువల్ జెలసీ అని చెప్పారు. సెక్సువల్ జెలసీ కొత్తగా వచ్చిందా ? అంతకుముందు లేదా? ఇప్పుడే, యీ ప్రభుత్వం వచ్చిన తరువాతనే సెక్సు ఇంక్రీజ్ అయిందా ? ఈ ప్రభుత్వం రాకముందు సెక్సువల్ జెలసీ లేదా ? అసలు లోపం ఎక్కడ వుంది ? ఇప్పుడు దానిని పబ్లిసిటీకి ఎందుకు వాడుకుంటున్నారు ? ఈ సమస్యలు పరిష్కారంలో యీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నేను ఆరోపిస్తున్నాను. ఒక చిన్న ఉదాహరణ. పోయినసారి నేను యీ ప్రభుత్వంపై ఛాలెంజ్ చేశాను. అమాయికమైన బాలికలపై నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా నేలటూరు హాస్టల్‌లో ఒక వ్యక్తి దౌర్జన్యం చేస్తే, యీ విషయంలో నేను యాక్షన్ తీసుకుంటాను అని ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత, ఆ నేలటూరు రేప్ కేసులో ముద్దాయి అయిన ప్రశాంత రెడ్డిని పట్టుకొని వదిలి వేసిన తరువాత, పోలీసు వారుతిరిగి యీనాడు పట్టుకోవడంలో విఫలమైనారు అంటే యీడిపార్టుమెంటు పని చేస్తున్నదని అనుకోవాలా, లేక లా అండ్ ఆర్డర్స్ వారికి వదిలి వేసి వచ్చే మంత్రులకు, ముఖ్యమంత్రికి ముందు వెనుక మంది మార్బలం సమకూర్చడంతో తమ ప్రాణ రక్షణ కార్యక్రమం అయిపోయిందని అనుకుంటున్నా రనుకోవాలా? జగజీవన్‌రామ్‌గారు సభస్సు భగ్నం చేయడం వాజ్‌పేయ్‌గారుపై రాళ్లువెయ్యడం యీ విధంగా దౌర్జనం చేయడం జరిగింది. ఇక్కడ యమ్. ఎల్. ఏ.కు హరిజనులకు రక్షణ లేదు. స్త్రీల మానభంగాలు పోలీస్ స్టేషన్సు లోనే జరిగిపోతున్నాయి. దానికి మరొక కేసు బనాయించబడి పోలీసు స్టేషనుకు తీసుకో బడిన వ్యక్తి తిరిగి ప్రాణాలతో బయటకురాడు అమరావతి స్టేషనులో జరిగిన దాని గురించి ముఖ్య మంత్రిగారు యిక్కడనే ఒప్పుకున్నారు. జానకి రామాచారి అనే అతను పోలీసుస్టేషన్‌లో పడి పోయారు. తాండూరు పోలీసు స్టేషనులో మలిగన్న చనిపోయాడు. సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఏమి జరిగిందో మీకు తెలుసు కర్నూలు జిల్లాలో కయిక రెడ్డి అనే వ్యక్తిని పోలీసు స్టేషన్‌కు తీసుకు పోయిన తరువాత అక్కడ ఏమి జరిగిందో మనం ఇక్కడ చూడడం జరిగింది. రమేజాబి ఉదయం, ఆమె భర్త దుస్థితికి మనం చూశాము. పోలీసు స్టేషన్‌లోనే మానభంగాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళిన మనుషులు తిరిగి ప్రాణాలతో రారు. ఇంక, రక్షణ ఎక్కడ వుందని నేను అడుగు తున్నాను. ప్రజలు యీ ప్రభుత్వం తమ రక్షణ కొరకు సిన్సియర్‌గా పని చేస్తున్నదని ఎట్లా నమ్మాలని నేను అడుగు తున్నాను. శ్రీకాకుళం జిల్లా నర్సంపేట పోలీసుస్టేషన్‌లో యస్.ఐగా వున్న వ్యక్తిపై లోకల్‌గా వున్న బ్లాక్ మార్కెటీస్ దొంగ వ్యాపారస్థులపై చర్య తీసుకున్నా

రనే వుద్దేశంతో, అతనిపై వారంతా తప్పుడు పిటిషన్ పెట్టి ట్రాన్స్ ఫర్ చేయిస్తే, శాసన సభ్యులు వెళ్ళి ఐ.జి గారికి చెప్పుకొని దీనిపై బహిరంగ విరణ జరపండి అని, యిది అన్యాయమని చెప్పుకుంటే దానిపై విచారణ జరుగ లేదు సరి కదా, ఆయన ట్రాన్స్ ఫర్ అవుదల చేసినప్పటికి మరల వెంటనే ట్రాన్స్ ఫర్. చేసాను మంచిగా చేసిన వారికి వెంటనే ట్రాన్స్ ఫర్ కారణం అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ పనికి రాని వారికి ఎక్స్ టెన్షన్ పై ఎక్స్ టెన్షన్ పొలిటికల్ ఇంటర్ ఫియరెన్స్ వున్నందు వలన యీ విధంగా వారు నిర్వీర్యు లయ్యే ప్రమాదాన్ని యీ ప్రభుత్వం క్రియేట్ చేస్తున్నది. డే టు డే ఎడ్మినిస్ట్రేషన్ లో యీ ప్రభుత్వంలోని పాలకపక్షం వారు జోక్యం కల్పించుకుంటున్నందువలన యీ పరిస్థితులు కలుగుతున్నాయని నేను చెబుతున్నాను. డి.ఐ జి గారి ఇంట్లో దాడి, దొంగతనం. ఇంక రక్షణ ఎక్కడ? ఒక రేంజ్ కి ఆఫీసరుగా వున్న డి ఐ. జీ. ఇంట్లో దొంగతనం. చేసి వస్తువులు ఎత్తుకుపోతే, సామాన్య జనం తమకు రక్షణ వుంటుందని, శాంతిభద్రతల పరిస్థితి చాలా చక్కగా వున్నదని మమ్మల్ని నమ్మమంటారా? మీరు రాష్ట్రమంతా సుభిక్షంగా వుందని చెబుతుంటే యీ చెవులతో వినమంటారా, యీ కళ్ళతో చూడమంటారా? ఆలోచించమని మనవి చేస్తున్నాను.

మేము శాంతి భద్రతలు రక్షిస్తామంటున్నారు. ఇందిరాగాంధి గారి అరెస్టు సందర్భంలో లా అండ్ ఆర్డర్ గాలికి వదిలేసి, ఒక హోం దెలాగా పోలీసుడిపార్టుమెంటుకి యిచ్చివేసి, ఆనాడు సాగిన అరాచక, కిరాతక, పైశాచిక చమన కాండ అంతా కూడా చూస్తే ఆలిండియా రేడియో స్టేషన్ పై దాడి చెయ్యడం, పోస్టాఫీసుల పైన టెలిగ్రాఫ్ ఆఫీసుల పైన, సెంట్రల్ గవర్నమెంటు ప్రాపర్టీ పై రౌడి మూకలు విచక్షణా రహితంగా దాడులు జరుపుతూ వుంటే, యీ ప్రభుత్వం ఒక సైలెంట్ స్పెక్టేటర్ గా, లేక ఒక నిస్సహాయపు వ్యక్తిగా చూస్తూ నిలబడిపోయిన విషయం ఎవరు కాదంటారు? జనతా పార్టీ, కమ్యూనిస్టుపార్టీ మార్కిస్టు పార్టీ, కాంగ్రెసు పార్టీ నలుగురూ కలిసి, ప్రతిపక్షం సంయుక్తంగా నెల్లూరులో ఊరేగింపు ఆర్గనైజ్ చేసి కావలిలో బంద్ జరిపిస్తే, ఆర్. డి.ఒ. ఆఫీసును మూసివేయమంటే, ఉదయం 7.30 గంటలకు ఆఫీసులో రావలసిన వ్యక్తులు 10.30కు వెడితే, వారిని వెళ్ళడానికి వీల్లేదు బయటకు రమ్మంటే, అక్కడ వున్న మాజి ఎం. ఎల్. ఎ కొందరి నాయకుణ్ణి కొట్టడం, శాసనమండలి సభ్యుడు మాధవరావు పైదాడి చెయ్యడం, సమితి మాజీ అధ్యక్షుడు అయ్యపురెడ్డిని కొట్టడం వారినే నా నా విధాలుగా దాడి, వారిపైకే యీనాడు నాకు కావలినుంచి టెలిగ్రాం వచ్చింది. వారిపై 147,148,149,436,427,332,307 సెక్షన్స్ పెట్టి అటెంప్టు టు మర్డర్ అని, వారు ఎవరినో మర్డర్ చెయ్యడానికి పోయినారని, యీ విధంగా తప్పుడు కేసులు బనాయించడానికి యీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుంటే, యీ ప్రభుత్వం యింక ఏ విధంగా పరిపాలన చేస్తున్న దానిని బట్టి అర్థమవుతుంది. వారు పోస్టాఫీసులపై దాడిచేస్తే కేసు లేదు. ఆలిండియా రేడియో స్టేషన్ పైబడి, లోపలికి బలవంతంగా చొరబడితే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తుంటే వారిని బతిమిలాడి బయటకు తీసుకువస్తారు. ఆర్. డి. ఒ. ఆఫీసును ముయ్యండయ్యా అని సాంతియుతంగా సత్యాగ్రహం చేస్తే 307 మర్డర్ కేసు పెడతారా? ఇది రాజకీయంగా కక్షసాధించుకోవడంగాక మరేమిటని నేనునడుగుతున్నాను, మీరు

రాజకీయంగా ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడానికి కుట్ర చేస్తున్నారు. ఇంతకంటే యింకేమి నాదృశ్యం కావాలని నేనడుగుతున్నాను. ఈ పద్ధతులు మార్చుకోండి. ఇది మీకు మంచిదికాదు పోలీసు డిపార్టుమెంటు మీ చేతిలో వున్నదని మీరీవిధంగా మీ రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు దానిని వుపయోగించుకుంటే ది డెవిల్ కమ్ తప్పకుండా అదే పద్ధతిలో మీ పాత చెప్పే రోజులు దగ్గరలో వున్నవని నేను మనవి చేస్తున్నాను. ఏది కూడ శాశ్వతం కాదు. అధికారం కూడా శాశ్వతం కాదు. మొన్న ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. చాలా సంతోషం ఆ విషయం వారికి గుర్తున్నందుకు, ఈ విధంగా డిపార్టుమెంటును స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటే లాభం లేదు. మా సభ్యులు వెంకటేశ్వర శర్మ గారిపై హత్యా ప్రయత్నం జరిగితే రిపోర్టు ఇస్తే ఇంతవరకు ఇంక్వైరి లేదు. పట్టించుకున్న వారు లేరు, ఎస్.పి. కి, డిఎస్‌పి కి ఇచ్చినప్పటికి కూడా ఏమి లేదు. ప్రతిపక్షం అంటే ప్రభుత్వం ఇచ్చే ట్రీటిమెంటు ఈ విధంగా ఉంది రాబోయే రోజులలో శాంతి భద్రతల యెడల పరిరక్షణ చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరతూ అటువంటిది ప్రయత్నం వారినుండి రావాలని డిమాండు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-40 a. m. శ్రీ పి. శ్రీరామ మూర్తి :—అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలను గురించి మనం చర్చించుకుంటున్నాము, ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేటుమెంటు దృష్ట్యా హత్యలు, మిగతా నేరాలు తగ్గినప్పటికి, నక్సలైట్ల వ్యవహారం ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో వుధృతంగానే ఉందని తెలియచేసారు. మొన్న ఎన్నికలు జరిగిన తరువాత కొక్కిలి పోలీసు స్టేషను లిమిట్సులో నక్సలైట్లు ప్రజా కోర్టు ప్రారంభించారు. కుమర్ర్తాండ అనే గ్రామంలో ఎప్పుడో పూర్వం ఇల్లిసిట్ కాంటాక్ట్ ఉందని దానికి సాక్ష్యం తీసుకువచ్చి ఆ స్త్రీని ఆ ముద్దాయిని తెచ్చి ఐదు వేల రూపాయలు కాంపౌండ్ చేసారు. పైను ప్రజా కోర్టుకు కట్టాలని ఆ స్త్రీని ఏలుకోవాలని బలవంతం చేసారు. గ్రామస్థులందరు ఐక్యంగా ఉండి నక్సలైట్లు ఎంటర్ కాగానే వారిని చుట్టుముట్టి పోలీసు స్టేషనుకు అప్పగించారు. వారిపై ఛార్జి సీటు పెట్టారు. కేసు నడుస్తున్నది. మర్డర్ల రూపంలో కాకపోయినా వారి కార్యక్రమాలను మార్చి ఉద్యమం నడుపుతునే ఉన్నారు. దీనిని సాధారణమైన సమస్యగా తీసుకోవద్దని ప్రజలకు ప్రభుత్వానికి శ్రేయస్సు కాదని మనవి చేస్తున్నాను. గవర్నర్ల సమావేశం జరిగినప్పుడు ఒకప్రెస్ స్టేటుమెంటు ఇచ్చారు

'The two day Conference of Governors cuncluded toda y with a call from the Prime Minister, Mr. Morarji Desai to the participents to set an example in making administration services Oriented besides effecting economy and improving efficiency by reducing the staff. The problem of student unrest and activities of extremists in certain States were high lighted during the discussion. It was poinied out by the Governors that not only students but also teachers and non-teachers and non-teaching staff of Universities and Educational institutions had taken to the path of direct action. They felt that firm steps were necessary to curb this evil and that it should be tackled at the national level. they also called for a close watch over the growth of activities of extremists in Andhra Pradash, West Bengal and Bihar."

had taken to the path of direct action They felt that firm steps were necessary to curb this evil and that it should be tackled at the national level They also called for a close watch over the growth of activities of extremists in Andhra Pradesh, West Bengal and Bihar."

ఎక్కడో ఒక రాష్ట్రంలో జరుగుతున్న విషయంకాదు. మొత్తం భారత దేశంలో చాలా రాష్ట్రాలలో విపరీతంగా ఉన్న సమస్య ఇది కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో కాని జనతా పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో మార్క్సిస్టు పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో కాని ప్రతి చోట ఈ సమస్య మనకు కనిపిస్తున్నది. ఐక్యంగా దేశాన్ని ముందుకు తీసుకు పోవాలని ప్రయత్నం అందరూ, అన్ని పార్టీల వారు, చేసిన నాడే దేశంలో శాంతి నిలబడుతుంది, అప్పుడే ఏ కార్యక్రమాన్నైనా మనం ఆలోచించగలిగేది. ఒక ప్రక్క శాంతి కావాలని చెబుతూ ద్వేషాన్ని రెచ్చగొట్టే పరిస్థితి ఉండడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి గారు దౌర్జన్యం చేసే ప్రజలపై పోలీసులు బలప్రయోగం జరుపక తప్పదు అన్నారు దౌర్జన్యం అంటే ఏమిటో నిర్వచనం కావాలి. మనం చెప్పే మాటల వల్ల చేసే పనుల వల్ల బాడ్ ఎలిమెంట్సుకు ప్రోత్సాహం కలుగుతున్నదా లేదా అనేది చూడాలి రమీజాబీ సంఘటన చెప్పారు. ఎంతవరకు చేయగలిగాము? మనం శాసన సభలో చెప్పినప్పటికి బైట చెప్పినప్పటికి బాడ్ ఎలిమెంట్సును ఎంకరేజి చేసి రెచ్చగొట్టిన నాడు ఏమి అవుతుందనేది చూడాలి. కొద్దిమంది పోలీసు కానిస్టేబిల్సు కంట్రోలు చేయగలుగుతారంటే అది సాధ్యం కాదు. మనం బాధ్యతా రహితంగా మాట్లాడితే అది ప్రెస్‌లో వస్తుంది. మన గౌరవం పెరుగవచ్చు కాని ప్రజలలో ఏమి అవుతుందనేది చూడాలి మత కలహాల గురించి చెప్పారు. ఈ మధ్యనే పేపరులో చూచాను. ఢిల్లీ నుంచి వచ్చిన స్టేటుమెంటు ప్రకారం 78 మత కలహాలలో 110 మంది మృతి చెందారు అన్నారు. అట్లా పోల్చినప్పుడు మనం ఏ దశలో ఉన్నాం? మొరార్జీ దేశాయి గారి వద్ద మీటింగు జరిగిన తరువాత పార్లమెంటులో రిప్లయి ఇచ్చారు. మిగతా దేశాలలో కంటే భారత దేశంలోనే నేరాలు తక్కువగా ఉన్నాయి అన్నారు. మిగతా రాష్ట్రాలతో మనం పోల్చుకోవద్దని వెంకయ్య నాయుడు గారు చెప్పారు. అట్లా మిగతా దేశాలలో కంటే మన పరిస్థితి మేలు అనుకుంటే, మనం భయపడవలసిన పని లేదా అంటే కేంద్ర ప్రభుత్వం వారే భారత దేశంలో సంతృప్తికరంగా పరిస్థితులు లేవని అంగీకరించారు. ఈ పరిస్థితులలో మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో పరిస్థితులు మెరుగు అని చెప్పక తప్పదు. ప్రతిపక్షంలో ఉన్న సర్దారు లచ్చన్న గారు చిన్న నాయకుడు కాదు. రాష్ట్ర స్థాయి నాయకుడు. అట్లాగే సుందరయ్య గారు. రాజేశ్వరరావుగారు కూడా వారు ముఖ్య మంత్రి గారితో మాట్లాడి రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి కావాలో చర్చించి దానిని జరిపించాలంటే ముఖ్య మంత్రి గారు కాదంటారా? ప్రజాస్వామ్యంలో జరగనిది ఏమి ఉంది? అట్లా కాక లేనివి సృష్టించి శాసన సభలో మాట్లాడితే ప్రెస్సులో వస్తుంది అనుకుంటే—"That may give popularity for a person, but that is bad for the Nation." అనేది గుర్తించాలని కోరుతున్నాను. పోలీసు స్టేషన్లలో జనాభా బేసిస్ మీద స్ట్రెంత్ లేదు. ఈ మధ్యనే

ముఖ్య మంత్రి గారు మిగతా రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా ఐదు కోట్ల రూపాయిల ఖర్చుతో పోలీసు వారికి జీతాలు పెంచారు. చాలా సంతోషించవలసిన విషయం. పోలీసు స్టేషన్లలో జనాభా బేసిస్ మీద శాంతి భద్రతలు మెయింటేన్ చేయడానికి సిబ్బంది లేదు. కేసు ఐన తరువాత ఒక రోజు తరువాత ఇన్వెస్టిగేషన్ ప్రారంభిస్తే ఏట్మాస్ఫియర్ అంతా మారిపోతుంది. పోలీసులు కొన్ని సందర్భాలలో హరాష్ చేయడం లేదని నేను చెప్పడం లేదు. నా మీద ఇష్టం లేకపోతే డి.ఎస్.పి, కాని ఇనస్పెక్టరు కాని ఏవో నాలుగు సెక్షన్ల క్రింద ముద్దాయిని చేసి ప్రాసిక్యూట్ చేయడానికి ఇప్పుడు అవకాశం ఉంది. అందుకే డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కావాలి. ఇది వరకు కూడా చెప్పడం జరిగింది. అసలు ఫాక్టు ఏమిటి, మెటీరియల్ ఉందా, కేసు పైలు చేయవచ్చునా అనేది చూసి ప్రాసిక్యూషన్స్ నిర్ణయం చేసే డైరక్టరేట్ ఉంటే వారికి అధికారం ఇచ్చిననాడు పోలీసుల హరాస్మెంటు ఉండదని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

11-50 a.m. شری سلطان صلاح الدین اویسی ( چارمینار ) :— جناب اسپیکرصاحب - امن و قانون کی صورتحال بر اس وقت اسمبلی میں جو بحث ہو رہی ھے میں اس تعلق سے یہ کہونگا کہ آج بورے ھندوستان کی امن و قانون کی صورتحال پر غور کریں تو معلوم ھوگا کہ یہ صورت حال انتہائی خراب ھو چکی ھے- علی گڑھ ، جمشید پور اور بنگال کے ناڈیا علاقہ میں جو فسادات ھوئے ان کو بڑھنے کے بعد ایسا معلوم ھوتا ھیکہ ھندوستان کے عوام تعلیم یافتہ اور کلچرڈ نہیں ھیں کہ جہاں انسان انسانوں کو قتل کر رھے ھیں - علی گڑھ میں فسادات کا جو سلسلہ ھے اس کو دیکھنے سے ایسا معلوم ھوتا ھیکہ جس طرح ھمارے پاس جاگیردار جانور کا شکار کیا کرتے تھے اسی طرح علی گڑھ اور جمشید بور میں انسانوں کو ھلاک کیا جارھا ھے - ایک طرف سی آر پی بغاوت کر رھی ھے اور اس کو روکنے کے لئے فوج بلائی جا رھی ھے- آخر ھمارا ملک کدھر جا رھا ھے معلوم نہیں - دونوں ایک دوسرے بر فائرنگ کر رھے ھیں - اگر یہ معاملہ بڑھتا ھی رھا تو معلوم نہیں یہ کہاں بر رکے گا - آج فوج نے سی آر پی کے ھتیار چھین کر ان پر گولی چلائی کل ممکن ھو اس کا الٹا حال ھو جائے - معلوم نہیں کہ ملک کا کیا حال ھونیوالا ھے- خدا کا شکر ھے کہ جنوب میں حالت اتنی خراب نہیں ھوئی - یہاں پر حالات اتنے خراب نہیں ھوئے لیکن ھمیں ھر حال میں غفلت نہیں کرنی چاھئے - اور صورت حال بر گہری نظر اور مضبوط گرفت رکھنا چاھئے - یہ بڑے افسوس کی بات ھیکہ اس وقت جبکہ ایوان میں امن و قانون کی صورت حال پر بحث ھو رھی ھے ھوم منسٹر صاحب ھی یہاں موجود نہیں ھیں - چیف منسٹر صاحب موجود ھیں لیکن ھوم منسٹر کو بھی موجود رھنا چاھئے - آخر وہ بھی تو ذمہ دار منسٹر ھیں - مگر ھم کیا کہہ سکتے ھیں - میں جب باھر سے آ رھا تھا نو گنے کا یہ ریکارڈ لگ رھا تھا -

" چپ ھوں تو کلیجہ جلتا ھے بولوں تو تیری رسوائی ھے "

ھوم منسٹر صاحب کی غیر موجودگی کے تعلق سے اتنا ھی کہنا کافی ھے۔ لیکن میں یہ چاھوں گا کہ موجودہ صورتحال بر ھم کو سخت گرفت رکھنے کی ضرورت ھے۔ خصوصاً شہر حیدرآباد میں مضبوط گرفت اور گہری نظر رکھنے کی ضرورت ھے۔ اس کے علاوہ میں یہ بھی کہوں گا کہ سبزی منڈی کا علاقہ ایک ایسا علاقہ ھے جہاں فسادات ھوا کرتے ھیں اس لئے ضرورت اس بات کی ھیکہ وھاں اچھے پولیس کے عہدہداروں کو رکھنا چاھئے۔ بعض آفیسر نادان دوستوں کی طرح کام کرتے ھیں جسکی وجہ سے حالات بگڑ جاتے ھیں۔ اس لئے ایسے مقامات پر ایسے اچھے عہدہداروں کو رکھنا چاھئے جنکی کار کردگی سے عوام خوش ھوں۔ تب ھی صورتحال قابو میں رہ سکتی ھے۔ حال ھی میں سبزی منڈی میں ایک واقعہ ھوا ایک ضعیف آدمی احمد حسین جو وھاں کی مسجد کے موذن تھے اور مسجد میں پڑے رھتے تھے اور جنکی عمر تقریباً ۷۰ سال کی تھی انہیں چھرا مار کر قتل کر دیا گیا ۔ اس بے چارے ضعیف آدمی سے بھلا کیا غلطی سرزد ھو سکتی تھی جسے قتل کردیا گیا ۔ اسی طرح لودھے واڑی میں موسی باؤلی میں بھی زنا بالجبر کا کیس کیا گیا ۔ ھم کو چاھئے ان واقعات کرنے والوں پر سخت گرفت رکھیں۔ تھوڑے دن پہلے تعلقہ بھونگیر ضلع نلگنڈہ کے ایک علاقہ میں کچھ سیاسی جھگڑا تھا ۔ ایک مکان میں ایک عورت کے چار نوجوان بیٹے رھتے تھے ان میں سے دو کو تو مار ڈالا گیا اور دو کو پولیس کی جانب سے پکڑ لیا گیا کہ یہ نکسلائٹ ھیں۔ آپ غور فرما سکتے ھیں کہ اس عورت کا کیا حال ھوا ھوگا جس کے دو بیٹوں کو تو مار ڈالا اور دو بیٹوں کو نکسلائٹ ھے کہہ کر پکڑ کر لے جایا گیا ۔ ایسی صورتحال پر ھم کو واقعی غور کرنا چاھئے۔ حیدر آباد میں کچھ دنوں پہلے ( مجھے صحیح تاریخ تو یاد نہیں ) ایک عجیب غریب صورت حال پیدا ھو گئی تھی ۔ شہر کے قریب آر۔ ایس ۔ ایس کا کیمپ قائم کیا گیا تھا جسکی وجہ سے ایک بڑا ھنگامہ رونما ھوتے ھوتے رہ گیا ۔ آخر لاٹھی اور تلوار لیکر پھرنے کی کیوں اجازت دیگئی میں چاھونگا کہ ان چیزوں پر امتناع عائد کیا جائے ۔ ورنہ اس کے رد عمل کے طور پر دوسری طرف سے بھی لاٹھی اور تلوار لیکر پھرنے کی کوشش کی جاسکتی اور جائیگی اور پھر ایک بڑا ھنگامہ ھو جائیگا ۔ میں چاھوں گا کہ ان تمام چیزوں پر امتناع عائد کیا جائے ۔ اس کے ساتھ ساتھ میں ایک اور چیز آپ کے سامنے رکھوں گا کہ کچھ عرصہ پہلے سعید بن علی پہلوان کا قتل ھوا اس کے تعلق سے اب تک کیا کارروائی کی گئی معلوم نہیں ۔ اس تعلق سے تمام چیزیں ھمارے سامنے آنی چاھئے ۔

اسکے بعد ایک دو چیزیں اور آپ کے سامنے رکھنا چاہتا ہوں - میں ان لوگوں کے تعلق سے کچھ کہنا نہیں چاہتا جو یہاں پر موجود نہیں لیکن یہ کہہ سکتا ہوں، کہ بعض ایم ایل ایز اس امر سے واقف ہیں - شمس آباد میں گانجہ پکڑا جاتا ہے لیکن خاطیوں کو چھڑالیا جاتا ہے حالانکہ متعلقہ عہدہ دار چھوڑنے سے انکار کرتا ہے لیکن کسی نہ کسی طرح خاطیوں کو چھڑا لیا جاتا ہے - میں چاہوں گا کہ اس عہدہ دار کو یا تو معطل کیا جائے یا اسکا تبادلہ دوسرے مقام پر کردیا جائے - ایسے واقعات تو نظام کے دور میں بھی نہیں ہوئے - گانجہ پکڑا جاتا ہے - صندل کی لکڑی پکڑی جاتی ہے لیکن ان لوگوں کو چھڑا لیا جاتا ہے - سوال یہ ہیکہ ایسے عہدہ داروں کو کیوں رکھا جاتا ہے - میں چاہونگا ان واقعات کی تحقیقات کرائی جائے -

میں آپ کا مشکور ہوں کہ آپ نے مجھے وقت دیا -

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు) :—అధ్యక్షా, శాంతిభద్రతల గురించి ముఖ్యమంత్రిగారు చేసిన ప్రతిపాదన, దానిపైన ఓంకార్‌గారు చేసిన అభిభాషణ చూసిన తరువాత నేనుకూడ కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వానికి తెలియచేయాలనుకొంటున్నాను. కమ్యూనిస్ట్ మార్కిస్ట్‌పార్టీ, సి.పి.యం.యల్. ఏదైనాసరే వీరంతా ఒకే పద్ధతిలో ఒకే విధానంగా వరంగల్లు జిల్లాలో ఆపరేట్ చేయడం జరుగుతోంది. అజంజాహి మిల్లును తీసుకొంటే దాని ప్రెసిడెంటు జనతాపార్టీకి చెందినవారు. జనరల్ సెక్రటరీ సి.పి.యం.కి చెందినవారు. వైస్ ప్రెసిడెంటు సి.పి.యం. ఇంకొక సెక్రటరీ సి.పి.యం.యల్.కి చెందినవారు. వీరు ముగ్గురూ కాంగ్రెస్ (ఐ) కి వ్యతిరేకంగా పోట్లాడి ఆ మిల్లు యూనియన్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నో సంఘటనలు. నరసంపేటలో శాంతిభద్రతలు వున్నవా అనేదిఒక హౌస్ కమిటీని వేసి విచారణ చేయండి. ఛాలెంజి చేస్తున్నాను. దర్యాప్తు చేయించండి. అక్కడ ఏమి జరుగుతున్నదో తెలుస్తుంది. ఓంకార్ గారు చెప్పింది రాజ్యం. చెన్నారెడ్డిగారి ప్రభుత్వం అక్కడ రాజ్యము చేయడం లేదు. ఓంకార్ గారి రాజ్యం జరుగుతోంది. లారీలలో మనుష్యులను వేసుకొని వారికి వ్యతిరేకంగ వున్న ఊళ్ళమీద దండయాత్ర చేసుకొంటూ మా మాట వింటారా లేదా వారివెంటపడ్డం జరుగుతోంది. ట్రాక్టర్స్, లారీల నంబర్లు చెప్పడానికి సిద్ధముగా వున్నాను. చేతులు నరికి, కాళ్ళు నరికి సర్పంచ్‌ను హత్య చేశారు. అయినా కాంగ్రెసు ప్రభుత్వము ఊరుకొన్నదని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్—ఇంటరప్షన్)

12-00 noon బాంబులు మేము తయారుచేస్తున్నామని చెప్పారు. హౌస్ కమిటీ వేయండి. వరంగల్లులో జరిగిన హత్యలు, ఆ చుట్టుప్రక్కల జరిగిన హత్యలపై పోలీసు అధికారులు చార్జి పెడతామని అంటే ఓంకార్ గారు వెళ్ళి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. నేను ఎసంబ్లీలో కాల్ ఎటెన్షన్ నోటీసు ఇస్తానని వారిని బెదిరిస్తున్నారు. వరంగల్లు ఎస్. పి. గారిని జిల్లా రెవ్యూ కమిటీకి—

శ్రీ ఎం. ఓంకార్ :—16 హత్యలు జరిగినా ఎస్. పి. ని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :—బాంబులు తయారుచేసింది మేమా? మద్దినాల బ్యాంకును దోపిడి చేసివారు ఎవరు? కాంగ్రెసువారు బాంబులు తయారు చేస్తే వారి పేర్లు చెప్పండి. చెన్నారెడ్డిగారి హయాంలో ఏదైనా కొద్దిగా జరిగినా గొప్పగా చెప్పుతున్నారు. అక్కడ జ్యోతిబసుగారు పి. డి. యాక్టు సరైనది కాదని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు సక్రమంగా వున్నాయని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఓంకార్—ఇంటరప్షన్)

ఓంకార్ గారూ, మీరు మాట్లాడినప్పుడు నేను మెదలకుండా కూర్చున్నాను. నేను మాట్లాడుతున్నప్పుడు మీరు మధ్యలో మాట్లాడకండి. నర్సంపేటలో, ములుగులో హైర్ చేస్తున్నారంటే ఎవరు చేస్తున్నారు? మార్కిస్టులు చేయవచ్చుకాని కాంగ్రెసు ఐ వారు మాత్రం కాదని మనవిచేస్తున్నాను. నర్సంపేటలో జరుగుతున్న దౌర్జన్యాలను ముఖ్యమంత్రిగారు అణచటానికి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ మధ్య వరంగల్లు శాసనసభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రిగారికి చెప్పాం. బేదరాజుపల్లిలో భానుచందురు అనే ఒక లంబాడీని చంపారు. అతనికి ప్రభుత్వము ఇచ్చిన రెండెకరాల పొలం వుంది. అతను భూస్వామి కాదు. సి. పి. ఎం., సి. పి. యం. (ఎల్) వారే ఇవన్నీ చేస్తున్నారు. వారే బాంబులు తయారు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వాటిని అరికట్టాలి.

(శ్రీ ఎం. ఓంకార్—ఇంటరప్షన్)

ఓంకార్‌గారూ, మీరు మంత్రిని తిట్టారు, ప్రభుత్వాన్ని తిట్టారు. ఎంతో మందిని తిట్టారు. మీరు ఏమి చెప్పినా మేము ఊరుకొన్నాము. అధ్యక్షా, వరంగల్లులో వారు చేస్తున్న అరాచకాలను, దౌర్జన్యాలను ముఖ్యమంత్రిగారు అణచటానికి చర్యలు తీసికోవాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— అధ్యక్షా, రాష్ట్రింలోని శాంతి భద్రతల పరిస్థితిపై ఇవ్వబడిన సమాచారంకాని, దానిపై కొనసాగే చర్చలుకాని, చర్చలలో మనం అనుసరించవలసిన వైఖరికాని తిరిగి ఈ రాష్ట్రింలో శాంతి భద్రతలు కాపాడ బడటానికి, శాంతిని ప్రోత్సహించటానికి, శాంతిభద్రతలను భగ్నంచేసే శక్తులను బలహీన పర్చటానికి, నిరుత్సాహపరచటానికి ఉపయోగ పడుతుందని ఆశించటం సహజం. కాని శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి గారు ఇచ్చిన నోటు పూర్తి ఆశాభంగాన్ని కలిగిస్తున్నది. శాంతిభద్రతలకు సంబంధించి ఆరు మాసాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి రిపోర్టు తయారుచేసేటప్పుడు రాష్ట్రింలో ఎన్ని మర్డర్లు జరిగాయో, ఎన్ని రేప్ కేసులు జరిగాయో ఆ అంకెలు ఇస్తారు. ఆ అంకెలపై ఆధారపడి క్రితం సంవత్సరము కంటే ఈ సంవత్సరము తక్కువగా జరిగాయని చిన్న బెరామీటర్‌తో కొలిచి నిర్ణయానికి రావటం న్యాయంకాదు. చెన్నారెడ్డి

గారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతినటం ప్రారంభమైనదని నేను అనటంలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ సంఘంలో వివిధ వర్గాలమధ్య వస్తున్న టెన్షన్, రాజకీయ కక్షలు ప్రోత్సహించటానికి ప్రకోపింపచేసే శక్తులు మన దేశములో వున్నాయి. వాటిని పోషించటం, కాపాడటం జరుగుతున్నది. వాటిని తగ్గించటానికి, బలహీనపరచటానికి, ప్రజలలో సమైక్యత కొరకు, ప్రజాస్వామ్యం కొరకు, సంఘ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకముగా ప్రజలను సమీకరించే ప్రయత్నం మొదటిగా రాజకీయపార్టీలు చేయాలి. అందులో అన్నిటికన్నా ఎక్కువ బాధ్యత అధికార పార్టీపై వుంటుంది. మార్క్సిస్టు పార్టీపైన కూడా వుందని చెప్పటానికి నేను వెనుకంజవేయను. అధికార పార్టీ ఆ శక్తులను అణచటానికి చర్యలు తీసికోవటం లేదు. ముఖ్యమంత్రి గారి రిపోర్టు చూస్తే ఎక్స్ట్రీమిస్టుపై ఒక చాప్టర్, కమ్యూనల్ ఫోర్సెస్‌పై ఒక చాప్టర్, స్టూడెంట్స్‌పై ఒక చాప్టర్, ఇండస్ట్రియల్ రిలేషన్స్‌పై ఒక చాప్టర్ ఇలా వుంది కాని నిర్మాణాత్మకంగా లేదు భూసంస్కరణ చట్టాన్ని అమలు జరపకపోవటం వల్ల, 20, 30 సంవత్సరాల నుండి ఇండ్ల స్థలాలు రాకపోవటము వల్ల హరిజనులు ఐక్యంగా కలిసి భూములను ఆక్రమించుకొంటువుంటే పెత్తందార్లు, భూస్వాములు వారిని అణచివేస్తుంటే పోలీసులు ఎవరికి సహాయ పడుతున్నారు? భూస్వాములకే, పెత్తందార్లకే సహాయపడుతున్నారు. హరిజనులకు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. ఇదీ ఇవాళ సాగుతున్న వ్యవహారం. ప్రభుత్వం చేపట్టవలసిన అనేక కార్యక్రమాలు చేపట్టకపోవటం వల్ల సంఘంలోని బలహీన వర్గాలు, దళిత వర్గాలు, హరిజనులు వీరంతా ఐక్యముగా పోరాడుతుంటే ఏమి జరుగుతున్నది నెల్లూరులో

12-10 p. m. ఏమి జరిగింది? భూసమస్య మీద కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ యిండియా, మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ పోరాడితే ఫైరింగు జరిగింది వచ్చే మాసములో పోరాటం జరిగితే ముఖ్యమంత్రిగారి లెక్కలలో అంకెలు పెరుగుతాయి. పెరుగుతున్నటువంటి టెన్షన్స్‌ను తగ్గించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది? గ్రామీణ ప్రాంతములో ప్రజాస్వామ్యాన్ని పునాదులపైన నిలబెట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకుందా? కేవలం నామమాత్రమైన పంచాయతీ రాజ్, లో పంచాయతీలకు, జిల్లాపరిషత్తులకు, స్థానిక పరిపాలనా యంత్రాంగంగా వుండే మునిసిపల్ కార్పొరేషన్నులో ప్రజలు తమకు యిష్టం వచ్చినవారిని ఎన్నుకోడానికి గత పది సంవత్సరాలనుండి అవకాశం లేదు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత తొందరగా చేస్తామని వాగ్దానం చేసి పోస్ట్‌పోన్ చేస్తున్నారు. ఈ విధంగా స్వార్థాన్ని సంకుచితత్వాన్ని దృష్టిలో పెట్టకొని ప్రజాస్వామ్యవాతావరణాన్ని రాకుండా చేస్తున్నంతకాలం శాంతిభద్రతలకు ప్రమాదం అనే వార్నింగు వుందని మనవి చేస్తున్నాను. కమ్యూనల్ ఫోర్సెస్‌ను తగ్గించాము. ఎక్కువ టెన్షన్స్ లేవు. కాని కమ్యూనల్ టెన్షన్స్‌కు కారకులైనటువంటి శక్తులు హిందువులలో గాని ముస్లిములలో గాని లేవా? ఆ శక్తులు పని చేయడం లేదా? వాటికి సర్వ స్వాతంత్ర్యం సంపూర్ణమైన అధికారం మీరు యివ్వడం లేదా?

ముస్లిములలోగాని హిందువులలో గాని మత ఛాందసాన్ని ప్రచారం చేసి పరస్పర మతాలు వ్యతిరేకమని, ఒకరికొకరు విరోధులు అని యీ దేశములో యీ రాష్ట్రములో ఒకరిని ఒకరు సర్వనాశనం చేసుకుంటేనే సంపూర్ణమైన హిందూ ధర్మం వస్తుందనో లేక ముస్లిం రాజ్యం వస్తుందనో చెప్పుకునే పద్ధతులపైన ఏ విధంగా అదుపులు పెట్టారు? నిర్మాణాత్మకంగా చట్టరీత్యా ఏమి చర్యలు తీసుకున్నారు? అట్లా తీసుకోవడంలో యీ ప్రభుత్వం విఫలం అయింది. అయితే హిందువులలో వున్న బుద్ధి జ్ఞానం వల్ల ముస్లిముల సాంప్రదాయ సిద్ధమైన ఐక్యత, ప్రేమవల్ల సమస్యలు రాకపోతే చెన్నారెడ్డిగారు సంతోషపడడం న్యాయం కాదు. సమస్యలు రావడానికి అవకాశాలు వున్నవి. అందుకని చైతన్యయుతమైన ప్రివెంటివ్ చర్యలు అవసరమైతే కఠినమైనటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇక రాజకీయ పార్టీల గురించి ప్రస్తావిస్తూ సి. పి. యం. ఎం. ఎల్‌కు సంబంధించిన అనేక గ్రూపుల గురించి ప్రస్తావించారు, నిజమే ఈ సందర్భంగా ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. ఈ దేశములో, యీ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అయినా కమ్యూనిస్ట్ పార్టీ అని చెప్పుకునే ఏ పార్టీ అయినా, దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా భూస్వాముల యొక్క ప్రాబల్యానికి వ్యతిరేకంగా సాంఘిక న్యాయాన్ని చేకూర్చి సుస్థిరమైనటువంటి సమగ్రమైనటువంటి ప్రయోజనాత్మకమైనటువంటి భూసంస్కరణలు వచ్చి వారికి యిండ్ల స్థలాలు వచ్చి యీ సాంఘిక దురాచారాలు పోనంతవరకు తప్పనిసరిగా యీ బీద ప్రజల తరఫున నిలబడి పోరాటాలు సాగించక తప్పదు. రంగంలో నిలబడి పేద ప్రజలను పోరాటంలోకి దించక తప్పదు. పోరాటాలు వచ్చినప్పుడు, వందల వేల మంది వూరేగింపులో వచ్చినప్పుడు ధర్నాలు, ఘెరావ్‌లు చేసినప్పుడు ప్రభుత్వం తీసుకునే వైఖరి ఏమిటి? ఇదివరకు ఒకసారి మనవి చేశాను, మళ్లీ మనవి చేస్తాను. ఈ దేశంలో, యీ రాష్ట్రం లో వున్న పోలీసు సిబ్బంది పరిస్థితి ఏమిటి? దురదృష్టవశాత్తు పోలీసు మంత్రిగారు లేరు. ముఖ్యమంత్రిగారు వున్నారు. అన్ని బాధ్యతలు చూస్తారు. పోలీసు డిపార్టుమెంటులో యీనాటికి మనం చెప్పుకోదగిన విజిబుల్ ఛేంజ్ ఏ మాత్రం లేదు. వారి ఎప్రోచ్‌లో మార్పు రాలేదు. ప్రజా సమస్యలలో తగాదాలు వచ్చి పోలీసు వారికి కేసు పోయిందంటే మొట్టమొదట ఎస్. ఐ. వద్ద మొదలు అవుతుంది. ఎస్.ఐ వద్దకు వెళ్ళి చెప్పుకునే ధనవంతుడు, బలవంతుడు భూస్వామి, వాడు చెప్పిందే న్యాయమని అంగీకరించే పద్ధతి పోలీసు డిపార్టుమెంటులో నూటికి 99 వంతులు వుంది. దానిని ఎవరైనా కాదంటారా? కాకపోతే ముఖ్యమంత్రిగారు మారువేషం వేసుకొని తమ నియోజక వర్గములోని పోలీసు స్టేషనుకు వెడితే అక్కడ వారి ప్రజలు పడుతున్న బాధలు తెలుస్తాయి, ఇది అందరి శాసనసభ్యుల అనుభవం. పోలీసు వారికి చెబుతున్నాము. కాలం మారింది, రోజులు మారాయి, భూస్వామి, బలవంతుడు, ధనవంతుడు చెప్పగానే చాటుగా వచ్చి కలుసుకొని చెప్పడముతోనే ఎస్. ఐ. లొంగిపోతున్నాడని చెప్పాము. ప్రజలను అణచి, ప్రజలను దోపిడీ చేసేవారిని భూస్వామి అంటున్నాం. భూమి ఉన్న

వాడల్లా భూస్వామి అని చెప్పడం లేదు అటువంటి శక్తులు వచ్చినప్పుడు వాటికి ధారాదత్తం అయిపోయి వారు చెప్పినటువంటి కార్యక్రమాలు చేపట్టి ఎవరిని తన్నమంటే వారిని తన్ని ఎవరిని అరెస్టు చేయమంటే వారిని అరెస్టు చేస్తారు. ఈ రాష్ట్రంలో, దేశంలో కూడ బహిరంగంగా లా అండ్ ఆర్డరును బ్రేక్ చేసి యీ సంఘములో బలమైనటువంటి సమస్యలను సృష్టించడానికి ఏదైనా ఒక ఆర్గనైజ్డ్ ఫోర్స్ వుందా అంటే అది పైను డి క్రిందివరకు సిస్టమేటిక్‌గా పని చేస్తుందా అంటే అది పోలీసు డిపార్టుమెంటు తప్ప యింకొకటి కాదు. ఆ తరువాత వస్తున్నాయి మీరు అనుకునే పార్టీల వారు ఎవరైనా వుంటే. ఇది కాదండి అని సర్కిల్ యినస్పెక్టరుకు చెబితే డి. ఎస్. పి. కి చెబితే మొట్టమొదట ఎస్. ఐ. చెప్పిందే నిజం, వేరే మేము నమ్మం అంటారు. 9, 10 మాసాలు పిటిషన్లు యిచ్చి తిరిగితే కూడ అంగీకరించేది లేదు. ఆయనకు తీరిక వుండదు. ఈ వుడెన్ హెడెడ్‌నెస్ పద్ధతి-చెక్కతో చేయబడిన మెదడు-యీ మడిల్ హెడెడ్ నెస్ యీ దేశంలో తరతరాల నుండి యీ పోలీసు డిపార్టుమెంటులో బ్యూరోక్రట్స్‌లో చొచ్చుకొని పోయింది. అది బయటకు రావడం లేదు. దానిని తొలగించకపోతే ప్రజాస్వామ్యం నడవదు. ప్రజాస్వామ్య ఎన్నికలు అంటూ ఏదో గెలుస్తున్నాం, ఓడుతున్నాం, అది ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామ్యం అంటే అది ఒక వే ఆఫ్ లైఫ్, మానవుడికి సహకరించే విధానం, తోటి అధికారులతో మాట్లాడే పద్ధతి, సమస్యలు పరిష్కరించే లక్ష్యం, యివి అన్ని కలుపుకుంటే ప్రజాస్వామ్యం వస్తుంది. మన దేశములో ప్రజాస్వామ్యం రాలేదు, ప్రజల మధ్య సభ్యత, స్నేహం వుండి పరస్పర సహకారముతో అభివృద్ధి జరిగి నిజమైనటువంటి ప్రజాస్వామ్య పునాదులు వేయడానికి యింకా వీలు లేకుండా వుంది. దానికి ప్రతిబంధకంగా వున్న సోషల్ స్ట్రక్చర్ మారడం లేదు మార్చడానికి సిద్ధంగా లేరు. చట్టాలు చేసినా అమలు పరచడం లేదు. ధైర్యం లేదు. రాజకీయ చిత్తశుద్ధి లేదు. పోలీసు యంత్రాంగం యీనాడు ధనవంతులకు, బలవంతులకు పెట్టుబడిదారులకు దాసోహం చేసే ఒక యంత్రాంగం పని చేస్తున్నది. ఎంతవరకు అయితే మౌలిక మార్పులు రావో అంతవరకు అనుకున్నది సాధించడం కష్టం. మీ కాలములో ఆ మార్పులు వస్తాయని మాకు నమ్మకం లేదు. అయితే నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. ఆ లక్ష్యం వుంటే. ఆ ప్రయత్నం వుంటే తప్పనిసరిగా యీ పరిమితులలో పోలీసు డిపార్టుమెంటులో మౌలికమైన మార్పులు తీసుకురావచ్చు. దానివల్ల శాంతి భద్రతలు బాగుపడవచ్చు. ఈనాడున్న పరిస్థితులలో వుదాహరణలు చెప్పాలంటే నక్సలైటు పేరిట, మార్క్సిస్టు పేరిట, కమ్యూనిస్టు పేరిట ఎన్ని సంఘటనలు చెప్పినా సామాన్యంగా వుండేవి మామూలు కారణాలు. ఎక్కడి నుండి స్టార్టు అవుతాయి? ఒక మంచినీటి బావి వద్ద ప్రారంభం అవుతుంది, భూమి దున్నుకునే గట్టు వద్ద ప్రారంభం అవుతుంది. రైతు తహసిల్దారు వద్దకు వెళ్ళి నా గట్టు నాకు చూపించండి అంటాడు తహసిల్దారు మొట్టమొదట సర్వేయర్నును పంపిస్తాడు. నా అనుభవములో చెబుతున్నాను. 100కి 98 మంది సర్వేయర్లు ఏమి చేస్తారు? అక్కడికి వెళ్ళి వాడి రాయి వీడికి వీడి గట్టు వాడికి చూపించి

వస్తాడు. తరువాత వాడు వీడు దున్నుకుంటారు. కాని యీ సర్వేయరు పెట్టిన మెలికవల్ల వాడి భూమి వీడు, వీడి భూమి వాడు దున్నుతాడు. పోలీసువాడు వాలుతాడు. సమస్య ఎక్కడ తీరుతుంది? భూ సమస్య మీద గృహ సమస్య మీద తలకాయలు పగలగొట్టుకుంటారు. ఇలా తలకాయలు పగులకొట్టుకోడానికి గృహదహనాలు, మానభంగాలు, సాంఘిక దురాచారాలు జరగడానికి వెనకాల వున్నటువంటి సాంఘిక సమస్యలు ఏమిటి? వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఆ చర్యల్లో మేము సహకరించకపోతే చెప్పండి. మార్కిస్టులు గాని కమ్యూనిస్టులుగాని సహకరించకపోతే చెప్పండి. కేవలం రక్తం పైననే విశ్వాసం వుంది. తలకాయలు తీయడమే మా సిద్ధాంతము అనే పార్టీలను బహిరంగంగా ఖండించి ప్రజాస్వామ్య బలంతో వారిని ఓడించడానికి మేము వెనుదీయడం లేదు. కాని చికిత్స చేయవలసిన డాక్టరుకు రోగిని పరీక్ష చేసే శక్తి లేకపోతే కష్టం. పాపం చెన్నారెడ్డిగారు మెడికల్ డాక్టరు. పొలిటికల్ డాక్టరుగా రోగ పరిస్థితి తెలియడం లేదు. నిజంగా రోగ పరీక్ష చేస్తే యీనాడు నోటులో చెప్పిన స్వల్పమైనటువంటి పై పైన వున్న పరిస్థితులు లేవు. మీ పైన గురుతరమైనటువంటి బాధ్యత వుంది. మీరు ప్రతిపక్ష పార్టీలను యింకా ఎక్కువ విశ్వాసముతో, బాధ్యతతో నిత్యకార్యక్రమాల్లో సహకారము తీసుకొని ముందుకు పోవలసిన శక్తి సామర్థ్యము, ధైర్యము ఉండాలి. మీ పోలీసు డిపార్టుమెంటు సహకరించాలి దానికి సహకరించే శక్తి లేదు. వారిలో వుడెన్ హెడెడ్ నెస్, మడిల్ హెడెడ్ నెస్ వుంది. దానిని మీరు ప్రోత్సహిస్తున్నారు. దానిని తొలగించకపోవడంవల్ల కాపాడడంవల్ల యీవిధానం సాగుతూ వుంది మా సమస్యలు పరిష్కారం కావు ఆఖరుకు మళ్లీ ఒకసారి ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రములో లా అండ్ ఆర్డరు సమస్యలు పరిష్కారం కావాలంటే జిల్లా తాలూకా, స్థాయిలో ఎక్కడైతే ప్రధానమైనటువంటి హింసకు సంబంధించిన, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన. సాంఘిక దురాచారాలకు సంబంధించిన సమస్యలు వుత్పన్నం అవుతాయో అక్కడ అన్ని పార్టీలను విశ్వాసములోకి తీసుకొని కలెక్టరు అవసరమైన చోట్ల మంత్రులు యింకా అవసరమైతే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోని, అఖిలపక్ష సమావేశాలు వేసి కారణాలు చర్చించి పరిశీలించి నేరం చేసిన వారిపైన కఠిన చర్య తీసుకొవడానికి ముందుకుపోతే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిజంగా ధైర్యంగా సాహసంతో ఒక మౌలిక మార్పు తీసుకువచ్చిందని చెప్పగలుగుతాముగాని పై పైన ఏవో ముచ్చట్లు చెబితే లాభం లేదు ఈనాడు ఎవరెవరు శాంతిభద్రతలు భగ్నం చేయడానికి కారకులు అని చర్చ వస్తే యీ చర్చ యింకా శాంతిభద్రతల భగ్నం కొరకు వుపయోగపడుతుంది తప్ప శాంతిభద్రతల పరిరక్షణకు వుపయోగపడే పద్ధతిలో రిపోర్టు లేదని చర్చ కూడ సాగడం కష్టమని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—అధ్యక్షా, సుమారు 4 మాసాల క్రితం
నరసంపేట లోపల నరిసిరెడ్డి అనే ఒక సర్పంచిని చంపినప్పుడు అచ్చటి ప్రజలు, 12-20 p m
మా కాంగ్రెసు కార్యకర్తలు ఒక సామభూతి సభను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు మేమంతా వెళ్ళడం జరిగింది. ఆ విషయాన్ని శ్రీ సమ్మయ్య గారు ప్రస్తావించారు.

Sri S. Jaipal Reddy :—Point of order. Being a Minister, is he entitled to speak ?

Sri T. Hayagrivachari :—I am also a Member. I am participating in the debate.

Mr. Deputy Speaker :—Why not. No point of order is involved here.

Sri S Jaipal Reddy :– He is a part of the Government and he represents the whole Government though he is an individual Minister.

Mr Deputy Speaker :—Do you think he is not entitled to speak as a Minister.

శ్రీ టి హయగ్రీవాచారి - నేనుడిబేట్‌లో పార్టిసిపేట్ చేస్తున్నాను. అయితే ఆ సమావేశంలో అతనిని ఏ విధంగా చంపింది చెప్పారు. అతన్ని చాలా ఘోరంగా చంపారు. అక్కడున్న ఒక బీదవాడిని కూడా చేతులు, కాళ్లు విరగగొట్టారని మార్క్సిస్టు పార్టీవారు ఓంకార్ గారి సలహా సంప్రదింపులతో చేసారని అక్కడ చెప్పారు అది ఓంకారుగారు చేశారో లేదో నేను చెప్పదలచుకోలేదు. అది పోలీసువారు చూసుకుంటారు. మార్క్సిస్టువారు అతనిని చంపడమే కాకుండా నా కాళ్ళు చేతులు విరగగొట్టారు, నేను బ్రతకాలని అనుకున్నప్పుడు, మేము చాలా మంది గ్రామాలలోకిపోలేకపోతున్నామనిచెప్పినప్పుడు మేము ఏమిచేయాలి. అయ్యా, మీరుఇక్కడే ఉండాలి, మేము ఇక్కడేఉండిపోతామని వారు అన్నారు అప్పుడునేను ఏమిచెప్పాను? మీరు ధైర్యంగా ఉండాలి, మీరుఆత్మరక్షణ చేసుకోవాలి, మీరు మీ గ్రామాలకు వెళ్లి మీ ఆత్మరక్షణ చేసుకోండని చెప్పడం తప్పా? బహుశా ఎవరూ కాదని అంటారనుకుంటాను. నరసంపేట ప్రాంతంలో 3, 4 సంవత్సరాలవరకు ఎవరూ తిరగకుండా ఓంకార్ గారు విచ్చలవిడిగా విహారం చేశారు అక్కడ దౌర్జన్యం జరిగిపోతూ ఉంటే అడవులు కొట్టుకొనిపోతూ ఉంటే ఎవరూ చూసే దిక్కులేకపోతే ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఆత్మరక్షణ చేసుకోమని చెబితే, ప్రభుత్వం ఆస్థిని కాపాడమని చెబితే తప్పేమీ లేదని అనుకొంటున్నాను. తరువాత నేను, రామస్వామిగారు, డి.ఐ.జి నారాయణరావు గారు ఓంకారుగారిని చంపుటకు కుట్రపన్నుతున్నామని కరపత్రాలు పంచడం, స్టేట్‌మెంట్సు చేయడం చాలా విచారకరం. అనుభవంగల ఒక శాసన సభ్యుడు ఇంత నిరాధారంగా, బాధ్యతారహితంగా స్టేట్‌మెంట్సు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమంటారా? ఏమి చర్యలు తీసుకోవాలి చెప్పండి. ట్రాక్టరుమీద వరంగల్ తాలూకా లోని దిపిశగూడెం గ్రామమునకు మనుషులను తీసుకొనిపోయి అక్కడ దౌర్జన్యం చేయడం జరిగింది. అక్కడ తాడిచెట్లు కొట్టివేయడం జరిగింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు మంత్రిగారు ప్రభుత్వములో అంతర్భాగం. ఆయన గవర్నమెంటుకు రిప్రజెంటు చేస్తున్నారు అటువంటి వ్యక్తి ఒక సభ్యుడు ఇలాగ లారీ లో ప్రజలను తీసుకొని వెళ్ళి దౌర్జన్యం చేశాడని చెప్పడం ఎంతవరకు భావ్యం. దానికి పోలీసు డిపార్టుమెంటు లోను, కోర్టులోను డాక్యుమెంటరీ ఎవిడెన్సు లేకుండా మంత్రిగారు ఆ విధంగా చెప్పడం ఎంతవరకు భావ్యం.

Mr Deputy Speaker: No point of order is involved here.

Sri S Jaipal Reddy: He is a part of the Government and he represents the whole Government though he is an individual Minister

Mr. Deputy Speaker— Do you think he is not entitled to speak as a minister.

Sri S. Jaipal Reddy :-No minister who represents the Government can make an allegation without reference to some documentary evidence.

Mr Deputy Speaker :-Mr Omkar perhaps has not made allegations against him as a Minister. As Mr Hayagrivachari he has every right to clarify. There are so many instances wherein even in Parliament..

Sri S. Jaipal Reddy :-No. If the Minister confines himself to clarifications he is certainly entitled to do so. But in the process of offering clarifications, he was also launching a fresh offensive on Mr. Omkar. Unless..

Mr. Deputy Speaker There is no offensive

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి – ఓంకార్ గారు ఆ ప్రాంతములో విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నారు, లారీలలో ప్రజలను తీసుకొని వెళ్ళి గుండాయిజం చేయించారని పోలీసుల దగ్గర, కోర్టులలో డాక్యుమెంటరి ఎవిడెన్సు లేనప్పుడు ఒక మంత్రిగారు అనడం భావ్యమా ?

Mr. Deputy Speaker:— Here there is no such

శ్రీ ఎం. ఓంకార్ :—తరువాత నేను దానిని క్లారిఫై చేయుటకు అవకాశం ఇవ్వాలి.

Sri S. Alwar Das:— A point of order should relate to the interpretation of the Rules of this House or the provisions of the Constitution relating to this House. Under what rule he has raised the point of order except to disturb the gentleman who speaks. You should rule it out of order and should not allow anybody to disturb.

Mr. Deputy Speaker:— I have already given my ruling that there is no point of order

Sri S. Jaipal Reddy:— Cabinet in a Parliamentary system is governed by the principle of collective responsibility. He is a part of the Government and a spokesman of the Government making reference to things which are not founded in any record.

Sri M. Venkaia Naidu :—Either he must be launching the offensive or expressing his inability.

శ్రీ టి. హయగ్రీవాచారి:—ఇవన్నీ నేను చెప్పవలసిన అవసరము లేదు. నేను పార్ట్ అండ్ పార్శిల్ ఆఫ్ ది గవర్నమెంటు ముఖ్యమంత్రి గారు ఉన్నారు, వారు చెబుతారు. కాని మాటిమాటికి ఎలిగేషన్సు చేస్తూ కరపత్రాలు పంచి పెడుతూ, స్టేట్ మెంట్సు చేస్తూ ఉంటే—మేము జరిగినది హౌసులో చెప్పకపోతే —నిజంగా మార్క్సిస్టు పార్టీవారి పైన అన్యాయము జరుగుతున్నదని పత్రికవాల వారు అనుకోవచ్చు. నేను జరిగిన విషయాలు కొన్ని అయినా హౌసుకు చెప్పాలని మనవిచేస్తున్నాను. మేము చర్యలు తీసుకోలేమని కాదు, మాకు

శక్తి లేదని కాదు. నేను మా శక్తిని రుజువు చేసుకోవడం. పోలీసు బలగాన్ని ఉపయోగించడం అనే సమస్య కాదు. ఇక్కడ చర్చ వచ్చినప్పుడు ఆ చర్చలో యదార్థమైన విషయాలు కప్పిపుచ్చి కొన్ని అబద్ధాలు చెబుతున్నారు. అందులో నామీద ఎలిగేషన్సు చేస్తున్నారు. నా పేరు ఇక్కడ నాలుగుసార్లు తీసుకొని వచ్చారు. అందువల్ల నేను చెప్పవలసి వచ్చింది. నాకు అచ్చటి ప్రజలను ఆత్మ రక్షణ చేసుకోమని చెప్పడము తప్పుకాదని మనవిచేస్తున్నాను. నరసంపేట ప్రాంతములో ఎంతో భీభత్సం జరిగింది. అటువంటిచోట మేము నాలుగుసార్లు సమావేశము చేసుకోవడం జరిగింది. అప్పటినుంచి వారికి భయం తగ్గింది. ఇచ్చట ఓంకార్ గారి మీద బాంబులు పడ్డాయని కల్పించి ఆత్మరక్షణ కావాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రజాస్వామ్యవాది కనుక ఆయనకు ఒక గన్ మాన్‌ను ఇచ్చారు. ఈనాడు నేను మంత్రిని గనుక నాకు గన్‌మాన్‌ను ఇచ్చారు. లేకపోతే ఒక గన్‌మాన్‌ను పట్టుకొని పోవలసిన దుర్గతి మాకు లేదు. మేము ప్రజాస్వామ్య పోరాటాలలో పాల్గొన్నాము మేము గన్‌మాన్‌ను పెట్టుకొని పోయే పిరికి వాళ్ళం కాము. ఎవరికయితే ఆయుధాలమీద విశ్వాసం ఉందో వారికి ఆయుధాలు లేకపోతే కష్టం అవుతుంది. మేము ప్రజాస్వామ్యవాదులం, గాంధేయ వాదులం. ముఖ్యమంత్రిగారు గాంధేయవాది కనుక ప్రతివారికీ రక్షణ ఇవ్వాలని ఓంకార్ గారికి ఒక గన్‌మాన్‌ను ఇచ్చారు. నిన్న రాత్రి అజంజాహి మిల్లులో ఒక వర్కరు పడుకొని ఉంటే మార్క్సిస్టు కార్యకర్తలు అతనిని చంపారని అంటున్నారు. ఎంక్వయిరీ జరుగుతున్నది. నేను ఎలిగేషను పెట్టడం కాదు, జరిగిన మాట వాస్తవం. అదే విధంగా ఎన్నో మర్డర్సు జరుగుతున్నాయి. పోలీసువారి దగ్గరకు మార్క్సిస్టు పార్టీ వారు పోయి బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం జరుగుతున్నది. వారికి బెదిరించి పని చేయించుకోవడం అలవాటు అయిపోయింది. పోలీసు సబ్ ఇనస్పెక్టరు దగ్గరకు పోయి, నీవు మొన్న లంచం తీసుకున్నావు కనుక నిన్ను అరెస్టు చేయిస్తాము, లేకపోతే అసెంబ్లీలో నీ గురించి మాట్లాడతాను అనిచెప్పి వారిని భయపెడుతున్నారు. ఇతర రాష్ట్రాలకన్నా ఇక్కడ లా అండ్ ఆర్డరు పరిస్థితి బాగుందని చెప్పడం గొప్పకాదు, యదార్థమైన విషయం. లా అండ్ ఆర్డరును మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. మేము గొప్పతనం చెప్పడం కాదు. మేము ప్రభుత్వ పక్షాన ఇంటర్‌ఫియర్ కావడం, కాని తప్పుడు పనులు చెప్పడం కాని చేయడం లేదు. అదీ తీయించాలి అంటే. ఈవేళ బయటపెట్టి - వీరిదగ్గరకు పోయి లంచాలు.
12-30 p.m. కూడా ఇస్తున్నవారు ఉన్నారు. నక్సలైట్లు మార్క్సిస్టుల దగ్గరికి పోయి లంచాలు కూడా ఇచ్చి వారి కార్యక్రమాలు, వారి పనులు తీసుకొని వారిపైన ఎలిగేషన్సు పెట్టడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఈ రోజు అరాచక కార్యక్రమాలు చేస్తున్నారు. రెచ్చగొట్టడం, అరాచకం ప్రబలింపచేయడం చేస్తున్నారు. అన్ని మార్గాలలో అరాచకం కలిగించాలి అంటే అది రావడం లేదు. అక్కడక్కడ మేము సరి అయిన జాగ్రత్తలు తీసుకొని మా కార్యకర్తలు పనిచేస్తున్నారు. మా పార్టీ కార్యకర్త దగ్గరకు పోయి చెప్పుకుంటే తప్పు ఏమీ కాదు కదా. సుందరయ్యగారికి ఈ వేళ మూడు చిట్టీలు ఇచ్చారు. ఇస్తే నేను, సుందరయ్యగారిని బ్రతిమలాడుకుంటున్నాము అని అంటామా?

బాగుంటుందా ? మా పార్టీవారు కనుక మేము చెప్పుకున్నాము. అదే విధంగా నాలుగు చిట్టీలు ఇస్తే బ్రతిమలాడు కుంటున్నారు అంటే ఎట్లా ? ఓంకార్ గారు ఇట్లా మాట్లాడితే బాగాలేదు. అనుభవం గలవాడు. చాల పెద్దవాడిని అనుకుంటాడు. లీడరు తనము అంతా పోగొట్టుకొని దిగజారిపోయి మాట్లాడడం సరి అయినది కాదు ఈ వేళ నేను ముఖ్యమంత్రి గారికి చెబుతున్నాను. కాంగ్రెసు(ఐ) వారు కనుక నిజంగా చేస్తే తప్పకుండా శిక్షి చాలి. కాంగ్రెసు(ఐ) వారిని కాపాడాలని దౌర్జన్యం పెరగాలని అనుకోవడం లేదు. ఎవరైనా తప్పకుండా శిక్షించాలి. ప్రజాసామ్యవాది కనుక ఎదుటి పార్టీవారు వినాలని కొంచెం మొగ్గు చూపుతున్నారని చెప్పి కార్యకర్తలు అనుకుంటారు. అదే విధంగా చెన్నారెడ్డిగారు దౌర్జన్యం చేయిస్తున్నారు. పోలీసులు చేయిస్తున్నారు అంటున్నారు. అది ఏమీ కాదు. అందుకొరకు గౌరవ సభ్యులతో ముఖ్యంగా మార్క్సిస్టు నాయకులను హెచ్చరిస్తున్నాను. చాల జాగ్రత్తగా వారు కూడా ఒక ప్రజాస్వామ్యవాదిగా ఉండి దౌర్జన్యం మానుకోవాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి.మునుస్వామి (కోడుమూరు):—అధ్యక్షా, ఈ రోజు లా అండ్ ఆర్డరు సిట్యుయేషన్ గురించి మనం చర్చించుకుంటున్నాము. మన నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలను మన ముందు పెట్టారు. మరి ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో హరిజనుల పట్ల జరిగినటువంటి అత్యాచారాలను గురించి ఈ ఇచ్చినటువంటి పత్రములో స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. ప్రతి రోజు మీరు పేపరులో చూస్తున్నారు. హరిజనులపై జరిగిన అత్యాచారాలు. ఈ మధ్యను నేను స్పీకరు గారికి ఈ అట్రాసిటీస్ గురించి కాల్ ఎటెన్షన్ నోటీసు కూడా ఇచ్చాను కాని వారు డిస్ఎలౌ చేసి ఈ లా అండ్ ఆర్డరు క్రింద మాట్లాడేప్పుడు మీరు పాల్గొనండి అని రిప్లయి పంపించారు.

10-6-1979వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లపల్లి అనే గ్రామంలో హరిజన బాలయ్యను ఆ గ్రామానికి చెందిన ఒకతను తన భార్య చనిపోవడానికి శ్రీ బాలయ్యే కారణం అని ఆయనను ఇంటికి పిలిపించి కంబానికి కట్టివేసి పళ్లు ఊడబెరికాడు. కాని పోలీసు వారు ఎంక్వయిరీ జరిపిన తరువాత బాలయ్య నేరస్థుడు కాడు. ఇతడు విచ్‌క్రాఫ్టు చేయలేదు అనేటటువంటి విషయం స్పష్టంగా తేలింది. అతని భార్య చనిపోవడానికి కారణం స్నేక్‌బైట్ అనే విషయం వారు స్పష్టంగా చెప్పారు. ఇంత దారుణం అయిన సంఘటన జరిగితే అక్కడ ఎవరిని శిక్షించారు, ఎవరిని ఏమి చేశారు అనేటటువంటి విషయం ఎక్కడా తెల్పలేదు. అంతేకాదు బాలయ్య మదర్‌ను కూడా ఈ విధంగానే శిక్షించారు. అక్కడ. మరి మనమేమో చెప్పుకుంటున్నాము. హరిజనులకు అది చేస్తాము, ఇది చేస్తాము రక్షిస్తాము, పోషిస్తాము అని. మరి ఇప్పుడు ఇటువంటి సంఘటనలు యావత్తు రాష్ట్రంలో జరుగుతూ ఉంటే మనము ఏమి చేస్తున్నామో ఒకసారి మీరు ఆలోచించుకోండి నేను గత శాసన సభలో శ్రీకాకుళము జిల్లా హరిజన హాస్టలులో ఉన్నటువంటి ఒక హరిజన అమ్మాయి పట్ల ఆ హరిజన హాస్టలు మేనేజరు, వార్డెన్ అయినటువంటి ఒక లెక్చరరు పట్ల కూడా ఒక విషయాన్ని శాసన సభలో నేను తీసుకువచ్చినాను. గౌరవ మంత్రులు సోషల్ వెల్ఫేరు మంత్రిగారు

ఎడ్యుకేషన్ మంత్రిగారు నాకు హామీ ఇచ్చి వారిని వెంటనే సస్పెండు చేస్తామని చెప్పారు. మరి ఈ రోజు వరకు సస్పెండు చేయలేదే. చేయరు. దీనిపట్ల మరి ఈ ప్రభుత్వాన్ని ఏమి అనుకోవాలి? కాకపోతే మీరు సోషల్ వెల్ఫేరు మినిష్టరు గారిని ఎడ్యుకేషన్ మినిష్టరుగారిని అడగండి ఏమి జరిగిందో? మీరు ఇటువంటి చిన్న విషయాలలోనే ఏక్షను తీసుకోకపోతే ఇంకా పెద్ద విషయాలలో ఏమి తీసుకుంటారు? వారికి మీ మీద నమ్మకాన్ని క్రియేట్ చేయండి. మీకు అధికారం ఉంది. ఇక్కడ సంఘటన గురించి మీకు అన్ని క్షుణ్ణంగా తెలిపాము. శిక్షించవలసిన వారిని శిక్షించకుండా క్షమిస్తే సరిపోతుంది అనుకుంటున్నారు. ప్రతి రోజు విపరీతంగా జరుగుతాయి. మరి రంగారెడ్డి జిల్లాలో చావలి అనే పోలీసు స్టేషనులో ఒక హరిజన అమ్మాయిని పోలీసువారే రేపు చేశారు. రేపు చేసినందుకు వారికి ఏమి ఇచ్చారు? వెయ్యి రూపాయలు ఇచ్చారు. అది బహుమానమో ఏమో మరి నాకు ఏమీ అర్థము కావడం లేదు. అటువంటి సంఘటనలు జరుగుతుంటే ఎందుకు శిక్షించరు? ఇటువంటి సంఘటనలు జరగ కూడదు అనేటటువంటి విషయం గత ఎసంబ్లీలో కూడా చెప్పాను. దీనికి కారణం ఏమిటి? లేకపోతే ఈ పోలీసు అధికారులను ఒక కమిటీగా వేసి ఇటువంటి విషయాలను ఇక మీదట జరగకుండా చూడాలని మేము కోరాము. మరి ఈ రోజుకు కూడా అట్లా జరుగుతూ ఉంటే ఇక లా అండ్ ఆర్డర్ సిట్యువేషను ఈ రాష్ట్రంలో పెరిగిందా అంటే దానికి జవాబు ఏమి చెప్పాలో మీరే చెప్పండి. పెద్దలు గౌరవ మంత్రి వర్యులు హయగ్రీవాచారి గారు అన్నారు. మొత్తం భారత దేశంలో లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ ఆంధ్ర దేశంలోనే చాల బాగుంది అని. కాని ఆ క్రెడిట్ మాత్రం ప్రభుత్వానికి పోతుంది అని అనుకోకండి. అది ప్రజలకు పోతుంది. ప్రజలు చాల మంచివారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు మంచివారు కనుకనే మిమ్మల్ని ఈ రోజు అధికారంలో పెట్టారు ఈ విషయాన్ని గురించి మీరు వచ్చే ఎలక్షన్సులో జ్ఞాపకం చేసుకోవాలి. ఇప్పుడు కూడా ఇతర రాష్ట్రాలతో పోల్చుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? లా అండ్ ఆర్డరు సిట్యువేషను మన రాష్ట్రంలో బాగా జరుగుతున్నది అని మీరు చెప్పినట్లయితే హర్షించవచ్చు. క్లీన్ ఎడ్మినిస్ట్రేషనుకి హానెస్టీ చాలా అవసరం. హానెస్టీ ఉంటే లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ బాగుంటుంది గాని హానెస్టీ లేకుండా ఈ ఎడ్మినిస్ట్రేషను జరిగితే ఇంకా లా అండ్ ఆర్డరు సిట్యువేషను వరస్టు అయిపోతుంది. వరస్టు కావడానికి కారణాలు విపరీతంగా ఇప్పుడే చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు. కాబట్టి ఈ రోజు పోలీసు డిపార్టుమెంటును కాస్త రెక్టిఫై చేయడానికి మీరు ప్రయత్నం చేయండి. మిత్రులు ఒవాసీ ఇప్పుడు మాట్లాడేప్పుడు చెప్పారు ఇక్కడ హోమ్ మినిష్టరుగారు లేరు, అందరము మాట్లాడుతున్నాము, ఆ పోలీసువారు చక్కగా పనిచేయడం లేదు అని చెప్పుతున్నామే అని. నిజమే. కన్సరన్డ్ మినిష్టరు ఇక్కడ లేరు. ముఖ్యమంత్రిగారు లా అండ్ ఆర్డరుకి సంబంధించిన వారు కావచ్చు. కాని దీనికి సంబంధించినవారు హోం మినిష్టరు. నిన్న వారిని ఒక ప్రశ్న వేసినప్పుడు రాష్ట్రంలో ఎన్ని పోలీసు స్టేషనులు ఉన్నాయి ఎన్ని మీరు తనిఖీ చేశారు అంటే ఒక అంకె చెప్పాడు. మిగతా విషయాన్ని అంతా ఏదో ఒకటి ఉన్నదని

చెప్పి వెళ్ళిపోయాడు హోం మినిష్టరుగారు ఈ రాష్ట్రంలో పర్యటించి ఎన్ని పోలీసు స్టేషనులు చూసినాడు ? ఏ జిల్లాకు పోయి పోలీసు అధికారుల మీటింగు పెట్టి ఎక్కడైనా చెప్పారా ? మీ జిల్లాలో ఎందుకు ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి దానికి కారణాలు ఏమిటి అని తెలుసుకొని రెక్టిఫై చేయడానికి ఏమైనా తీర్పు యిచ్చారా వారు ? మరి అటువంటప్పుడు లా అండ్ ఆర్డర్ ఎట్లా బాగుంటుంది ? మరి మా జిల్లాలో విపరీతంగా ఖూనీలు జరుగుతున్నాయి రాంగ్ లసీమలో జనరల్‌గా తీసుకుంటే బస్సులో పోతుంటేకూడా క్రిందకు దింపి తలకాయ నరికివేస్తున్నారు. అందువల్ల మీకు పోలీసుఅధికారులతోనే వేయండి. ఒక కమిటీ వేయండి. ఇటువంటి సిట్యుయేషన్ రాకుండా చూడండి. ఇప్పుడు మీరు హరిజన సెల్ అని చెప్పారు. హరిజన సెల్‌కి ఎన్ని కేసులు వచ్చాయి ? ఎన్ని కేసులలో మీరు ఎంక్వయిరీ జరిపారు. లేకపోతే ఎన్ని కేసులలో నేరస్థులు అయినారు అనే విషయాలు కూడా మీరు ఇచ్చిన పత్రంలో లేవు ఏదో చ్చారు, ఇన్ని కేసులు అయినాయి, ఇన్ని డికాయిటీస్ అయినాయి 1978 లో కంటే 1979 లో మెరుగు అని మాత్రమే ఒక డంటో ఉ ది గాని మరి ఈ హరిజన ఎట్రాసిటీస్ గురించి మీరు స్పష్టంగా శ్రద్ధ తీసుకొని చెప్పలేదు అని మీరు తప్పకుండా ఈ హరిజన ఎట్రాసిటీస్ జరగకుండా చూడవలసినదని నేను ప్రత్యేకంగా చెబుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రంలో ఉన్నటువంటి లా అండు ఆర్డరు సిట్యుయేషన్ మీద చాల మంది అటు ప్రతిపక్ష సభ్యులు ఇటు ప్రభుత్వ పక్ష సభ్యులు మాట్లాడారు. మరి ఈ సందర్భంలో నేను ఒక విషయం మీ దృష్టికి తీసుకురావాలి అనుకుంటున్నాను. సాధారణంగా బాగా పేకాట అలవాటు ఉన్నవారిని అంటే జూదరిని 1,2 3,4 అని వరుసగా లెక్క పెట్టమంటే 3 4,5,6,7,8,9,10 జాకీ, రాణి, రాజు, ఆసు అని లెక్కపెడతాడు అని 11,12 13,14 అని అనడు. అలాగే ఈ రోజున రాజకీయం కూడా ఒక జూదమే. మరి మా ప్రతిపక్ష జూదర్లు కేవలం దేశంలో ఉన్న పరిస్థితులు వదలి సి విమర్శ అన్నదే దృష్టిలో పెట్టుకొని ఈ వేళ ఏదో అక్కడ కొంపలు మునిగిపోతున్నట్లు, అశాంతి ఏర్పడి పోయినట్లు అల్లకల్లోలం తాండవిస్తున్నట్లు—

శ్రీ ఎం. ఓంకార్ :—మేము జూదము అనుకొని రాజకీయాలకు రాలేదు

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ప్రతి ఒక్కదానికి కూడా విమర్శ నేదృష్టితో పెట్టుకొని గందరగోళ సృష్టిస్తున్నారే ప్రస్తుతం ఈ రోజు మనకు ఇక్కడ ఇంత గొంతు చించుకొని అరచుకునేంత భారీణ పరిస్థితులు మన రాష్ట్రంలో ఏమి ఉన్నాయి అని అడుగుతున్నాను. ఈ రోజున మా వెంకయ్యనాయుడుగారు, మిమ్మల్ని మీరు సమర్థించుకుంటున్నారు. దానితో మీ బాధ్యత తీరిపోయింది అని మీరు అనుకుంటున్నారు అని అన్నారు. ఆయన ఇంకా ఏదో కొత్త పాయింట్సు చెబుతారేమో అనుకుంటే మళ్ళీ పాత కథలే చెబుతున్నారు. పాట మాత్రం పాతది, పల్లవి కొత్తది నేను వినుగ్నిస్తున్నామ అని కాదు. వాస్తవాన్ని అంగీకరిద్దాం మీరు తా రాష్ట్రంలో పరిస్థితి చూడండి. ఈ రోజు హరిజనులపై గాని, ఇతర బలహీన వర్గాల ప్రజలపై గాని జరుగుతున్న అత్యాచారాలు లెక్కకు మించిపోయిన పరిస్థితులు ఒక ప్రక్కవుండగా, చివరికి కంచే 12-40 p m

చేను మేస్తే కాపు ఏవు ఏమిచేస్తాడన్న పరిస్థితులలో ఈ రోజున సైన్యం సి.ఆర్.పి. కూడా తిరుగుబాటుచేసే పరిస్థితి దేశానికి వస్తే దానిని గురించి ప్రతి చోటా ప్రతి ఒక్కరూ చర్చించవలసిందిపోయి, ప్రశాంతంగా వున్న రాష్ట్రంలో అశాంతి చెలరేగిపోతోందని విమర్శించడం భావ్యమా అని ప్రతిపక్షాలవారిని అడుగుతున్నాను. దేశం ఏమౌతోంది. దేశం ఎటు వెడుతోంది? మన ప్రజాస్వామ్యం నిలుస్తుందా, లేదా అన్న పరిస్థితులలో ఈ రోజున దేశాన్ని కాపాడవలసిన సైన్యం, దేశాన్ని కాపాడవలసిన భద్రతా దళాలే ఘర్షణకు దిగుతుంటే, ప్రజలు హతులైపోతుంటే ఈ దేశానికి ఈనాడు రక్షణేమిటని అడుగుతున్నాను. ఈ విషయం గురించి ఎందుకు పల్లెత్తు మాట్లాడడం లేదని ప్రతిపక్షాల వారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి వుందన్న విషయం దేశమే అంగీకరించింది. ఆ విషయాన్ని వదలివేసి ఏదో కేవలం విమర్శ కోసమే విమర్శ చేద్దామన్న సాకుతో చిన్నచిన్న సాకులు చూపించి, తోడేలు గొఱ్ఱెపిల్ల కధలాగా ఆడలేక మద్దెల ఓటు అన్నట్టు ఈ రోజున ప్రతిపక్షాల వారు మమ్మల్ని విమర్శిస్తున్నారేగాని, గతంలోకి ఒక్కసారి తిరిగి చూడండి. దేశంలో వున్న పరిస్థితిని సరిదిద్దడానికి అందరం కలిసి ప్రయత్నం చేద్దామనేది లేదు. ఈరోజు ఏం చేయాలనే పరిస్థితి దేశంలో వుంటే, ఈరోజు ప్రధానమంత్రిగారు మళ్ళీ దేశంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని తీసుకువచ్చి తీరాలి అనే పరిస్థితి వస్తే దాని గురించి ఏం చేయాలి, ఆ పరిస్థితిని ఏ రకంగా ఎదుర్కోవాలి అన్న సమస్యను వదలివేసి ఇక్కడ ఏమీలేకుండానే ప్రశాంత పరిస్థితి వున్నప్పుడు, ఏవో కల్లిబొల్లి కబుర్లు చెప్పి, చిన్న చిన్న సంఘటనలను ఏదో నెల్లూరు సంఘటనా, మరొక చిన్న సంఘటనా చూపి లా అండ్ ఆర్డర్ తల్లక్రిందులై పోయినట్లు విమర్శించడం సిగ్గుచేటైన విషయమని నేను చెబుతున్నాను. నెల్లూరులో జరిగినటువంటి సంఘటనకు కారణం ఏమిటి? అది మీకందరికీ తెలుసు. తుఫాను రాకముందే అక్కడ సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. ఇళ్లుపోతే నిర్మించుకోవచ్చు, ఆస్తులుపోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు, కాని ప్రాణాలుపోతే మళ్ళీ సంపాదించుకోగలమా? ఈ ప్రభుత్వం సకాలంలో సత్వర చర్యలు తీసుకోకపోయివుంటే 70 వేల మంది ప్రాణాలు పోయివుండేవని యావత్ ప్రపంచం మనను అభినందించింది. ప్రధానమంత్రి అభినందించాడు, ప్రెసిడెంట్‌గారు అభినందించారే! బర్నాలాగారు కూడా అభినందించారు. అటువంటి పరిస్థితులలో అక్కడ సత్వర చర్యలు తీసుకోలేదనీ, సరైన పంపిణీ కార్యక్రమం జరగలేదనీ ఒక ఉద్యమం తీసుకోవాలని ప్రయత్నం చేసారే తప్ప అక్కడి ప్రజల్లో వచ్చిందా? ఈరోజున ఒక్కసారి మీరు ప్రజాభిప్రాయాన్ని సేకరించి చూడండి. అక్కడ ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలను ఈ ప్రతిపక్షాల వారు భావనా సమాధిచేసి ఏదో ఒక ఆందోళన తీసుకవచ్చి, ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో 10 మందిని వెనక వేసుకవచ్చి, దానిలో కాల్పులు జరిగితే ఎవరో చచ్చిపోయారని ఆందోళన చేశారు. ఎవరా చనిపోయింది? ఈ ఉద్యమాన్ని నిర్వహించిన నాయకులు చనిపోయారా? వీళ్లు త్యాగం చేయడానికి ముందుకు వచ్చారా? ఏదో పదిమందని రెచ్చగొట్టి ఆ అమాయకుల ప్రాణాలను బలిగొంటూ అరాచక పరిస్థితులను సృష్టిస్తున్నది ఈ ప్రతిపక్షాలే కాని, ఈ ప్రతిపక్షాలవారు

గాని, ఈ ఉద్యమాన్ని నడిపించిన ఎం. ఎల్. ఏ. గారు కాని ముందు నిలిచి గుండె యిచ్చారా? ప్రాణాలు అర్పించారా అని అడుగుతున్నాను. వారి పార్టీ ప్రయోజనాలకోసం అమాయకులను రెచ్చగొట్టి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ సృష్టిస్తే, దాన్ని సరిదిద్ది అక్కడ ప్రశాంత పరిస్థితులను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం వారిని ముద్దు పెట్టుకుంటుందా? బాధ్యత కలిగిన ఏ ప్రభుత్వమైనా సరే ఇలాంటి అరాచక చర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా వుంటుంది; అందులో ఈ ప్రభుత్వం మరీ కృత నిశ్చయంగా వుందనడానికి ఈరోజున మన రాష్ట్రంలో వున్నటువంటి ప్రశాంత పరిస్థితులే తార్కాణం. అయితే ఈరోజున మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఈ రాష్ట్రంలో పరిస్థితులు బాగుండడానికి కారణం ప్రభుత్వంకాదు, ప్రజలు అంటున్నారు. అంటే దేశంలోని మిగతా రాష్ట్రాలలో వున్నటువంటి ప్రజలందరూ చెడ్డవారు, మన రాష్ట్రంలోని ప్రజలు మంచివారు, మిగతా రాష్ట్రాలలోని ప్రజలు చెడ్డవారు కాబట్టి జనతా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు, ఇక్కడ వున్నటువంటి ప్రజలు మంచివారు కాబట్టి కాంగ్రెస్-ఐ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని మేం అనుకోవాలా? ఈ ప్రభుత్వం ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది గనుకే ప్రశాంత పరిస్థితులు వున్నాయి. ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అలక్ష్యం చేసివుంటే, తుఫాను సహాయక కార్యక్రమం లాంటివాటిని అలక్ష్యం చేస్తే ఈరోజు ప్రతిపక్షాలవారు చెప్పనక్కరలేదు. ప్రజలలోనే అలజడి వచ్చేది. ఉద్యమాలు వచ్చేవి, అశాంతి పరిస్థితులు ఏర్పడేవి. లా అండ్ ఆర్డర్ తలక్రిందులయ్యేది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన 14 మాసాలలో, ఇంతకు ముందుగాని, ఇకముందుగాని ఏ ప్రభుత్వమూ చేయలేని సాహసోపేతమైన, నిర్మాణాత్మకమైన, ప్రయోగాత్మకమైన కార్యక్రమాలను చేపట్టింది. ఈదేశంలో ఈనాడున్నటువంటి పరిస్థితులను అర్థంచేసుకోండి. జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలలో చేయూతనివ్వండి. ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు కాబట్టే ప్రశాంతంగా వున్నారు. ఇప్పుడు ప్రశాంతంగా లేకపోతే అలజడివచ్చిందా? ఇక ల్యాండ్ సీలింగ్ గురించి ప్రతిపక్షాలవారు తీవ్రంగా విమర్శిస్తున్నారు భూమి కోసం పోరాటం అంటున్నారు. ఆ చట్టం చేసి, సంవత్సరాల తరబడి అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఇచ్చినప్పుడు ఆ భూములున్నటువంటి భూస్వాముల తాలూకు రహస్యాలను బట్టబయలు చేసి ఎందుకు ఈరోజు మీరు ముందుకు రాలేదు? ఈ ప్రతిపక్షాలవారు కేవలం భూమి పోరాటం అని అశాంతిని కలుగజేయడానికే గాని ఇది నిజమైన ప్రజా క్షేమంకోసం గాని, భూ సంస్కరణలపట్ల వాళ్లకు వున్నటువంటి అభిమానం మాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను. ఏదో కొంతమంది అమాయకులను, అసంతృప్తి పరులనూ వెనక వేసుకువచ్చి భూమికోసం ఉద్యమం, భూమికోసం పోరాటం అన్నంత మాత్రంలో జరిగిందిలేదు. ఈ భూ సంస్కరణలను మొత్తం భారత దేశంలో ప్రప్రథమంగా అమలు జరిపినటువంటి, చిత్తశుద్ధితో అమలు జరపడానికి పూనుకున్నటువంటి ఖ్యాతి ఈ ప్రభుత్వానికి దక్కింది. భూమి పోరాటాన్ని వీధుల్లోకి తీసుకొని పోకుండా ఏదైనా అటువంటి అన్యాయాలు జరిగితే, పొరపాట్లు జరిగితే సరిదిద్దడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెబుతున్నాకూడా దీనిని విడిచిపెట్టి 2.40 p.m.

పోరాటాన్ని వీధుల్లోకి తీసుకుపోయి ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనీ, వారి పార్టీని రక్షించుకోవాలని చేస్తున్న పోరాటమే తప్పిస్తే ఈ రోజున జరుగుతున్నది ఏమీలేదు. వారు చెప్పేదంతా తోడేలు, గొర్రెపిల్ల కథ. క్రింద నీళ్లు త్రాగుతుంటే తోడేలేమో నీ ఎంగిలి నాకు వస్తుందన్నట్లు, అశాంతితో, అరాచకంతో, ఆశ్రితపక్షపాతంతో దేశం ఈ రోజున మండిపోతుంటే దేశాన్ని రక్షించడానికి జనతా ప్రభుత్వంవారికి సలహా ఇద్దాం రండి, ఆ దేశాన్ని రక్షించుకుంటేనే మనందరం ఈ రోజు రక్షింపబడతాం. ఏదో నెల్లూరులోనో, మరొకచోటో జరిగిన చిన్న చిన్న సంఘటనలు కాదు దేశంలో ఈ రోజు ప్రబలిన పరిస్థితి అందరం కలిసి ఈరోజు ఎదుర్కోకపోతే ఆ ప్రమాదం, ఆ అగ్ని, ఆ విషజ్వాల ఆంధ్రప్రదేశ్‌కు కూడా వస్తుంది. ఆ ప్రమాదం రాకుండా నివారిద్దాం ఆ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలని ఈ రోజున మనందరం ఆలోచిద్దాం అంతేకాని, ప్రశాంతంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో ఏదో అల్లకల్లోలం అయినట్లు చెప్పడం చాలా పొరపాటు. కాబట్టి గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఆలోచించాలి. నేనొక విషయం మనవి చేయదలచుకున్నాను. శ్రీకాకుళం నక్సల్‌బరీ ఉద్యమంమీకు తెలుసు. భారత వియత్నాంగా పేరుపొందిన విషయం మీకు తెలుసు. అటువంటిది ఈ రోజున ఆ నక్సలైట్ ఉద్యమాన్ని ఏ విధంగా ప్రశాంతతకు తీసుకువచ్చాం. మొన్న చీఫ్ మినిష్టర్‌గారు శ్రీకాకుళంలో పర్యటిస్తున్న సందర్భంలో అక్కడ ప్రశాంత పరిస్థితులు ఏర్పడ్డాయి కాబట్టే కల్లోలిత ప్రాంతాలను కూడా ఎత్తివేయడం జరిగింది. ఈనాడు శాంతిభద్రతలకు అంతకంటే నిదర్శనం ఏమిటి ? ఉదాహరణలు ఏమిటని నేను అడుగుతున్నాను. ఈ రోజున ఎక్కడైనా అశాంతి వున్నదంటే అది గౌరవ ప్రతిపక్ష నాయకులగారి ఇంటిలోనే వుంది. ఈరోజున పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్-ఐ వారే ఇవన్నీ చేస్తున్నారని చెబుతున్నారు. కాని సోంపేట నియోజక వర్గంలో ఒక సభా కమిటీని వేయండి. XXX

(ఇంటరప్షన్)

ప్రతిచోటా ఆ రోజు కాంగ్రెస్-ఐ కి ఓటు వేసినటువంటి వారి తాలూకు కొబ్బరిచెట్లను నరికించివేస్తున్నారు. ఇంట్లో వుండకుండా దోపిడీలు చేస్తున్నారు. ప్రాణాలకు కూడా ముప్పువచ్చే పరిస్థితులు ఈ రోజున కల్పిస్తున్నారు. అంటే శ్రీకాకుళం జిల్లాలో ప్రశాంత పరిస్థితులుండగా XXX కాబట్టి ఈ రోజున మీరు కమిటీ వేస్తే వాటిని నిరూపించడానికి కూడా నేను సిద్ధంగా వున్నాను. ఈరోజు అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ గౌతు లచ్చన్న :— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆయన ఒక బాధ్యత కలిగిన గౌరవ శాసన సభ్యుడు, మరొక శాసన సభ్యుణ్ణి గురించి, ప్రతిపక్షాన్ని గురించి జనరల్ నేచర్ చెప్పే దానికంటె స్పష్టంగా గుండా చర్యలు ఎవరు, ఏ సందర్భంలో, ఎక్కడ ఏ ఊర్లో చేశారు. ఆ విషయాలు చెప్పడం సబబు.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. శ్యామల్ రావు :— అధ్యక్షా, నేను చెప్పదలచుకున్నాను. దీనికి one hour ఆలోచేస్తే ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్స్‌తో సహా నేను నిరూపించడానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ గౌతు లచ్చన్న :— XXX గుండా చర్యలు అనేకం జరుగుతున్నాయి. అవిబుజువు చేస్తాము అని ఆయన చెప్పాడు. ఆ గుండా చర్యలు ఏవో స్పెసిఫిక్‌గా చెప్పవద్దా ? 12.50 p.m.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—అనేక పత్రికలలో వచ్చినాయి. లోకల్ పత్రికలలో. దానిని గురించి మీరు అవకాశం యిస్తే..

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—ఇంతకు ముందు ఒకసారి వివరాలు ఆరోపణలు ఈ సభలో ఉన్న మరొక సభ్యులపై చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు ఆలోచించి ఆరోపణలు, డిఫమేటరి నేచర్ గా వున్నవి చేసే ముందు మీ అనుమతి తీసుకోవలసి ఉంటుందని రూలింగ్ యివ్వడం జరిగింది. అధికార పక్ష సభ్యులు గౌరవనీయ శ్రీనివాసుల్ రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి మమ్ములను మాట్లాడకుండా చేశారు. x x x Has he obtained your permission. It must be expunged from records.

(Interruptions)

(Mr. Speaker in the Chair)

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—తమరు రూలింగ్ యిచ్చారు. నిరాధారమైన ఆరోపణలు చేసినప్పుడు దానికి నిదర్శనాలు ఉండాలి అని, ఈ రోజున మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులు ఓంకార్ గారు చేసినదానికి ఆధారాలు ఉన్నాయా? ఆరోపణలు చేయడానికి వారు రూల్ వయిలేట్ చేస్తే మీరు మమ్మల్ని ఆదేశించడకి ధర్మమా ? ప్రతి ఒక్కరు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఆ రూల్‌ను ఎవరు అబ్జర్వ్ చేస్తున్నారు ?

మిస్టర్ స్పీకర్ :—ఎవరో నిరాధారమైన ఆరోపణలు చేసినారని మీరు చేయాలిసిన అవసరంలేదు.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :— కాని నేను చేస్తున్నది మాత్రం నిరాధారమైన ఆరోపణ కాదు. నేను స్థూలంగా చెప్పాను.

మిస్టర్ స్పీకర్ :—స్పెసిఫిక్‌గా XXX గూండా చర్యలు జరుగుతుయన్నాయని అంటే Unless there is evidence you should not tell.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :— XXX కాన్‌స్టిట్యుయన్సీ అని అర్థం. మీరు హౌస్ కమిటీ వేస్తే అక్కడ జరుగుతున్న అత్యాచారాల గురించి నేను నిరూపించడానికి సిద్ధంగా వున్నాను. నాకు అవకాశం యివ్వండి.

---

xxx Expunged as ordered by the Chair.

Mr. Speaker—You must bring it to my notice.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఈ రోజు అనేకమైన కేసులు ఉన్నాయి. ఎన్ని కేసులు ఉన్నాయో మీ దృష్టికి తీసుకురమ్మంటే తెస్తాను. స్థూలంగా కాన్‌స్టిట్యుయన్సీలో, ఎటువంటి అత్యాచారాలు జరుగుతున్నాయనేది ఉదహరణగా చెపుతున్నాను. నిదర్శనాలతో చెప్పమంటే. ...

Mr. Speaker : -When you are making allegations against the Leader of the Opposition, such a serious allegation XXX ఆధారం చూపించకుండా మాట్లాడితే ఎలా ?

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—చెపుతున్నాను గదా ?

Mr. Speaker : -You must pass on that information to me.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఎంతమంది కొబ్బరి చెట్లు నరికినారో, ఎంతమందిని హింసలు పెట్టినారో. ...

మిస్టర్ స్పీకర్ :—ఎంతమంది అని కాదు.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—నేను తప్పకుండా వ్రాసి యిస్తాను. (యింటరప్షన్) తప్పనిసరిగా నిదర్శనాలతో వ్రాసి యిస్తాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఒక గ్రామంలో గాని, ఒక వ్యక్తి పట్లగాని జరిగిందని స్పెసిఫిక్‌గా ఆరోపణ చేయడం లేదా. (యింటరప్షన్స్) ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకు ? నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను గదా ?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—స్పెసిఫిక్ యాలిగేషన్స్ అనివారే ఒప్పుకుంటున్నారు.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని చెపుతున్నాను గదా ?

శ్రీ సి. పి. శేషారెడ్డి (సర్వేపల్లి) :—గతంలో మీరు రూలింగ్ యిచ్చిన తరువాత అనేక పర్యాయములు వ్యక్తుల మీద మంత్రులపై ఆరోపణలు చేస్తి ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ గౌతు లచ్చన్న :—ఆరోపణలు చేసే అధికారం ఎవరికి లేదని రెయిజ్ చేయలేదు. దయచేసి అది గమనించాలి. ప్రతి సభ్యుడికి ఏదైనా అరాచకం అన్యాయం దుర్మార్గం ఎక్కడైనా జరిగివుంటే చెప్పే హక్కు వున్నది. స్పెసిఫిక్‌గా చేయండి అని అడుగుతున్నాను. x x x

---

XXX Expunged as ordered by the Chair.

Mr. Speaker :—I will give you the concrete rule. "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned; provided that the Speaker may at any time prohibit any member from making such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

డాక్టర్. ఎమ్. చెన్నారెడ్డి :—మీరు చదివిన రూలు చాల సబబు అయినది. వారు మొదలు xxx అన్నది నిజమే. వారు క్లారిఫై చేస్తూ xxx కాన్‌స్టిట్యుయన్సీలో అనే ధోరణిలో చెప్పాను అని వారు స్పష్ట పరిచారు. దానిపైన మనం మరీ ముందుకు పోవలసిన అవసరం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—ముఖ్య మంత్రి గారి xxx అంటే ముఖ్యమంత్రిగారు నియోజకవర్గం అనే అర్థం వస్తుందా ?

డాక్టర్. ఎమ్. చెన్నారెడ్డి :—దాని అర్థం అది అని నేను అనడం లేదు. వారు స్పష్టపరిచారు.

శ్రీ గౌతు లచ్చన్న :— స్పష్టపరచడం అనేది తప్పు అవుతుందా కాదా ?

శ్రీ పి. సుందరయ్య :— XXX ఏది మెరుగు, ఏది చెడ్డ అనేది నాకు తెలియదు. అది సర్దుకొన్నట్లు ఎలా అవుతుంది ?

Mr. Speaker :—I am expunging that particular statement of Mr. Shyamal Rao.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :—వాస్తవాన్ని వారు భరించలేకుండా పోతూ ఉంటే ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు.

Mr. Speaker :—No further comments Mr. Shyamal Rao. You proceed with your speech.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు :—దేశం ఒక ఇల్లు అనుకుంటాము. ఆ ఉద్దేశ్యముతో అన్నాము. ఇప్పటికి నేను స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. ఈ రోజున లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ చర్చకు వచ్చినది కాబట్టి అభూత కల్పనలు చేసి గోరంతలు కొండంతలుగా చిత్రించడం సరికాదు. ఈ రోజుల అఖిల భారత ప్రశంసలు అందుకొని అభ్యుదయ పథంలో పురోగమిస్తూ అనేకమైన అభ్యుదయ కార్యక్రమాలు తీసుకొని బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం, బడుగువర్గాల వారి సంక్షేమం కోసం, హరిజన, గిరిజన క్షేమం కోసం వెనుకబడిన తరగతుల క్షేమం కోసం మేము తలపెట్టిన బృహత్తర కార్యక్రమానికి చేయూత నివ్వండి. లక్షలాది ప్రజలు యిళ్లు కోల్పోయిన నిరాశ్రయులు వున్నారు. వాటిని ఎదుర్కొనే దానిలో సహాకరించండి. అంతేగాని ఈ విధమైన లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ లేనటువంటి దానిని చిత్రించి అనవసరమైన రాజకీయ తుఫాన్లు లేవనెత్తకుండా ఈ రాష్ట్రంలో ఏర్పడిన జాతీయ విపత్తుకు సంబంధించిన తుఫాను కార్యక్రమాలను

XXX Expunged as ordered by the Chair.

Mr. Speaker —I will give you the concrete rule. "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned; provided that the Speaker may at any time prohibit any member from making such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

డాక్టర్. ఎమ్. చెన్నారెడ్డి :—మీరు చదివిన రూలు చాల సబబు అయినది. వారు మొదలు xxx అన్నది నిజమే. వారు క్లారిఫై చేస్తూ xxx కాన్స్టిట్యుయన్సిలో అనే ధోరణిలో చెప్పాను అని వారు స్పష్ట పరిచారు. దానిపైన మనం మరీ ముందుకు పోవలసిన అవసరం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—ముఖ్య మంత్రి గారి xxx అంటే ముఖ్యమంత్రిగారు నియోజకవర్గం అనే అర్థం వస్తుందా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—దాని అర్థం అది అని నేను అనడం లేదు. వారు స్పష్టపరిచారు.

శ్రీ గౌతు లచ్చన్న :— స్పష్టపరచడం అనేది తప్పు అవుతుందా కాదా ?

శ్రీ పి. సుందరయ్య :— XXX ఏది మెరుగు, ఏది చెడ్డ అనేది నాకు తెలియదు. అది సర్దుకొన్నట్లు ఎలా అవుతుంది ?

Mr. Speaker :—I am expunging that particular statement of Mr. Shyamal Rao.

శ్రీ సిహెచ్. శ్యామలరావు :—వాస్తవాన్ని వారు భరించలేకుండా పోతూ ఉంటే ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు.

Mr. Speaker :—No further eomments Mr Shyamal Rao. You proceed with your speech.

శ్రీ సిహెచ్ శ్యామలరావు :—దేశం ఒక ఇల్లు అనుకుంటాము. ఆ ఉద్దేశ్యముతో అన్నాము. ఇప్పటికి నేను స్పెసిఫిక్‌గా చెప్పుతున్నాను. ఈ రోజున లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ చర్చకు వచ్చినది కాబట్టి అభూత కల్పనలు చేసి గోరంతలు కొండంతగా చిత్రించడం సరికాదు. ఈ రోజుల అఖిల భారత ప్రశంసలు అందుకొని అభ్యుదయ పథంలో పురోగమిస్తూ అనేకమైన అభ్యుదయ కార్యక్రమాలు తీసుకొని బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం, బడుగువర్గాల వారి సంక్షేమం కోసం, హరిజన, గిరిజన క్షేమం కోసం వెనుకబడిన తరగతుల క్షేమం కోసం మేము తలపెట్టిన బృహత్తర కార్యక్రమానికి చేయూత నివ్వండి. లక్షలాది ప్రజలు యిళ్లు కోల్పోయిన నిరాశ్రయులు వున్నారు. వాటిని ఎదుర్కొనే దానిలో సహకరించండి. అంతేగాని ఈ విధమైన లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ లేనటువంటి దానిని చిత్రించి అనవసరమైన రాజకీయ తుఫాను లేవనెత్తకుండా ఈ రాష్ట్రంలో ఏర్పడిన జాతీయ విపత్తుకు సంబంధించిన తుఫాను కార్యక్రమాలను

---

XXX Expunged as ordered by the Chair.

ముందుకు తీసుకుపోయేదానికి, ఆ ప్రజలందరి పునరావాసం కల్పించాలని అనే దానికి ఆలోచన చేద్దాము. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అనేక కార్యక్రమాలకు చేయూతనిచ్చియిప్పుడున్నటువంటి ప్రశాంతతను మరింత ప్రశాంతతకు తీసుకుపోయి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడవలసిందిగా అందరికీ హృదయపూర్వకంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1.00p.m. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—అధ్యక్షా, మీరు టైమును పెంచండి. లా అండ్ ఆర్డరు చాలా ముఖ్యమైన విషయం. పత్రికలలో స్త్రీలను రేప్ చేస్తున్న వార్తలు తరచుగా వస్తున్నాయి. దీనిపై స్త్రీసభ్యులు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—సమయం ఎక్కువ లేదు. గత రెండు గంటలుగా దీనిపై చర్చిస్తున్నాం.

శ్రీ బి. మశ్చిందరరావు :—సిటీ సభ్యులు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—సమయం ఎక్కువ లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—శాంతి భద్రతలపై చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయి. సమయం పొడిగించండి.

మిస్టర్ స్పీకర్ :—ఇంకా సుందరయ్యగారు మాట్లాడాలి, ముఖ్య మంత్రి గారు సమాధానం చెప్పాలి. సమయం చాలా తక్కువగా వుంది.

శ్రీ గౌతు లచ్చన్న :— మేము 7-8 పేర్లు ఇస్తే ఇద్దరినే పిలిచి మిగతా వారికి లేదంటే ఎట్లా ?

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— మా పార్టీకి అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. వి. కృష్ణారెడ్డి (నర్సారావుపేట) :— నా పేరు నాలుగవది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్‌నగర్) :— మా పార్టీ సమస్య కాదు. స్త్రీల సమస్య-ఇస్తారా, ఇవ్వరా ?

మిస్టర్ స్పీకర్ :— దయ ఉంచి అందరూ కూర్చోండి.

(అధ్యక్షులు గంట మ్రోగించిరి)

శ్రీ ఎస్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— ఒక సబ్‌మిషన్ సర్— సుందరయ్యగారు తన టైం లోనుంచి పది నిముషాలు లక్ష్మీకాంతమ్మ గారికి ఇస్తాం అన్నారు. మిగిలిన సభ్యుల విషయం ఏమిటి ? మా నియోజకవర్గంలో మాకు

భద్రత లేని పరిస్థితి ఉంది. ఇక్కడ చెప్పుకునే స్వేచ్ఛ కూడా లేకపోతే ఎట్లా ? నిరంకుశ ప్రభుత్వ విధానానికి నిరశనగా వాకౌట్ చేస్తున్నాను.

(Sri N. Narasimha Reddy then staged a walk out)

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :— ఒక సబ్మిషను—

మిస్టర్ స్పీకర్ :— మీరు కూడా వెడతారా ?

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :— మీరు ఆ రకంగా భయపెట్టడం బాగా లేదు; నేను వెళ్ళవలసిన అవసరం లేదు. సభ్యుల అభిప్రాయం మీరు విన్నారు కదా. ఎంత ఆందోళన చెందుతున్నారో చూసారు కదా. మరొక గంట పొడిగించి అందరికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడ జిల్లాలలో రక్షణ లేదు శాసన సభ్యులకే అవకాశం లేకపోతే ఎవరికి చెప్పుకోవాలి. మరొక రెండు గంటలు 1-10 p. m అవకాశం ఇస్తే సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా. ఈ రాష్ట్రంలో స్త్రీలకు కాని హరిజనులకు కాని వెనుకబడిన తరగతుల వారికి కాని రక్షణ లేదనే విషయం సుస్పష్టం అవుతుంది. శాసన సభ ప్రారంభమే కర్ఫ్యూలతో ప్రారంభమైనది. ఎందుకు వచ్చిందో తమకు తెలుసు, స్త్రీలు సినిమాలకు పోవాలన్నా తమ కార్యక్రమాల నిర్వహణకు బజారుకు పోవాలన్నా రక్షణ లేని పరిస్థితి ఉంది. వెంకయ్య నాయుడుగారు విపులంగా చెప్పారు. ఈ సభలో ఎన్నో సార్లు చర్చించినాము. ఎక్కువగా మాట్లాడితే సమయం చాలదు కనుక మీకే వదులుతాను. ఈ వేళ ఉదయం పేపరులో విజయవాడలో 78 మంది మహిళలకు కరాటా శిక్షణ ఇచ్చారని దానికి ప్రభుత్వం 12 వేల రూపాయలు సబ్స్క్రైబ్ చేసారని రంగారావు గారు చెప్పారని. స్త్రీలు తమ ఆత్మ విశ్వాసం పెంపొందించుకోడానికి కరాటా శిక్షణ ఉపయోగపడుతుంది కనుక గ్రామ గ్రామాన ఎవరైనా ముందుకు వస్తే నడిపిస్తామని కాక ప్రభుత్వమే శిక్షణ శిబిరాలను పెట్టి స్త్రీలు తమను తాము రక్షించుకునే విద్య నేర్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. బాలికల పాఠశాలల్లో కంపల్సరీగా దీనిని నేర్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటీవల ఒక దుస్సంఘటన జరిగినట్లు నాకు తెలిసినది, నాగపూరు నుంచి జనతా పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబరైన సుమతి సుకీల్కర్ నాకు ఉత్తరం వ్రాసారు. నాగాపూరులోని సెంట్రల్ ఎవెన్యూరోడ్ లోని ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజింగ్ డైరక్టరు మిస్టర్ శంకర మీనన్—వారి ట్రక్కు జగిత్యాల దగ్గరలో వెలగపూర్ వద్ద మరొక ట్రక్కుతో యాక్సిడెంటు ఐనది. ఆ ట్రక్ బిర్లాలకు చెందిన ట్రక్. ఆ వర్తమానం అందగానే మేనేజరు ట్రక్ ఇన్స్యూర్ అయి ఉన్నందున పరిశీలించడానికి వచ్చాడు. అతనిని బిర్లాకు చెందిన వారు బెదిరించి మాపై ఇతవరకు ఎవరూ రిపోర్టు ఇవ్వలేదు, కావాలంటె సగం డబ్బు ఇస్తాం అంటే మాకు ఇన్స్యూరెన్స్ కవర్ ఉందంటే మమ్మల్ని ఎదిరించి ఎట్లా బ్రతుకుతావు అనే పద్ధతిలో వ్యవహరించారు. తరువాత జరిగిన సంఘటనలు హృదయవిదారకంగా

ఘోరంగా ఉన్నాయి. నా వద్దకు వస్తే నేను ఐ. జి, పి. కి పరిచయం చేసి జరిగినది చెప్పాను. తిరిగి పోవడానికి కనీసం బస్సు కూడా దొరకని పరిస్థితి కలుగచేసారు. మంచి నీళు కూడా ఇవ్వని పరిస్థితి. ఎట్లాగో వెహికల్ తీసుకుని నిర్మల్ పోలీసు స్టేషనులో కంప్లయింట్ లాడ్జ్ చేద్దాం అని వెడితే అతడు వ్రాసాడు వినండి:

"He is not aware as to what for he was lodged in the police station. While sitting on the floor, one constable approached him and without any provocation slapped ఎవరిని ? "He is the Manager of a big Company in Nagapur. మన గౌరవం ఇతర రాష్ట్రాలలో ఎంత ఉందో చూడండి ? "The complaint was incapable to express anything in the legal nature and his efforts to explain the case made more violence. The police started abusing the complainant and started beating him with lathis. In the mean time the Sub-Inspector also came and without enquiring anything from the complainant slapped him. He was beaten upon mercilessly by lathis on face." అంతే కాకుండా చేతులు కట్టి సంకెల్లు తగిలించి చిత్ర హింసలు పెట్టినటు ఆయన చెప్పారు. నాగపూర్ టైమ్స్, హితవాద మొదలైన నాగాపూరు పత్రికలలో ఈ విషయం తుణ్ణంగా వచ్చింది. తరువాత ముఖ్య మంత్రిగారికి ఐ జి. పి. గారికి కంప్లయింట్స్ పంపారు. ఇంతవరకు చర్యతీసుకోలేదు. నిన్న తీసుకు వెళ్ళి చెబితే పరిశీలిస్తాం అన్నారు. ఎవరు దీనికి బాధ్యులు ? నిర్మల్ పోలీసు స్టేషనులో చిత్రహింసలకు గురి చేసింది ఎవరు ? పొరుగు రాష్ట్రానికి చెందిన పౌరునికి ఒక ట్రాన్స్‌పోర్టు కంపెని మేనేజరును విచక్షణ లేకుండా చిత్రహింసలకు గురి చేసి బాధించిన సంఘటన మన రాష్ట్రానికి మన పరిపాలనా వ్యవస్థకు సిగ్గు చేటు. దీనిపై వెంటనే విచారణ జరిపించి దీనికి బాధ్యులైనా వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. ఒవాసీ గారు చెప్పారు. సయ్యద్ బిన్ పహల్వాన్ అతడు గూండానో మంచివాడో ఆ విషయంలోనికి నేను వెళ్ళను. దేనికైనా దేశంలో ఒక లా ఉంది, ప్రొసీజరు ఉంది. నేరంచేసిన వారిని ఎవరినైనా ఆ పద్ధతిలో శిక్షించవచ్చు. అట్లాకాకుండా ఇల్లు తెరిచి పోలీసులు కాలిస్తే ఏమి అనుకోవాలి ? It is a clear case of political murder instigated, and who is responsible for it ? పొలిటికల్ మర్డర్సు ఈ రాష్ట్రములో అవుతున్నాయి. ఆ రాష్ట్రంలో అవుతున్నాయి అంటున్నాము. ఈ దేశంలో అవుతున్నాయి, ఆ దేశంలో అవుతున్నాయి అంటున్నాం. ఒక వ్యక్తి ప్రాణం అంత చులకన ఐనదా ? దీనికి బాక్‌గ్రౌండ్ ఏమిటి ? తెలంగాణా ఉద్యమం మనకు తెలియనిది కాదు. గోడలమీద భయంకరంగా ఆంధ్రుల ఆడవారిపైన బూతులు వ్రాస్తే ఆంధ్రులకు ఎంత ప్రేమ కారిపోతున్నదో దానిని మరచిపోయారు సయ్యద్ బిన్ పహల్వాన్ అప్పటి ముఖ్యమంత్రిగారికి సపోర్టు యిస్తూ ఇంటిగ్రేషన్‌ని సపోర్టు చేశారు. వారు ఏమైనా కావచ్చు. కేసును బట్టి పనిష్ చేయాలి. దానిని కడుపులో పెట్టుకుని వారింటికి పోయి అర్ధరాత్రి

ఇంటి తలుపులు తెరిపించి ఆయనను కాల్చారు దానిపైన ఎంక్వయిరీ జరిపించాలి It is a clear case of political murder instigated and who is responsible for it ?

Mr. Speaker ; Please wind up.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— స్త్రీలు మాటాడినప్పుడు తమరు కొంచెం ఉదారంగా వుండాలి. ఇందిరా గాంధిని అరెస్టు చేసినపుడు గవర్నమెంటు పూర్తి మద్దతు ఇచ్చినది పోలీసు ఆక్షన్ చేయలేరు ఎ. పి. ఆర్. ఇన్‌స్టలేషన్స్‌ని ఎటాక్ చేస్తే లా అండ్ ఆర్డర్ పుదా అని అడగుతున్నాను. ప్రక్క రాష్ట్రములో అసెంబ్లీ నడవలేదు. అంతేవయొలెన్స్‌లో ఎత్వమే పార్టిసిపేట్ చేయమన్నమాట ఇంతకంటె సిగ్గుచేటైన విషయం లేదు, ఎలక్షన్స్ సందర్భనలో దీపికుమార్ అతనిని మర్డర్ చేసే పోయేవానినుంచి డైయింగ్ డిక్లరేషన్ కూడ తీసుకొనలేదు. డైయింగ్ డిక్లరేషన్ ఎవరినుంచైనా తీసుకొంటారు. నక్సలైట్స్ నక్సలైట్స్‌గా ఎందుకు అవుతున్నారు? కడుపు కాలినపుడు అవుతున్నారు ఇన్ని సిద్ధాంతాలు, రాద్ధాంతాలు చెబుతున్నాం. ఈ సిద్ధాంతాలను అమలుపరచినవాడు, భూసంస్కరణలను అమలుపరచిననాడు నక్సలైట్లకు స్థానం లేకుండా చేయగలము. భూస్వాములను వెనవేసుకొని వచ్చినంత కాలం తయారవుతారు. "ఇది బూజుపట్టిన గోడ ఎప్పుడు పడితే అప్పుడు పడిపోతుంది" అని లెనిన్ అన్నమాటను మనవిచేస్తున్నాను. భూస్వాములను వెనకేసుకొని వచ్చినంతకాలము నక్సలైట్స్ అణగిపోరు. ఎంతమందిని చంపినా అణగిపోయిరదా? ఏదైనా రోగము వచ్చినప్పుడు దానికి తగిన మందు వాడాలి అట్లాగే తగిన చర్యలు తీసుకొంటేనే లా అండ్ ఆర్డరును మెయిన్‌టెయిన్ చేయగలరు కాని లేనిచో దేశాన్ని రక్షించలేరని మనవిచేస్తున్నాను

శ్రీ గౌతు లచ్చన్న : ఇందాక గౌరవ సభ్యులు యన్.యస్.యన్. రెడ్డి గారు ట్రీట్ చేయకముందు తమరు కండవాక్ చేస్తారా అని అడిగినదానికి చెప్పలేదు గని.

మిస్టర్ స్పీకర్ :— సమాధానం చెప్పను మాటలు ఆవి.

శ్రీ గౌతు లచ్చన్న అయితే దానిని తుడిచి పారవేయండి. 1-20 p. m.

سری باقر آغا (یاقوت پورہ) :— جناب اسپیکر صاحب - سب سے پہلے میں آپ کی توجہہ اس جانب مبذول کروانا چاہتا ہوں کہ لا اینڈ آرڈر کا مسئلہ بہت اہم مسئلہ ہے اس پر سٹی کے ایم ایل اے اور اپوزیشن کے ممبروں کو بحث کرنے کا موقع دیا جانا چاہئیے - بعض ممبروں کو بحث ۲۰ - ۲۵ منٹ دئیے جاتے ہیں اور ہم کو صرف دو منٹ میں اپنے خیالات ظاہر کرنے کے لئے کہا جاتا ہے - سب سے پہلے میں یہ عرض کرونگا کہ رمیزہ بی کیس کے سلسلے میں چیف منسٹر صاحب نے ایک تحقیقاتی کمیشن بٹھایا تھا اسکی سفارشات کا کیا ہوا معلوم نہیں اس پر رار

کا پردہ پڑا ہوا ہے۔ لا اینڈ آرڈر کا جو سچویشن ہے اس سے پرانا شہر سب سے زیادہ متاثر ہے۔ مجھے تو ایسا معلوم ہوتا ہے کہ جتنی برائیاں ہیں ان کو پرانے شہر کی طرف منتقل کیا جارہا ہے۔ مثلاً گڑمبہ کے اڈے پرانے شہر میں ہیں۔ مہندی پرانے شہر میں ہے۔ ریسس کی لعنت بھی پرانے شہر میں ہے۔ غرض یہ کہ کئی برائیوں کو پرانے شہر میں منتقل کیا جارہا ہے۔ کیوں نہیں آپ ان چیزوں کے لئے کوئی اچھا مقام ڈھونڈ لیتے۔ جہاں منسٹرس وغیرہ رہتے ہیں وہاں پر ان چیزوں کو منتقل کیا جائے تاکہ دوسروں کو بھی فائدہ پہنچ سکے۔ ایک اور چیز کی طرف میں آپ کی توجہہ مبذول کرواونگا۔ مورنگ ٹاکیز کے سامنے لکشمی کلب نامی ایک جوئے خانہ ہے۔ وہاں پر دھاوا ہوتا لیکن فون آتا اور اس فون کی بناء پر دھاوا ختم کردیا جاتا ہے۔ معلوم ہوا ہے کہ اس جوئے خانہ کو بالارام نامی ایک شخص چلاتا ہے۔ اس طرح کچھ عرصہ پہلے ملے پلی میں زمین کے تنازعہ کے سلسلے میں نعمت اللہ نامی ایک نوجوان کا قتل کردیا جاتا ہے۔ اور دوسرا نوجوان دواخانے میں زیر علاج ہے۔ پولس خاطیوں کو پکڑنے میں ناکام ہوچکی ہے وہ لوگ کھلے بندوں پھر رہے ہیں۔ جن لوگوں نے اس کو باندھ کر قتل کیا ان لوگوں کو گرفتار نہیں کیا جا رہا ہے۔ اس کے علاوہ میرا مطالبہ ہے کہ ریسس پر امتناع عائد کیا جائے۔ سعید بن علی پہلوان کے تعلق سے میں عرض کرونگا کہ چیف منسٹر صاحب اس سلسلہ میں معلومات دیں۔

శ్రీ పి సుందరయ్య: అధ్యక్షా, ఈ సందర్భములో కొన్ని సమస్యలు, కొన్ని విమర్శలు వచ్చినవి. శ్యామలరావుగారు మాట్లాడుతూ దేశమంతా సిఆర్‌పి పోలీసు తిరుగుబాటు చేసే స్థితికి వస్తే వాటినిగురించి మాట్లాడకుండా ఇక్కడ శాంతిభద్రతల గురించి మాట్లాడడం ఏమీ బాబు అన్నారు. పోలీసు పరిస్థితి అదే రకంగా సి ఆర్ పి పరిస్థితి, ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ దేశములో ఎక్కడ తిరుగుబాటు జరిగినా దానికి కారణం ఏమిటి అటువంటివి మన రాష్ట్రములో యింకా పెద్ద రూపములో రాకముందే తీసుకొనవలసిన చర్యలగూర్చి మొన్న ముఖ్యమంత్రిగారిచ్చిన స్టేటుమెంటుపైన చర్చ కావాలని కోరితే ఆనాడు అంగీకరించలేదు. బి.ఎ.సి అంగీకరిస్తే తప్పకుండా దీనిని చర్చిద్దామన్నారు. దేశములో ఎక్కడా కూడ శాంతిభద్రతలు లేవు, సి.ఆర్.పి తిరుగుబాటు చేసే స్థితికి వచ్చింది ఆరకంగా మన రాష్ట్రములో లేదు అని, యితర రాష్ట్రాలతో పోల్చుకొని ఇక్కడకన్న ఎక్కడ అధ్వాన్నంగా వుంది. కాబట్టి యిక్కడ పట్టించుకోము అనే వాదన అర్థము లేనిది. ఇల్లు కాలిపోతూ వుంటే అపుడు చర్చించవలసిన అవసరం లేదు. అందుచేత ఆ విషయంగురించి అట్టే లోతుకు పోను. నక్సలైట్స్ గురించి, ప్రజా సమస్యలగురించి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారిచ్చిన స్టేటుమెంటులో వుంది. నక్సలైట్స్ చాల ఉపద్రవముగా పరిణమిస్తున్నారు. కరీంనగర్ జిల్లా జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా డిక్లేర్ చేస్తే పరిస్థితి అదుపులోకి వచ్చింది అన్నారు. నక్సలైట్ల

రాజకీయాలకు వారి ఎత్తుగడలకు బాధ్యత వహిస్తాం. చాల చోట్లలో ఖూనీ చేస్తున్నారు. ఆ సంగతి కాదనడం లేదు. కాని నక్సలైట్స్ విజృంభించడానికి కారణం వారిని రెచ్చకొట్టినారనే ప్రజలంతా వారివెను పోతున్నారని అనుకోనడం పొరపాటు. భూస్వాములు, పెత్తందారులు చేసే అన్యాయాలను అరికట్టకుండా నక్సలైట్లను అణచడం ఎవరి తరము కాదు. అదేవిధంగా యతిరాజారావుగారు, హయగ్రీవాచారిగారు, చాలామందికి మార్క్సిస్టులమీద పుట్టిన విద్య అది.

మార్క్సిస్టులకు అంత బలము వుంటే తెలంగాణా పోరాటం వారు తెచ్చారనుకోవటం పొరబాటు ఈ రోజు ఏది జరిగినా నక్సలైట్లు మార్క్సిస్టులు చేస్తున్నారనుకోవటం పొరబాటు భూస్వాములు పెత్తందార్లు చేస్తున్న అన్యాయాలను అరికట్టి సామాన్య ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాల కోసం, పౌర హక్కుల కోసం పోరాడుతుంటే వాటిని నిర్బంధ విధానాలతో అణుస్తాము, పోలీసు ను ఉపయోగిస్తాము అంటె దానితో ఆ సమస్య పరిష్కారం కాదు. పోలీసులు ఎల్ల కాలం అధికార పార్టీలో వుంటారనుకోవటంలో అర్థంలేదని ముఖ్య మంత్రి గారికి తెలుసు, మనందరికీ తెలుసు దేశానికంతకూ తెలుసు. పోలీసులకు న్యాయం కలుగచేస్తాం, సి ఆర్.పి ల విషయంలో ఖచ్చితంగా వ్యవహరిస్తామని మొరార్జిగారు ప్రధాన మంత్రిగా వుండి చెప్పినా ఆ మాటల్లో అర్థంలేదు. ప్రజలలో అసంతృప్తితో ఆందోళన చేస్తే పి. డి. తెస్తాం, సైన్యం తెస్తాం అని మొరార్జి చెప్పినా, ఇందిరా గాంధి చెప్పినా, చెన్నారెడ్డిగారు చెప్పినా ప్రజలు లొంగుతారనేది కల్ల హత్యలు. రేప్స్ అంకెలు ప్రధానం కాదు గత సంవత్సరం కంటే ఎక్కువె వుంటాయి కాని తక్కువగా వుంటాయని ఎవరూ అనుకోవటంలేదు. కార్మికులలో, రైతులలో వచ్చిన సంతృప్తి అదుపులో పెట్టగలిగామని అంటున్నారు వారి గుండెలు భగ్గున మండేవరకూ మీరు నిద్రపోతున్నారు. సి.ఆర్.పి లో ఏమి జరిగిందో తెలియద' చెప్పి మొరార్జిగారు నిద్రపోవచ్చు. గత సంవత్సరం 93 మర్డర్స జరిగితే ఈ సంవత్సరం 103 రిగాయని, ఒక శాతం పెరిగిందని, లేదా రెండు శాతం తగ్గిందని లెక్కలు చెప్పవచ్చు హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నాయా లేదా అని నేను అడుగుతున్నాను. ఎన్ని జరుగుతున్నాయని కాదు. అసలు జరుగకుండా ఎందుకు ఆపలేరు ? ముస్లింల మీద అత్యాచారాలు జరగకుండా ఎందుకు ఆపలేరు? పోలీసులు అన్నీ ఆపగలరా? అంటె ఆపలేరు దానికి కావలసిన సాంఘిక, ఆర్థిక పరిస్థితులను బాగుపరచాలి. పోలీసులు నిజాయితీగా వున్నా, ఏ అధికారి అయినా నిజాయితీతో ప్రవర్తిస్తుంటె రూలింగ్ పార్టి జోక్యం చేసుకొంటున్నదా లేదా అన్నది నా ప్రశ్న మొరార్జి దేశాయ్ కావచ్చు. ఇందిరా గాంధి కాదు, ఇక్కడ అధికారంలో వున్న మంత్రులు కావచ్చు. పోలీసులు చట్ట ప్రకారము—ఆ చట్టము ధనవంతులకు అనుకూలంగా వున్నాసరే-ప్రవర్తించటానికి పూనుకొంటె అలా చేయవద్దు అని అధికారంలో వున్న పార్టి అడ్డు చేస్తున్నదా, లేదా ? ఈ రోజు జరుగుతున్న వ్యవహారం ఇది, వున్న చట్టాన్ని అమలు జరపటానికి పోలీసులు కట్టుదిట్టంగా

పని చేస్తుంటె అలా పనిచేయనీయకుండా తమకు అనుకూలంగా ఉపయోగపడే ట్లుగా అధికార పార్టీ వారు ఇచ్చే పద్ధతి నడుస్తున్నది. యతిరాజారావుగారు బ్రహ్మాండంగా ఉపన్యాసం చేశారు. హయగ్రీవాచారిగారు మంత్రిగా వున్నప్పుడు ఆగానే చేయవలసినదని ఏమిటి? వారు వచ్చి మమల్ని కాపాడుతున్నారని చెప్పినప్పుడు ఎప్పుడూ పోలీసులు వచ్చి రక్షిస్తారా, మీరే ఎదుర్కోకూడదా అని ఆ మాటలు కాకపోయినా ఇదే అర్థం వచ్చేట్లుగా చెప్పారు. మంత్రిగారు అలా చెప్పిన తరువాత శాంతిభద్రతలు కాపాడటం ఎలా సాధ్యం? మంత్రులుగా వున్న వారు అలా రెండు విధాలా ప్రవర్తిస్తుంటె ప్రజాస్వామ్యం అంగీకరించదు. మార్క్సిస్టువాళ్లు కరపత్రాలు వేసి బెదిరించి పోలీసు వారికి అడ్డుపడుతున్నారని చెబుతుంటె చెప్పేది నమ్మేటట్లు వుండాలి. అధికారంలో పార్టీ పోలీసులను బెదిరిస్తున్నారంటె నమ్మవచ్చు. ఇక్కడ మా పార్టీ వారం వున్నది 8 మంది జనతా వారితో కలిపితే ప్రతిపక్షంలో వున్నది 70 మంది. వీరు పోలీసులను బెదిరిస్తున్నారని చెబితే నమ్మేటటు వుండాలి. అలా బెదిరించే అవకాశం అధికార పార్టీ వారికి, మంత్రులకు వుంటుంది కాని మాకు వుండదు. మిరియాలగూడలో అధికార పార్టీకి వ్యతిరేకంగా వున్నారు కాబట్టి మమ్మల్ని చంపారు. మాధవరెడ్డిగారు మా పార్టీ మనిషి కాదు. ఆయన కాంగ్రెసు పార్టీవాడే, ఆయనను చంపింది కాంగ్రెసు పార్టీలో ఇంకో గ్రూపు మనిషి ఎవరి గ్రూపు అనేది నాకు అనవసరం. ఒక కాంగ్రెసు వ్యక్తిని యింకో వ్యక్తి చంపారు. అక్కడ నిష్పక్షపాతంగా విచారణ జరపటానికి పోలీసులను ఎందుకు పంపరు? సూర్యాపేట తాలూకాలో గోపాలరెడ్డి అనే మా కార్యకర్తపై దాడి చేశారు. పోలీసులు క్యాంప్ పెట్టారు, ఇండ్లలోకి జొరబడి
1-40 p. m. కొడుతుంటె పోలీసులు చేయవలసిన పని ఏమిటి? గోపాల్ రెడ్డి భూస్వామి, కాంగ్రెస్ (ఐ) కమిటీ సభ్యుడు ఆయనను ఏమైనా చేస్తే ఏమి వస్తుందో అనే భయంతో పోలీసులు వూరుకున్నారు అనుకుంటే తప్పు ఏమిటి? అడ్డం పోయిన స్వరాజ్యం గారిని గోపాలరెడ్డి పోలీసుల ముందే నానా బూతులు తిడుతూవుంటే ఆ ఎస్. ఐ. ఏమీ చేయలేదు. అటువంటి సంఘటనలు ఎన్నో వున్నవి. చించినాడు అనే గ్రామములో 40 ఏండ్లు నుండి పని చేస్తున్న తనని ఆ గ్రామములో వున్న కొంత మంది భూస్వాములు అణచడానికి ప్రయత్నం చేశారు. ఆ నియోజకవర్గం నుండి వచ్చిన మంత్రిగారు ఒకప్పుడు మా పార్టీలో వుండవచ్చు, యీ రోజు కాంగ్రెస్ (ఐ) మంత్రి. పోలీసులు మాకు చెప్పారా అనేది అక్కరలేదు మాట్లాడుదాం, రాజీ చేసుకుంటాము, యీ రకంగా మంత్రిగా వుండి మీ నియోజకవర్గములో యీ విధంగా జరిగితే మంచిది కాదు, ప్రత్యేకంగా మీ మీద బాధ్యత వుంది, మంత్రిగారి నియోజకవర్గములో అన్యాయాలు జరిగితే బాగుండదు, మీ మీద అభాండాలు రాకుండా మీరు ప్రతిపక్షాలకు గాని ప్రజలకు గాని నచ్చచెప్పాలి, ఆ బాధ్యత మీ మీద వుంది అని చెబితే వారు ఏమి చేయలేకపోయారు. ప్రజలు ఏమి అనుకుంటున్నారు? తప్పకుండా ఫలానా ఆయన చేయిస్తున్నాడు అంటారు, యింకొక చోట యింకొక మంత్రి చేయిస్తున్నాడు. హయగ్రీవాచారిగారు వరంగల్ లో చేయిస్తున్నారు. [illegible]

నాయక్ అనే ఒక లంబాడి ప్రభుత్వ స్థలములో వున్న యిండ్ల స్థలం ఆక్రమించుకొని గుడిసెలు వేసు న్నాడు. అతనిని చంపడం జరిగింది. దానిమీద పోలీసు విచారణ జరిగే సమయంలో ఎస్. ఐ. ని, సి. ఐ. ని మార్చడం జరిగింది. ఇది ప్రభుత్వ జోక్యం కాదా ? వారు కోర్టుకు రావచ్చు. విచారణ తప్పు కావచ్చు, కాని విచారణ చేస్తున్న ఎస్. ఐ., సి. ఐ. ని మార్చి కొత్త వారిని వేస్తే ఎంతవరకు క్రమంగా జరుగుతుంది ? అధికార పార్టీ జోక్యం కలిగించుకున్నది అనేది వుందా లేదా ? వరంగల్‌లో ప్రభుత్వం యిచ్చిన లెక్క 5 ఖూనీలు నేను చెప్పనవసరం లేదు. మార్కిస్టు పార్టీ వాయులెర్స్‌కు సంబంధించే, వారికి అది తప్పితే మార్గం లేదు వారిని చంపుమని ప్రభుత్వం పోలీసులకు ఆర్డరు వేయవచ్చు. నక్సలైట్సుతో కలిశారు అని చెప్పి ప్రచారం చేయవచ్చు కాని లక్ష్మారెడ్డి కొప్పాల్ గ్రామం, జనతా పార్టీ కార్యకర్త, జితేంద్రసింగ్, వరంగల్ సిటీలో జనతా పార్టీ కార్యకర, కొమరయ్య, దేశాయ్‌పేట వరంగల్ వార్డులో వున్నతను అయనను చంపింది ఎవరు ? పోలీసు రికార్డు వుంది, ఎఫ్. ఐ. ఆర్. వుంది. వెంకటయ్య అనే కాంగ్రెస్ వ్యక్తి. చంపారని నేను రుజువు చేయడం లేదు. విద్యాసాగర్ రెడ్డి సింగినగూడెం, మొన్న చంపారు. వీటి అన్నిటిలో నక్సలైట్సు యిరుక్కొని వున్నారు అంటే పోనీ మార్కిస్టు పార్టీ వారిని చంపారంటే వారి రాజకీయాలకు వ్యతిరేకం, వారి విప్లవానికి అడ్డం వస్తున్నారని కక్షతో చంపవచ్చు జనతా పార్టీ ఏ విప్లవం తెచ్చిందని వారిని చంపుతున్నారు. కాంగ్రెస్ (ఐ) తో చేరి ఆ తగాదాలలో ఖూనీ చేశారు. అదే వ్రాశారు, నక్సలైట్సు ఇవాళ డబ్బు తీసుకొని ఏదో మురాకు చేసున్నారని. ప్రభుత్వానికి వ్రాసినప్పుడు ప్రభుత్వ బాధ్యత లేదా? ఏ మురాగ్నెర తీసకుని ఏమి చేస్తున్నారు ? విచారణ చేశారా ? కేసులు పెట్టారా ? పోలీసులకు తెలియదా ? తెలుసని మా అభిప్రాయం. కాని అధికారపార్టీకి అనుకూలంగా చేస్తున్నారు గాబట్టి జోక్యం అక్కరలేదు. అనేక ఘటనలు యివ్వగలను. అధికారపార్టీ ఆలోచించుకోవాలి లా అండ్ ఆర్డరు గత పర్యాయంకంటే తక్కువ ఎక్కువ చేశామనేది కాదు అసలు పోలీసు డిపార్టుమెంటులో మీ జోక్యం వుంటుందా లేదా అనేది. ఏ ప్రభుత్వం అయినా ఆఖరుకు పోలీసు సహాయముతో, సైన్యం సహాయంతో పరిపాలన చేయాల్సిందే, ప్రజలలో అసంతృప్తి కలిగితే అదుపులో పెట్టవలసింది పోలీసు. పోలీసులకు చేతకాకపోతే సి. ఆర్. పి దానికి చేతకాకపోతే సైన్యం. అది అందరికీ తెలిసిన వాస్తవమే. మీరు వారి వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొని ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్నారా లేదా అనేది గీటురాయి. చేస్తున్నారనేది మా చార్జి. అనేక ఘటనలు యిచ్చాము, ముందు ముందు యివ్వగలం. ఏ ఏ గ్రామాల్లో ఏ ఏ కాంగ్రెస్ నాయకులు ఎవరెవరిని పంపించి నక్సలైట్సుతో కలసి జనత పార్టీని, మార్కిస్టు పార్టీని కాంగ్రెస్ (ఐ) లోని వ్యతిరేక గ్రూప్ వారిని చంపించిన సంఘటనలు ముఖ్యమంత్రిగారికి తెలియకపోవచ్చు. పోలీసు డిపార్టుమెంటుకు తెలియదా ? తెలుసు, అయినా చూచి చూడనట్లుగా వూరుకొని అది పాలసీగా పెట్టుకొని చేస్తే శాంతిభద్రతలు

ఎక్కడ వుంటాయి ? నేను అడుగుతున్నాను. జోక్యం కలుగజేసుకుంటున్నారా లేదా విచారణ చేయండి. మైనార్టీ పార్టీస్‌గా వున్న మార్క్సిస్టు, జనతా, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలను మీ ప్రభుత్వ యంత్రాంగాన్ని వుపయోగించి మీ పోలీసు దళాలను వుపయోగించి నానా హింసలు పెట్టి నక్సలైట్సు చేశారని వారి మీద త్రోసివేయవచ్చు. మా వారు కాదు మీ వారే ఆ వేషం ధరిస్తున్నారు. మీరు నక్సలైట్సుకు డబ్బు యిచ్చి కొనేదానికి చంపేదానికి వుపయోగించి దేశాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నారు ? అధికారంలో వున్నవారు మైనార్టీస్‌గా వున్న మమ్మును పోలీసుల సాయముతో ఖూనీ చేయవచ్చు. జైలులో పెట్టవచ్చు,

1.30 p.m. చిత్రహింసలు చేయవచ్చు. కాని కొన్ని పార్టీలను కొంత మంది వ్యక్తులను ఆ విధంగా చేసినంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కారం కావు. అధికారములో వున్న మీరు — మీరు అంటే చెన్నారెడ్డి కాకపోవచ్చు — మీ లాభము కొరకు చేయవచ్చు మీ మంత్రివర్గానికి లాభం వస్తుందా లేదా భవిష్యత్తులో చూచుకోవచ్చు కాని అధికారములో వున్నవారు పలుకుబడి గల కోటీశ్వరుల లాభం కొరకు పని చేస్తే దేశాన్ని ఎక్కడికి తీసుకుపోతున్నారు ? మైనార్టీస్‌ను ప్రజాతంత్రంగా బ్రతుకనిస్తారా లేదా ? లేకపోతే వారిని పిచ్చికుక్కల్లాగా కాల్చి పారవేస్తామంటే వారికి నేను చెప్పవలసింది ఏమంటే కొంత మందికి కాల్చి వేసినా మా అందరిని జైలులో పెట్టినా అడవులకు కొట్టినా ప్రజల సమస్యలు పరిష్కారం చేయనంతవరకు మమ్ములను ప్రజలనుండి వేరు చేయలేరు. దేశాన్ని మాత్రం మీరు భగ్గున మండిస్తున్నారు లా అండ్ ఆర్డరు విషయములో ముఖ్యమంత్రిగారిని ఆలోచించుకోవాలని చెబుతున్నాను. ప్రత్యక్షంగా పోలీసువారు అనుకుంటున్నారు. మీరు చెప్పనిదే ఏ ఆఫీసరును మార్చడానికి లేదు. మీ పోలీసు వుద్యోగులు చేస్తున్న పొరపాటుకు మీకు బాధ్యత వుంది. ఇక కోర్టులలో న్యాయం వుంది అంటారు నిజం చెప్పాలంటే కోర్టుల మీద విశ్వాసం లేదు. ఒకే కేసులో కాంగ్రెస్ (ఐ) కి చెందిన భూస్వామికి యాంటిసిపేటరీ బేల్ లభిస్తుంది. దురదృష్టవశాత్తు బేల్ యిచ్చిన జడ్జి మారిపోతాడు, యింకొక జడ్జి మారిపోతాడు, యింకొక జడ్జి వస్తాడు. ఖూనీ కేసు అంటే యిద్దరిమీదా పెడుతారుగదా, దెబ్బలు తిన్నది మా వారు అయినా మాకు బేల్ దొరకదు అదే కేసులో వారికి యిచ్చారు, మాకు యివ్వలేదు. వారికి అదృష్టం వుంది. మాకు అదృష్టం లేదు. జడ్జి లిబరల్‌గా వుంటే వాడు అదృష్టవంతుడు అదేమిటయ్యా ఒకే కేసులో అట్లా జరిగిలదంటే రూల్సు ప్రకారంగా చట్టం ప్రకారంగా వచ్చింది జడ్జిమెంటు అంటారు అదేమి జడ్జిమెంటో అర్థం కావడం లేదు. ఒకే కేసులో ఒకరి తరఫున వుండేవారికి యాంటిసిపేటరీ బేల్ రెండవ వారికి లేదు. చట్టం అట్లా వుంది అంటారు. చట్టం వుందా? కోర్టు వుందా? నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. ఆ రకంగా మైనార్టీ పార్టీలను అణచివేయడం పరిష్కార మార్గం కాదు. ఈ ఘటనలు అన్ని చూచిన తరువాత ఏమి తెలుస్తుంది? ఎన్నో దాడులు నక్సలైట్సు అనండి. కాంగ్రెస్ (ఐ) తో కలిసిన నక్సలైట్సు అనండి ప్రతిపక్షాలమీద దాడులు చేశాయి ఎంత మంది కాంగ్రెస్ (ఐ) వారి మీద

కేసులు పెట్టారు. ఎంత మంది జనతాపార్టీ మార్క్సిస్టు పార్టీలవారి మీద కేసులు పెట్టారనేది చూస్తే ప్రభుత్వ యంత్రాంగం పక్షపాతంలో వ్యవహరిస్తున్నది. దెబ్బలు ఎక్కువగా తిన్నవారికి జైలులో పెట్టించి కేసుల్లో యిరికించి తక్కువ దెబ్బలు తిన్నవారిని అసలు దెబ్బలు తిన్నవారిని అసలు దెబ్బలు తిననివారిని వదలిపెట్టి ప్రభుత్వం చేస్తూ వుంటే పక్షపాతం వుందా లేదా అనేది చూడాలి. ఆఖరుకు ఒక మాట చెబుతాను. పోలీసు కమీషనరుగారి రిపోర్టు పత్రికలలో కూడా వచ్చింది. పోలీసు సెమినారు ఉస్మానియా యూనివర్శిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషను డిపారుమెంటువారు చేస్తే నన్ను ఆహ్వానిస్తే నేను వెళ్ళాను. కొత్తగా వచ్చినవారు, అనుభవం వున్న ఆఫీసర్సు అంతా యీ రోజు మేన్‌గా పోలీసులను అధికారములో వున్న పార్టీ రాజకీయాలకు వుపయోగించుకుంటున్నది. దానిని ప్రివెంటు చేయబోతే లా అండ్ ఆర్డరు రక్షించడం మాత్రం కాదు అన్నారు పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సు చేసి అధికారంలో ఉన్న పార్టీ పోలీసులను ఉపయోగించుకొంటున్నారు. పంజాబులో అల్లర్లు ఎందుకు జరిగాయి? అధికారంలో ఉన్న అకాలీదళ్ సభ్యుడు పోలీసును కొడితే అంతకుముందు ఉన్న అసంతృప్తి బయటకు వచ్చింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ జోక్యం చేసుకొంటున్నదా, లేదా అనే విషయం గురించి లోచించాలి. మీరు లేద టారు, మేము ఉందని అంటాము దీనిని ఆపుచేయబోతే అడ్మినిస్ట్రేషను బాగుపడదు. నక్సలైట్సుతో కలసి కాంగ్రెస్‌లో ఒక ముఠా ఇదంతా చేస్తున్నదా లేక ఇంకొక పార్టీలోని ముఠా చేస్తున్నదా అనే విషయం గురించి ఆలోచించాలి. మేము ఘటనలు ఇస్తాము. చట్టం ప్రకారం పోలీసు అడ్మినిస్ట్రేషనును నిష్పక్షపాతంగా ఎవరు చెప్పినాసరే నడుపమని మీరు కఠినమైన ఆర్డరు వేయండి ఆ విధంగా చేస్తామని మీరు హామీ ఇవ్వండి. ఆలాగ చేస్తే మీకు చిక్కేమీ లేదు ఇంకొక యతిరాజారావు గారు, శ్యామసుందరరావుగారు చెప్పారు. శాసనసభలో విమర్శించడం కాదు. మా ఇళ్ళ మీద పడితే ఏమి చేస్తాము? చస్తే చేస్తాము, బ్రతికితే బ్రతుకుతాము, తప్పకుండా ఆత్మరక్షణ చేసుకుంటాము మీరు ఈ విధంగా మా కార్యకర్తలను పరిమితం చేస్తూ ఉంటే మేము శాసనసభలో ఉపన్యాసాలు చేసేందుకంటే వారిని రక్షించుకొనడానికి మేము రంగంలో ఉంటాము మేము ముసలివాళ్ళం అవడంవల్ల ఇదివరకటిలాగ చేయలేకపోయినా వాళ్ళను రక్షించుకొనడానికి అవసరమైనతే రంగంలోకి దిగుతాము కాబట్టి మీరు ఈ రకంగా చేయకుండా పరిపాలన జాగ్రత్తగా చేస్తే పోలీసులు న్యాయంగా పరిపాలన చేయడానికి వీలౌతుంది. మైనారిటీలను నిర్బంధంగా అణచిపారవేస్తామనే రకంగా చేయరాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:—అధ్యక్షా, మన రాష్ట్రంలోని లా అండ్ ఆర్డరు పరిస్థితిపైన చాలా దీర్ఘమైన చర్చ జరిగింది. ఈ రాష్ట్రంలో ఇప్పుడున్నటువంటి పరిస్థితి ఇదివరటికన్నా మెరుగు అయిందని నేను అంకెలు చూపిస్తే కొందరు కోపానికి వచ్చారు. ఇది మీవల్ల కాదు. ప్రజలు మంచివారు కనుక వచ్చిందని అన్నారు. ఏది ఏమైనా మేము అంకెలు చెప్పాము మీరు మెచ్చుకొని మెడలు

ఇవ్వాలని కాదు మనం దేశం అంతటా ఉన్న పరిస్థితి మన రాష్ట్రములో ఉన్న పరిస్థితిని పోల్చుకోవాలి దేశానికి మనం కూడా ఒక భాగం. దేశ పరిస్థితులు మనమీద పడతాయి అందుకు ఎప్పుడైనా ఇటువంటి విషయాలు చూసినప్పుడు తాలూకా వారీగా, జిల్లా వారీగా చూస్తాము. రాష్ట్రాల వారీగా చూసుకుంటాము. కొన్ని సందర్భాలలో ఇతర దేశాలలో కూడా గమనిస్తున్నది చూస్తూ ఉంటాము. నిజానికి లా అండ్ ఆర్డర్ పరిస్థితులు భిన్నమైన అవస్థలపాలు కాకుండా ఒక మంచి పరిస్థితి ఏనాడైనా ఏర్పడాలని కోరుకుంటే మంచిది నాకు తెలిసినంతవరకు చరిత్రలో ఎక్కడా ఏమీ జరగకుండా ఉన్న పరిస్థితి లేదు. మనం తృప్తి పడుతున్నాము అని అనడం లేదు కాని వీలైనంతవరకు పరిస్థితులు మెరుగుపరచడానికి చేసే ప్రయత్నం చేస్తున్నప్పుడు ఏమి అయింది, ముందు ఏమి జరుగుతుందనే ఆలోచన చేయడం చాలా అవసరం. కొంతమంది గౌరవసభ్యులు ఆవేశ్యవంతంగా రావాలని అన్నారు. చెప్పినవారిలో ఒకరిద్దరు చిన్న వయసుగలవారు. కుర్రవాళ్లు. వారు పెరిగి పెద్దవారు అయి చీఫ్ మినిస్టరయి, హోం మినిస్టరు వ్యవహారం చేసినప్పుడు మీరు, నేను ఉంటామో లేదో అధ్యక్షా, పరిస్థితులు బాగు పడితే మన ఆత్మలైనా సంతోషిస్తాయి ఇది అవినాభావ సంబంధంతో కలసేటటువంటి వ్యవహారం సమాజంలో అందరికీ సమానావకాశాలు లేకుండా ఉంటే బాధ కలిగి హింసకు దిగడంఅనే పరిస్థితులు మనం చూస్తున్నాము అయితే కేవలం ఒక్కటే అవుతుందని అనుకుంటే పొరపాటు. ఆర్థికంగా మెరుగుపడి స్థిరంగా ఉన్నటువంటి ప్రజాస్వామ్య దేశాలు కొన్ని. ప్రజాస్వామికం కానటువంటి దేశాలు కొన్ని ఉన్నాయి అక్కడైనా ఈ లా అండ్ ఆర్డరు సమస్యలు లేకుండా పోయాయని లేదు. అయితే ఈ పోలీసువారు చాలా కష్టపడి పని చేయాలి. ఇప్పుడు ఈ వ్యవహారంలో ఎక్కడేమి జరిగిందని చెప్పినప్పుడు,ఏ పార్టీలు ఏ పాత్ర వహించాయని చెప్పినప్పుడు ఆ ప్రక్కనుంచి,ఈ ప్రక్కనుంచి,సభ్యులు అనేక ఉదాహరణలు చెప్పారు. ఉదాహరణకు కావలిలో ఫైరింగు జరిగింది. గౌరవసభ్యులు చెప్పింది నేను సరిగా అర్థం చేసుకున్నాను. ఒకవేళ పొరపాటు అయితే సర్దుకుంటాను మీరు ఆర్.డి.ఒ. ఆఫీసు ముట్టడించి లోపలకు పోయినవారిని బైటకు పంపించడనే వివాదం బందుకు మంచిది కాదు మాకు కూడా బందులతో చాలా అనుభవాలు ఉన్నాయి ఇప్పుడున్నటువంటి అనుభవం కన్నా ఎక్కువ ఉన్నాయని చెప్పుకుంటే నాకు భయం లేదు. హింసా విధానానికి దారితీస్తే అది సరైనా పద్ధతి అని నాకు అనిపిస్తున్నది. నేను పొరపాటు అయితే దిద్దుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన :—ఆఫీసులోకి వచ్చినవారు ఆఫీసులో ఉండి మిగిలిన వారు బైట ఉండి పికెటింగు వరండాలో చేసుకోవచ్చునని ఆర్.డి.ఒ. గారు ఒప్పుకోనడం జరిగిందని ముఖ్యమంత్రిగారి రిపోర్టులోకి వచ్చిందా, లేదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అధ్యక్షా, నేను ఈ సందర్భంలో ఒకటే మనవి చేస్తున్నాను. లా అండ్ ఆర్డరు పరిస్థితులను గురించి మనం ఆలోచన చేసినప్పుడు శాంతి భద్రతలకు చాల సన్నిహితమైన సంబంధం ఉంది ప్రజాస్వామికంలో మన అందరికీ విశ్వాసం ఉండే ప్రజలు ముందుకు పోయి ఎన్నికలలో నిలబడి గెలిచో ఓడో ఈ విధంగా మనం ఈ హౌసులో చేరుకొని మనం ఈ ప్రభుత్వాన్ని కూడా